ఫోకస్ గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 201, పేజీలు : 10+4 వెల : 6.50

రెండువేల మెగావాట్ల విద్యుత్ బంద్ 3లో

అప్పులు తీర్చలేక ఇద్దరు రైతుల ఆత్మహత్య

# తెగని కరెంటు లడాయి

## తెలంగాణ, మరో ఏడు రాష్ట్రాలపై కొనసాగుతున్న ఆంక్షలు

## ఆంధ్రప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాలకు అనుమతి

## బకాయిలు చెల్లించడంతో లావాదేవీలకు అంగీకారం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** బకాయిలు చెల్లించడంతో ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆరు రాష్ట్రాలకు పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలు చేసేందుకు కేంద్రం అనుమతి నిచ్చింది. పవర్ ఎక్స్ఛేంజ్ ఫ్లాట్‌ఫారమ్‌లో కొనుగోలు, అమ్మకం నుండి తెలంగాణతో సహా 13 రాష్ట్రాలను నిషేధించిన ఒక రోజు తర్వాత అందులో 6 రాష్ట్రాలు బకాయిలను చెల్లించడంతో యధావిధిగా కరెంటు కొనుగోలుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అంగీకారం తెలిపింది. ఈ ఆరు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, మణిపూర్ ఉన్నాయి. అయితే తెలంగాణ డిస్కంలు బకాయిలను చెల్లించకపోవడంతో పవర్ ఎక్స్ఛేంజ్ నుండి విద్యుత్ కొనుగోలు విషయంలో నిషేధం అమల్లో ఉంది. విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు (జెన్‌కో) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా 13 రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) 5,085 కోట్ల రూపాయలు మేర బకాయిలు ఉండడం తెలిసిందే. దీంతో వీటిని పవర్ ఎక్స్ఛేంజ్ నుండి విద్యుత్ కొనుగోలు చేసే విషయంలో గురువారం అర్ధరాత్రి నుండి నిషేధం విధించింది.

ఈ నేపథ్యంలో ఈ 13 రాష్ట్రాల్లోని ఆరు రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు శుక్రవారం తమ బకాయిలను చెల్లించాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ 412.69 కోట్ల రూపాయలు, మహారాష్ట్ర 381.66 కోట్ల రూపాయలు, జార్ఖండ్ 214.47 కోట్ల రూపాయలు, బీహార్ 173.50 కోట్ల రూపాయలు, మణిపూర్ 29.94 కోట్ల రూపాయలు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర డిస్కంలు 27.49 కోట్ల రూపాయలను చెల్లించాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు యదావిధిగా విద్యుత్ కొనుగోలుకు కేంద్ర విద్యుత్‌మంత్రిత్వశాఖ అనుమతినిస్తూ తక్షణం ఈనిర్ణయం అమల్లోకి వచ్చేలా అనుమతినిచ్చింది. అయితే పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా కొనుగోలు చేసిన విద్యుత్ కోసం జనరేటర్లకు ఎటువంటి డబ్బు చెల్లించలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం పేర్కొనడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ ≫2



## కేంద్రం తప్పుచేస్తోంది - సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు19:** పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ కొనుగోలు చేసే విషయంలో తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం నిషేధించినవ్యవహారంపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు శుక్రవారంనాడు ప్రగతి భవన్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి, ట్రాన్స్‌కో,జెన్కో సిఎండి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని సిఎం కెసిఆర్ తప్పుపట్టారు. కేంద్రనిర్ణయాలపై అప్ర ≫2


మనీశ్ సిసోడియా


రామచంద్ర పిళ్లై

## అధికారం ముసుగులో లిక్కర్ దందా!

### ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియాసహ 15 మందిపై ఎఫ్ఐఆర్

### ఢిల్లీ,హైదరాబాద్‌లో రోజంతా సోదాలు జరిపిన సిబిఐ

### ఎ-1 సిసోడియా, ఎ-2 అర్వా గోపీకృష్ణ

### అభియోగాలకు గురైనవారిలో రామచంద్ర పిళ్లై, అర్జున్ పాండే, ఆనంద్ తివారి ప్రభృతులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశ రాజధాని ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో మరోసారి సిబిఐ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి మనీశ్ సిసోడియా నివాసంలో శుక్రవారం సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించారు. మద్యం విధానంపై దాఖలైన కేసు విచారణలో భాగంగా ఈ తనిఖీలు చేస్తున్నారు. సిసోడియా నివాసంతో పాటు ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలోని 21 చోట్ల ఈ సోదాలు జరుపుతున్నట్లు అధికారుల వెల్లడించారు. అంతేకాకుండా ఢిల్లీ అబ్కారీ విధానంలో మొత్తం 15 మందిని నిందితులుగాచేర్చారు. వీరిలో ఎక్సైజ్ ఉన్నతాధికారులు, డిప్యూటి సిఎంతోపాటు పలువురు ప్రైవేటు కంపెనీలప్రతినిధులు కూడా ఉన్నారు. అప్పటి ఎక్సైజ్ కమిషనర్ అర్వ గోపీకృష్ణ ప్రధాన నిందితునిగా సిబిఐ చేర్చింది. మొత్తం 11 పేజీల ఎఫ్ఐఆర్‌లో అవినీతి, నేరపూరిత కుట్ర, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడటం వంటివాటికి పాల్పడ్డారని సిబిఐ ఆరోపించింది. ≫2

# విద్యార్థి ఆత్మహత్యాయత్నం

• నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో సంచలనం సృష్టించిన ఘటన • టీసీ కోసం ప్రిన్సిపల్ ఎదుటే పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న విద్యార్థి • ప్రాణాపాయ స్థితిలో ముగ్గురు వ్యక్తులు


గాయపడిన విద్యార్థిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు19 ప్రభాతవార్త:** హైదరాబాద్, అంబర్‌పేట పరిధిలోని ఓప్రైవేటు కళాశాలలో దారుణం చోటు చేసుకుంది.ఫీజు చెల్లించనిదే టీసీ ఇచ్చేదిలేదని మెండికేయడంతో ఓ విద్యార్థి కాలేజీ వద్ద ఆత్మహత్యా యత్నం చేశాడు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. సాయినారాయణ అనే విద్యార్థి టీసీ కోసం మాట్లాడుదామని ప్రిన్సిపల్ గదికి వెళ్లిన సందీప్ అనే విద్యార్థి నాయకుడు తనతోపాటు తెచ్చుకున్న పెట్రోల్ మీద పోసుకున్నాడు. పక్కనే దీపం ఉండటంతో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. వాటిని అదుపు చేసేందుకు ప్రయత్నించిన ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, పాలనా అధికారి అశోక్‌రెడ్డికి గాయాలయ్యాయి. బాధితులు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రిన్సిపల్ టీసీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, అందుకే ఆ విద్యార్థి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని అతని స్నేహితులు చెబుతున్నారు. ఈ ఘటనలో ప్రిన్సిపల్ గదిలో మంటలు అంటుకుని ఏసీతో పాటు అక్కడి సామాగ్రి కాలిపోయాయి. కుర్చీలు, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. యాజమాన్యం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ ఘటనపై ఎస్ఎఫ్ఐ, ఎబివిపి తదితర విద్యార్థి సంఘాల నాయకులు కాలేజీ దగ్గర ధర్నా చేపట్టారు. కొంతమంది కళాశాలపై దాడిచేయగా అద్దాలు పగిలిపోయాయి. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుచ్చే ప్రయత్నం చేశారు. తూర్పు మండల అదనపు డీసిపి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఫీజు విషయంలోనే వివాదం..ముందుగానే పెట్రోల్ బాటిల్‌తో..అడిషనల్ డీసీపీ**

విద్యార్థి ఆత్మహత్య ఘనటపై అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి స్పందంచారు. "విద్యార్థి సాయినారాయణ ఇంటర్ సెకండ్ ఇయర్ పూర్తి చేసుకున్నాడు. సాయి నారాయణ తన తండ్రి, విద్యార్థి సంఘం నాయకుడు సందీప్‌తో కలిసి కాలేజీకి వచ్చాడు. టీసీ ఇవ్వాలంటే డ్యూ ఉన్న రూ.16వేల ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ సుధాకర్ చెప్పారు. ఈ క్రమంలో విద్యార్థి నేత సాయి నారాయణ, ప్రిన్సిపాల్ మధ్య ≫2

## కృష్ణయ్య హత్యకేసు: రిమాండ్‌లో నిందితులు

**ఖమ్మం క్రైం/ఖమ్మం రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తమ్మినేని కృష్ణయ్య హత్యకేసులో నిందితులను పోలీసులు కోర్టుకు తరలించారు. ఈ హత్యకేసు విచారణలో ఆది నుండీ గోప్యతనే ప్రదర్శిస్తూ వచ్చిన పోలీసులు మీడియాకు సైతం అరెస్ట్ సమాచారం ఇవ్వకుండానే శుక్రవారం రాత్రి న్యాయ మూర్తి ఎదుట హాజరుపరిచారు. రెండు రోజుల ≫2

# నేడు మునుగోడులో 'ప్రజాదీవెన సభ'


సభాస్థలిని పరిశీలిస్తున్న భద్రతా సిబ్బంది

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జగదీష్ రెడ్డి

## మరోసారి కూసుకుంట్లకు టికెట్?

**నల్లగొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేడు మునుగోడులో జరిగే ప్రజా దీవెనసభ, ఉప ఎన్నిక ప్రచార శ్రీకారానికి రానున్నారు. ఈ సందర్భంలో మునుగోడు నియోజకవర్గంలో గత దశాబ్ధాలుగా నెలకొన్న చిరకాల డిమాండ్లు తొలగిపోనున్నాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ మునుగోడు నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన ఉప ఎన్నికకు వరాల జల్లు కురిపించే అవకాశం ఉంది. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికను ముఖ్యమంత్రి చంద్రశేకర్‌రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపు బాధ్యతలను జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి అప్పగించారు. జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి నియోజకవర్గంలోని ఏడు మండలాలలో జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు. మండలాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిన సమస్యలు ప్రజా ≫2

## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 59.92 కోట్లు |
| మరణాలు-64.67 లక్షలు |
| దేశంలో |
| తాజా కేసులు - 15,754 |
| మరణాలు - 47 |
| తెలంగాణలో |
| తాజా కేసులు- 450 |
| మృతులు -0 |

# మునుగోడువైపు కాంగ్రెస్ నేతల చూపు

## నేడు పిసిసి చీఫ్ రేవంత్ పయనం

## గ్రామగ్రామాన ఇన్‌చార్జిల నియామకం



**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ నేతలు మునుగోడుపై దృష్టిసారించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారభేరిని మోగించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే ఇక్కడ బిజెపి, టిఆర్ఎస్‌లు దూకుడు ప్రదర్శిస్తుంటే కాంగ్రెస్ మాత్రం తన ప్రచారాన్ని శనివారం నుంచి ప్రారంభించేందుకు సిద్దమైంది. మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పాటు కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహాన్ని నింపేందుకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శనివారం మునుగోడు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మునుగోడులో కాంగ్రెస్ జెండా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మన మునుగోడు అడ్డాగా ఉన్న మునుగోడులో మరోసారి హస్తం జెండ ఎగురవేయాలని పార్టీ నేతలు ప్రణాళిక చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ర్యాలీలు, పార్టీజెండా ఆవిష్కరణ చేయనున్నారు. ఏడు మండలాలు, 176 గ్రామాల్లో కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో చేపట్టనుంది. అదేవిధంగా మన మునుగోడు-మన కాంగ్రెస్ పేరుతో స్టిక్కర్లను పంపిణీ చేయనున్నారు. అంతేకాకుండా మునుగోడు ఉపఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ గ్రామాల వారీగా ఇంచార్జ్‌లను ప్రకటించారు. ≫2





శుక్రవారం న్యూఢిల్లీలోని ఎర్రకోటవద్ద మేజర్ ఈశ్వర్‌లాల్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# లిక్కర్ దందా!

>> ఢిల్లీలో గోఠాడి నవంబరులో కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆబ్కారీ విధానంలో అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. మద్యం విధానంలో నిబంధనల ఉల్లంఘన జరగడంతో పాటు విధానపరమైన లోపాలున్నట్లు ఢిల్లీ ప్రధాన కార్యదర్శి నివేదిక ఇచ్చారు. టెండర్ల విధానంలో కొందరికి ఆయాచిత లబ్ది చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఈ ఉల్లంఘనలపై దర్యాప్తు చేపట్టాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, కేంద్ర దర్యాప్తుకు సిఫార్సు చేశారు. ఈ వ్యవహారంలో ఎక్సైజ్‌శాఖ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మనీశ్ సిసోడియా పాత్రను అందులో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సిబిఐ దర్యాప్తులో భాగంగా శుక్రవారం సోదాలు చేపట్టింది. సిసోడియా నివాసం, కార్యాలయంతో పాటు మాజీ ఎక్సైజ్ కమిషనర్ గోపీకృష్ణ తదితరుల ఇళ్లల్లో తనిఖీలు జరుపుతోంది. సిబిఐ దాడుల విషయాన్ని మనీశ్ సిసోడియా ట్విట్టర్ వేదికగా ధృవీకరించారు. 'మా ఇంట్లో సిబిఐ అధికారులకు స్వాగతం పలికాం. దర్యాప్తునకు మా వైపు నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అప్పుడే నిజానిజాలు త్వరగా బయటకు వస్తాయి. అప్పటి వరకూ నా మీద ఎన్నికేసులు పెట్టినా ఏమీ జరగదు. ఉత్తమ విద్యకోసం నేను చేస్తోన్నకృషిని ఎవరూ ఆపలేరు. అయితే దేశం కోసం మంచిపనులు చేస్తోన్న వారిని ఇలా వేధించడం దురదృష్టకరం. అందుకే మన దేశం నంబర్ వన్‌గా మారలేకపోతోంది' అని సిసోడియా మండిపడ్డారు. కొంతమంది కావాలనే ఢిల్లీలో విద్య, వైద్య శాఖలపై ఆరోపణలుచేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. అయితే అవన్నీ తప్పుడు ఆరోపణలేనని, నిజాలన్నీ కోర్టులో బయటకు వస్తాయన్నారు. అదే సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'ఢిల్లీ, ఎడ్యుకేషన్ మోడల్‌ను మెచ్చుకుంటూ అమెరికాలోని అతిపెద్ద వార్తా పత్రిక న్యూయార్క్ టైమ్స్ మొదటి పేజీలో మనీశ్ ఫోటోతో కూడినకథనం వేసినరోజే కేంద్రం ఆయనఇంటికి సిబిఐనిపంపించింది.సిబిఐని మేం స్వాగతిస్తున్నాం. పూర్తిగా సహకరిస్తాం. గతంలో కూడా మేం ఎన్నో పరీక్షలు, దాడులు ఎదుర్కొన్నాం. కానీ ఏమీ బయటకు రాలేదు. ఇప్పుడూ ఏమీ రాదు అని ట్వీట్ చేశారు. మరోవైపు సిసోడియా జైలుకు వెళ్లడం ఖాయం అని బిజెపి విమర్శిస్తోంది. ఆప్ అవినీతికి పాల్పడడం ఇదే తొలిసారి కాదని, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో భారీ అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. అప్పటి ఎక్సైజ్ మంత్రిగా డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఉన్నారు. గోపీకృష్ణ కమిషనర్‌గాను, ఆనంద్ తివారి డిప్యూటీ కమిషనర్, పంకజ్ భట్నాగర్ అసిస్టెంట్ కమిషనర్‌గాను బాధ్యతలు నిర్వహించారని సిబిఐ ఆరోపణలుచేసింది. మద్యం కంపెనీలు, మద్యపుదర్లు ఈ కొత్త ఎక్సైజ్ పాలసీ రూపకల్పనలో కీలకంగా పనిచేసారని, వారి ఒత్తిళ్ళ,ప్రమేయంతోనే వీటిని ఎక్కువ నిర్వహించినట్లు తెలిపారు. సిసోడియా సన్నిహితుడు అమిత్ అరోరా, దినేష్ అరోరా, అర్జున్ పాండేలు లిక్కర్ లైసెన్సులనుంచి కమిషన్లు వసూలుచేసారని, ఎన్నికైన ప్రజాప్రతినిదులకు వీటిని అందజేసారని సిబిఐ ఆరోపించింది. సిసోడియా ఎక్సైజ్‌మంత్రిగా ఉన్న కాలంలోనే కొత్త మద్యం పాలసీని ప్రవేశపెట్టారని, లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి అవసరం లేకుండానే ఢిల్లీలోమద్యం విక్రయించుకునేవిధంగా కొత్తపాలసీని రూపొందించారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు తెలియకపోవడంపైనే గవర్నర్ వినోద్‌కుమార్ సక్సేనా సిబిఐ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గవర్నర్ సక్సేనా ఇచ్చిన సిఫారసుతోనే ఎఫ్ఐఆర్‌ను నమోదుచేసి సిబిఐ సిసోడియా నివాసంలో విస్తృత తనిఖీలుచేపట్టింది. న్యూయార్క్‌టైమ్స్‌లో ముఖచిత్ర కథనం సిసోడియాపై వచ్చిందని, ఈ కక్షతోనే బిజెపి ప్రభుత్వం ఆయన్ను టార్గెట్‌చేసిందని ఆప్ ఆరోపించింది. బిజెపి ఇప్పటికే దర్యాప్తుసంస్థలను వినియోగించి ఆప్‌ను భయపెడుతోందని, కేజ్రీవాల్ రానున్న ఎన్నికల్లో ప్రధానిమోడీకి ప్రధాన పోటీదారుగా నిలుస్తారన్న భయంతోనే ఈదర్యాప్తుసంస్థలను ఉపయోగించి భయకంపితులను చేయాలనిచూస్తోందని ఆప్ ఆరోపించింది.

**సిబిఐ ఎఫ్ఐఆర్‌లో సిసోడియా సహా 15 మంది నిందితులు**

ఢిల్లీ లెఫ్టినెంట్‌గవర్నర్ వినోద్‌కుమార్ సక్సేనా ఇచ్చిన ఆదేశాలమేరకు సిబిఐ నమోదుచేసిన కేసులో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనిష్ సిసోడియాతోపాటు ఎక్సైజ్ ఉన్నతాధికారులు, బ్రోకర్లు, దళారులు,మద్యం వ్యాపారులు అనేకమంది ఉన్నారు. మొత్తం సిసోడియాతోసహా 15 మందిపై సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. కమిషనర్ అరవగోపీకృష్ణ, డిప్యూటి కమిషనర్ ఆనంద్ తివారి, అసిస్టెంట్ కమిషనర్ పంకజ్‌భట్నాగర్, ఈవెంట్ కంపెనీ ఓన్లీ మచ్‌లౌడర్ అధినేత విజయ్‌నాయర్, పెమోద్‌రికార్డ్ సంస్థ మాజీ ఉద్యోగి మనోజ్ రాయ్, బ్రిడ్‌కో సేల్స్ సంస్థ డైరెక్టర్ అమన్‌దీప్ ధాల్, ఇండోస్పిరిట్‌గ్రూప్ సంస్థ ఎండి సమీర్ మహేంద్రు, బడ్డీ రిటైల్ ప్రైవేటుసంస్థ డైరెక్టర్ అమిత్ అరోరా, అలాగే బడ్డీ రిటైల్ ప్రైవేట్‌లిమిటెడ్‌సంస్థపైనా ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. దినేష్ అరోరా, మెస్సర్స్ మహదేవ్ లిక్కర్స్, మహదేవ్ లిక్కర్స్ అధీకృత సంతకందారు సన్నీ మార్వా,మరో మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై, తెలంగాణలోని కోకాపేటకు చెందిన సుశీరియాల్టీ, నేషనల్ మీడియా సెంటర్ ప్రతినిధి అర్జున్‌పాండే, ఇతర గుర్తుతెలియన ప్రైవేటు వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులపైనా కేసులునమోదుచేస్తున్నట్లు సిబిఐ తన ఎఫ్ఐఆర్‌లో వివరించింది.



శుక్రవారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న సుప్రీం సిజె ఎన్వీ రమణ దంపతులు

# రెండు రోజులు భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు19:** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే సూచనలు ఉన్నట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాగల రెండు రోజులు ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణతో పాటు ఒడిశా, ఉత్తర కోసా,పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఒడిశాలోని బాలసోర్‌కు సమీపంలో కేంద్రీకృతమైన వాయుగుండం గంటకు 20 కిలోమీటర్ల వేగంతో వాయువ్య దిశగా కదులుతోందని వాతావరణశాఖ తెలిపింది. శుక్రవారం సాయంత్రానికి పశ్చిమ బెంగాల్,ఒడిశా సరిహద్దుల్లోని బాలాసోర్,సాగర్ దీవులసమీపంలోని తీరాన్ని దాటే సూచనలు ఉన్నట్లుతెలిపింది. వాయుగుండం ప్రభావంతో తీరం వెంబడి గంటకు 45నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నట్లు స్పష్టం చేసింది.

# రిమాండ్‌లో నిందితులు

>> క్రితమే నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు రహస్యంగా విచారణ జరిపారు. తమ్మినేని కృష్ణయ్య హత్యకేసులో 8 మందిపై కేసు నమోదు కాగా వారిలో ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు హత్యకుదారితీసిన పరిస్థితులు, ప్రోత్సహించిన వ్యక్తులు తదితర అంశాలను విచారణలో అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులో పట్టుబడ్డ ఆరుగురు నిందితులతో పాటు వారికి సహకరించిన మరో ఇద్దరినికూడా ఈ కేసులోచేర్చారు. నిందితులను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టడానికి ముందే ఖమ్మం కోర్టువద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, ఈ విషయం తెలుసుకున్న మీడియా, ప్రజలు భారీ స్థాయిలో కోర్టు వద్దకు చేరుకున్నారు. రాత్రి 8గంటల సమయంలో ఓ వాహనంలో నిందితులను నేరుగా న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు నిందితులను ఎవరికంటా పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయమూర్తి పి.మౌనిక ఎదుట నిందితులను హాజరుపరచగా 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. తర్వాత నిందితులను భారీ పోలీసు బందోబస్తు నడుమ ఖమ్మం జైలుకు తరలించారు. ఫిర్యాదుదారుడు తమ్మినేని నవీన్ రూరల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై ఇండియన్ పీనల్‌కోడ్‌లోని సెక్షన్లు 148, 341, 132, 302, 149 సెక్షన్ల క్రింద క్రైం నెం/2022 కేసు నమోదైంది. ఈ కేసులో తొలుత 8మందిపై కేసు నమోదు కాగా వారిలో తమ్మినేని కోటేశ్వరరావు, వెల్లంపల్లి నాగయ్యలు పరారీలో ఉన్నారు. ప్రస్తుతం అరెస్ట్ అయిన వారిలో బోడపట్ల శ్రీను, గజ్జి కృష్ణస్వామి, నూకల లింగయ్య, కన్నెగంటి నవీన్, మాకారపు లక్ష్మయ్య, జక్కంపూడి కృష్ణ, బండారు నాగేశ్వరరావు, షేక్ రంజాన్‌లు ఉన్నారు. అదలా ఉండగా తమ్మినేని కృష్ణయ్య హత్య కేసులో ఏ1గా ఎఫ్ఐఆర్‌లో చేర్చిన తమ్మినేని కోటేశ్వరరావు పేరు ప్రస్తుతం రిమాండ్ రిపోర్టులో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# తప్పుచేస్తోంది

>> మత్తంగా ఉండాలని, ప్రజలకు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిఎం ఆదేశించారు. రాష్ట్రాల విద్యుత్ కొనుగోళ్లపై కేంద్రం నిషేధం విధించడం దేశ ద్రోహని మంత్రి జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. కేంద్రానికి తెలంగాణ రాష్ట్రం ఎటువంటి విద్యుత్ బకాయిలు లేవని, జాతీయ విద్యుత్ సంస్థలకు బకాయిలు ఉంటే కేంద్రానికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. విద్యుత్ విషయంలో కేంద్రానికి అపాత్రదానమని, కేంద్రంపై న్యాయపరమైన చర్యలకు దిగుతామని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న తెలంగాణను దెబ్బతీయాలని మోడీ సర్కార్ కుట్ర చేస్తుందన్నారు. రూ.1360 కోట్లు తెలంగాణ కట్టినప్పటికీ ఇలా చేయడం బాధాకర మని ప్రభాకర్‌రావు మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. జనరేటర్,డిస్కంలకు పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ఉంటుందని,ఇది వారి ఒప్పందంతో అమ్ముకోవచ్చన్నారు. బకాయిలుఉన్నాయనే పేరుతో విద్యుత్ ఎక్స్ఛేంజ్‌లో కరెంటు కొనుగోలు విషయమై పాల్గొనకుండా నిషేధం విధించడంపై కోర్టుకు వెళ్లనున్నట్లు తెలిపారు.

# కరెంటు లడాయి

>> సెక్రటరీ మాట్లాడుతూ మొత్తం 350 కోట్ల రూపాయలను చెల్లించినట్లు తెలిపారు. కేవలం సమాచారంలో గ్యాప్‌వచ్చిన కారణంగా ఆంధ్రప్రదేశ్ బకాయిలను చెల్లించాల్సిన గడువు ముగిసినట్లు తెలిపిందన్నారు. కాగా బకాయిలు చెల్లించాల్సిన ఏడు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర డిస్కంలు 1,380.96 కోట్ల రూపాయలు, తమిళనాడు 926.16 కోట్ల రూపాయలు, రాజస్థాన్ 500.66 కోట్ల రూపాయలు, జమ్మూ కశ్మీర్ 434.81 కోట్లు, కర్నాటక 355.20 కోట్లు, మధ్యప్రదేశ్ 229.11 కోట్లు, మిజోరం రాష్ట్ర డిస్కంలు 17.23 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉండడంతో వాటికి విద్యుత్ కొనుగోలు విషయంలో నిషేధం అమల్లో ఉంది. అయితే ఈ ఏడు రాష్ట్రాలు తమ బకాయిలను చెల్లించడానికి ప్రయత్నిస్తున్నాయని మార్కెటింగ్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అండ్ పీటీసీ ఇండియా సిఎండి కె మిశ్రా వెల్లడించారు. అయితే తాము 1,360 కోట్ల రూపాయలను కట్టినప్పటికీ పవర్ ఎక్స్ఛేంజ్ నుండి విద్యుత్ కొనుగోలు చేయకుండా నిషేధం విధించడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు వెల్లడించడం విశేషం.

# ప్రజలకు సిఎం కెసిఆర్ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు19:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుని జన్మదినం, హిందువులకు పర్వదినమని సిఎం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ జీవన విధానంలో గీతాచార్యుని తాత్వికత, బోధనలు, ఆచరణ అత్యంత ప్రభావశీలమైనవని సిఎం అన్నారు. దేశ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా భగవాన్ శ్రీకృష్ణుని దీవెనలు అందాలని సిఎం కెసిఆర్ ప్రార్థించారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 450

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు19:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 450కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,31,265 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదుకాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 30,212మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,71,36,513 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,24,360మంది కోలుకోగా (99.17శాతం) శుక్రవారం 476 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2794కు చేరింది.శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 220 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:19/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 372186
2nd Prize Rs.7000/- 27981
3rd Prize Rs.3500/-
04372 12541 17359 27027 39018
42139 42989 46153 46855 65582
4th Prize Rs.200/-
2015 2295 3547 3575 3843 3861 6477
6757 6829 8113
5th Prize Rs.100/-
0973 2002 2494 2650 6634 6763 7311
8654 9116 9327
6th Prize Rs.50/-
0033 1524 2962 4224 5807 7058 8880
0355 1553 2967 4280 5876 7305 8889
0512 1566 3165 4523 5958 7499 9250
0724 1592 3266 4662 5973 7605 9410
0776 1821 3366 4756 5997 7633 9506
0866 1850 3390 4923 6060 7721 9772
0996 1868 3507 4960 6182 7930 9796
1020 2418 3514 4988 6188 8166 9883
1101 2436 3552 5025 6292 8359 9892
1181 2617 3708 5292 6466 8374 9940
1237 2722 3718 5309 6545 8631
1260 2820 3839 5316 6603 8710
1273 2834 3872 5322 6753 8734
1366 2910 3993 5439 6999 8778
1417 2958 4055 5642 7007 8853

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 824695
2nd Prize Rs.7000/- 82280
3rd Prize Rs.3500/-
03709 28478 40828 62817 69510
79053 80228 84874 89212 93247
4th Prize Rs.200/-
0694 1847 5373 5426 6485 6706 6709
6869 9348 9637
5th Prize Rs.100/-
0512 1422 1773 4196 4637 5900 6737
6911 7047 7185
6th Prize Rs.50/-
0021 1327 3035 4983 6587 7986 8883
0029 1350 3045 5012 6588 8122 9153
0030 1382 3134 5083 6628 8130 9189
0283 1508 3143 5166 6667 8138 9194
0309 1602 3236 5215 6675 8184 9252
0400 1688 3252 5306 7000 8264 9327
0430 1885 3260 5502 7050 8336 9410
0508 1903 3263 5518 7236 8352 9540
0565 2324 3384 5681 7468 8394 9829
0746 2381 3483 5773 7615 8482 9881
0763 2400 4004 5929 7648 8673
0831 2496 4329 6006 7649 8780
0858 2523 4423 6431 7670 8827
1125 2561 4685 6446 7880 8866
1185 2630 4967 6462 7968 8881

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:19/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 696537
2nd Prize Rs.7000/- 44594
3rd Prize Rs.3500/-
01431 14431 24351 35460 35950
36847 59330 73106 81727 89279
4th Prize Rs.200/-
1634 3068 3537 4738 5497 6495 7453
8628 9355 9775
5th Prize Rs.100/-
0494 0817 2363 2386 3654 4946 5821
7403 7848 8572
6th Prize Rs.50/-
0064 1707 3152 5183 6277 7409 8574
0140 1767 3172 5194 6437 7414 8703
0276 2015 3332 5236 6464 7513 8758
0387 2099 3385 5416 6723 7569 9047
0398 2253 3429 5483 6757 7576 9054
0450 2279 3457 5494 6788 7620 9179
0524 2280 3524 5514 6869 7759 9259
0637 2305 3601 5516 7128 7780 9499
0790 2563 4551 5627 7181 7808 9508
0855 2789 4619 5790 7207 7860 9835
1108 2864 4635 5878 7216 7920
1164 2913 4693 6136 7221 8157
1398 2918 4818 6200 7304 8171
1471 3042 4917 6229 7313 8204
1475 3133 4970 6268 7367 8278

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 186611
2nd Prize Rs.7000/- 52616
3rd Prize Rs.3500/-
15600 39100 39646 41120 46424
49198 50584 54925 65269 89327
4th Prize Rs.200/-
0569 1741 2879 3520 3755 3928 6214
6894 8883 9597
5th Prize Rs.100/-
0938 0966 2202 3471 6008 6843 7038
8165 8639 8663
6th Prize Rs.50/-
0299 1333 2467 4211 5943 7372 8958
0488 1353 2480 4379 5951 7410 8999
0545 1368 2733 4424 6069 7562 9287
0596 1504 2965 4486 6385 7595 9338
0692 1571 2988 4549 6416 7770 9429
0701 1592 3066 4804 6513 8072 9661
0733 1615 3103 5011 6615 8107 9674
0856 1789 3166 5124 6746 8182 9762
0881 2103 3493 5353 6811 8280 9946
0962 2113 3667 5391 7005 8414 9997
1078 2155 3675 5396 7091 8471
1133 2174 3908 5644 7112 8629
1198 2242 4047 5764 7142 8795
1221 2378 4135 5836 7244 8798
1279 2445 4183 5916 7362 8830

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:19/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 765382
2nd Prize Rs.7000/- 01370
3rd Prize Rs.3500/-
30221 36704 36774 48390 61376
62716 71496 75087 76412 95437
4th Prize Rs.200/-
0235 1385 1423 2140 3049 4781 4856
5627 8426 9987
5th Prize Rs.100/-
1137 1578 2054 3252 5482 5701 8280
8551 9269 9680
6th Prize Rs.50/-
0148 1737 2941 4991 6193 7331 8853
0183 1885 3025 5050 6312 7476 8878
0222 1994 3358 5095 6404 7591 8911
0258 2004 3523 5110 6443 7680 8970
0339 2038 3624 5120 6650 7816 9178
0523 2074 3805 5134 6674 7908 9199
0635 2291 3927 5166 6675 7989 9265
0661 2295 3963 5207 6777 8206 9406
0747 2431 4093 5330 6852 8270 9512
0882 2530 4101 5334 6927 8276 9647
1037 2556 4170 5449 6962 8299
1098 2669 4308 5454 7032 8437
1174 2671 4690 5578 7179 8566
1467 2699 4744 6019 7255 8621
1586 2727 4973 6164 7321 8827

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 562749
2nd Prize Rs.7000/- 15001
3rd Prize Rs.3500/-
09871 14870 19659 32198 38652
40429 56815 90964 92707 97073
4th Prize Rs.200/-
3848 4072 4181 4801 7742 8041 8420
8461 9057 9077
5th Prize Rs.100/-
0467 1289 1643 4879 6040 6432 7397
8665 8896 9475
6th Prize Rs.50/-
0137 1424 2789 4336 5649 7856 8658
0358 1465 2856 4444 6005 7862 8876
0445 1501 2862 4595 6267 7982 8966
0690 1606 2929 4607 6439 8015 9056
0704 1794 2956 4654 6478 8071 9172
0735 1810 3096 4787 6521 8084 9202
0816 1890 3169 4888 6546 8112 9325
0845 2025 3359 5044 7214 8117 9623
0869 2115 3447 5119 7230 8173 9736
0894 2143 3550 5134 7253 8209 9901
0927 2271 3647 5242 7273 8448
1037 2329 3835 5334 7463 8550
1076 2671 3922 5347 7561 8578
1112 2743 4290 5382 7643 8583
1248 2758 4327 5463 7762 8612

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:19/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 118150
2nd Prize Rs.7000/- 26407
3rd Prize Rs.3500/-
10303 12417 15375 19843 24114
45296 52927 77268 86109 94302
4th Prize Rs.200/-
0695 0696 1507 1946 2272 5521 7026
7413 7454 8900
5th Prize Rs.100/-
0026 0121 1973 2726 3350 3749 4456
4996 5857 6991
6th Prize Rs.50/-
0035 1438 2799 4500 5675 7497 9402
0392 1588 2918 4520 5767 7508 9425
0431 1687 2928 4661 5785 7829 9509
0437 1738 2983 4663 6120 7953 9603
0469 1936 3131 4979 6198 8130 9636
0487 1944 3230 5042 6323 8133 9787
0613 1966 3252 5055 6563 8310 9907
0693 2090 3415 5243 6721 8330 9955
0745 2177 3505 5259 6903 8334 9967
0804 2283 3561 5332 7149 8615 9989
0806 2503 3664 5343 7185 8676
1108 2524 3927 5463 7224 8920
1155 2694 4034 5533 7228 9018
1209 2708 4170 5598 7364 9073
1436 2753 4208 5628 7369 9386

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 687569
2nd Prize Rs.7000/- 06409
3rd Prize Rs.3500/-
01287 10802 12822 23925 52023
53735 54514 65970 80248 86808
4th Prize Rs.200/-
0766 0798 1269 5216 6007 6868 7319
7419 8237 9156
5th Prize Rs.100/-
0173 0324 2898 3679 3862 4129 4865
5944 7216 9457
6th Prize Rs.50/-
0016 0982 3014 3811 5295 6892 8672
0042 1056 3051 3828 5342 6919 9192
0217 1125 3065 3949 5398 7152 9248
0275 1661 3135 3954 5595 7396 9381
0316 1730 3159 4159 5608 7415 9438
0335 1741 3186 4210 5659 7424 9523
0506 2031 3208 4312 5661 7546 9637
0507 2146 3214 4453 5688 7588 9718
0597 2345 3305 4608 5853 7833 9836
0699 2456 3317 4869 6159 7865 9987
0814 2617 3324 4871 6363 8013
0857 2662 3439 5061 6618 8047
0889 2938 3528 5095 6714 8225
0910 2951 3563 5175 6724 8253
0946 3006 3671 5217 6873 8488

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:19/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 354581
2nd Prize Rs.7000/- 75665
3rd Prize Rs.3500/-
00904 04422 11486 20232 47184
59916 69353 73581 81296 96536
4th Prize Rs.200/-
1029 1890 3050 4231 4373 6019 6176
6438 6732 8426
5th Prize Rs.100/-
1194 2295 2392 3567 4156 5215 6122
8012 8061 8794
6th Prize Rs.50/-
0045 1642 2904 4378 5782 6963 8498
0196 1656 3220 4426 5808 7010 8531
0293 1934 3391 4446 5847 7171 8673
0364 2191 3492 4619 5914 7265 9102
0397 2226 3559 4839 5991 7469 9315
0554 2340 3678 4864 6081 7548 9529
0642 2378 3693 4944 6124 7560 9564
0829 2461 3717 5157 6327 7674 9729
0871 2476 3836 5180 6383 7718 9792
1202 2507 3848 5219 6533 7788 9817
1231 2587 3931 5347 6562 7895
1365 2603 3958 5444 6621 8212
1519 2683 4011 5529 6762 8247
1532 2756 4119 5662 6914 8404
1609 2890 4343 5698 6941 8429

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 253283
2nd Prize Rs.7000/- 68906
3rd Prize Rs.3500/-
08904 16199 17398 25465 35014
44584 52609 61924 74698 83669
4th Prize Rs.200/-
1481 2649 4242 4448 6214 8089 8709
9458 9588 9761
5th Prize Rs.100/-
4140 4533 4923 5490 6078 6159 6439
7807 8315 9917
6th Prize Rs.50/-
0156 2000 3249 5333 6603 7561 9135
0244 2091 3273 5358 6616 8080 9251
0613 2160 3384 5450 6638 8222 9327
0751 2175 3538 5484 6906 8415 9357
0765 2251 3662 5645 6927 8524 9363
0770 2293 3810 5652 6963 8565 9371
1286 2684 3825 5788 6982 8578 9475
1443 2763 4190 5811 6989 8625 9497
1520 2765 4225 5968 7068 8634 9616
1595 2786 4365 6018 7103 8743 9938
1686 2832 4740 6115 7136 8746
1768 2908 4791 6345 7145 8749
1801 3015 4911 6430 7274 8903
1853 3083 4949 6515 7509 8929
1987 3188 5306 6560 7546 9097

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:19/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 929315
2nd Prize Rs.7000/- 86758
3rd Prize Rs.3500/-
18744 29620 31579 42519 53310
53971 64730 75937 86891 97118
4th Prize Rs.200/-
0126 3884 4623 5487 6393 7299 8231
9110 9241 9735
5th Prize Rs.100/-
0570 3687 4854 5498 6757 7576 8187
8771 8836 9149
6th Prize Rs.50/-
0260 1425 2920 4832 6384 7327 8596
0273 1486 3064 4835 6397 7574 8751
0333 1632 3185 4943 6464 7631 9269
0377 1726 3202 5467 6534 7729 9306
0592 1768 3266 5544 6575 7730 9393
0735 1910 3411 5622 6610 7874 9604
0757 2165 3482 5868 6735 7949 9711
0843 2449 3592 5918 6842 7967 9730
1078 2522 3954 6023 6971 8043 9802
1092 2548 4036 6062 7000 8109 9997
1097 2650 4213 6131 7052 8168
1213 2705 4473 6309 7097 8225
1232 2709 4482 6313 7133 8248
1253 2759 4661 6365 7273 8404
1366 2909 4764 6370 7308 8472

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 863452
2nd Prize Rs.7000/- 96342
3rd Prize Rs.3500/-
17472 28439 39371 41252 41928
52622 63966 74706 85311 96956
4th Prize Rs.200/-
1136 2405 3367 4388 4914 7827 7937
8565 9503 9793
5th Prize Rs.100/-
1940 2168 3992 5791 6372 7621 9092
9450 9552 9572
6th Prize Rs.50/-
0096 1396 2800 4154 6206 7884 9147
0115 1445 3046 4232 6303 7902 9306
0173 1458 3109 4415 6347 7951 9327
0325 1526 3159 4539 6693 8085 9405
0367 1645 3172 4570 6757 8134 9461
0375 1699 3206 4606 6758 8209 9515
0405 1856 3551 4608 7072 8252 9569
0448 1959 3583 4795 7170 8351 9570
0605 2041 3630 4896 7278 8590 9686
0606 2141 3643 5016 7481 8611 9791
0640 2346 3665 5229 7511 8682
0674 2362 3877 5473 7541 8697
0782 2514 3935 5614 7745 8800
1095 2657 4066 5894 7749 8870
1386 2694 4143 6034 7815 8988

# ఆత్మహత్యాయత్నం



>> వాగ్వాదం తలెత్తింది. ఫీజు విషయంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి వెనక్కి తగ్గకపోవడంతో విద్యార్థి నేత సందీప్ పెట్రోల్ పోసుకొని నిప్పటించుకున్నాడు. సందీప్ వెనకాల దీపం ఉండటంతో క్షణాల్లో మంటలు అంటుకున్నాయి. కాలేజీ సిబ్బందికి కూడా మంటలు అంటుకున్నాయి. వీరినీ గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాంధీ అస్పత్రి నుంచి ఇద్దరిని యశోద ఆసుపత్రికి పోలీసులు తరలించారు.అయితే యశోద ఆసుపత్రిలో బెడ్లు ఖాళీలేకపోవడంతో డీఆర్‌డీవో ఆసుపత్రికి తరలించారు. సందీప్ సహా వెంకటాచారి, కాలేజీ ఏవో అశోక్‌రెడ్డిను డీఆర్‌డీవో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మొత్తం ఈ ఘటనలో ముగ్గురు తీవ్ర గాయాలకు గురికాగా, ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి స్వల్పగాయాలకు గురయ్యాడు"అని అడిషనల్ డిసిపి తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు. సీసీటీవి పుటేజీని స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నామన్నారు.

**సర్టిఫికెట్లు ఆపొద్దు: ఇంటర్ బోర్డు కీలక ఆదేశాలు..**

ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఇంటర్ బోర్డు కార్యదర్శికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నివేదిక అందిన తర్వాత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంబర్‌పేట ప్రైవేటు కళాశాల ఘటన నేపథ్యంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి జలీల్ కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపవద్దని కాలేజీలకు ఆదేశాలు జారీచేశారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన బాధ్యత ప్రిన్సిపల్స్‌దేనని స్పష్టంచేశారు. కారణమేదైనా విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపడానికి వీల్లేదని హెచ్చరించారు. సర్టిఫికెట్లు ఇవ్వకపోతే డీఐఈవో, ఇంటర్ బోర్డుకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రైవేటు కాలేజీలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్లు ఇవ్వని కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# 'ప్రజాదీవెన సభ'

>> దీవెన సభలో పరిష్కారం అయ్యే అవకాశం ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు. మునుగోడుపై ఫోకస్ పెట్టిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు విజయం సాధించడం కొరకు ప్రత్యేక దృష్టి సారించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ప్రభుత్వం వెంటనే గట్టుప్పల మండలాను ఏర్పాటు చేసింది. దీంతో పాటు రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఎదురుచూస్తున్న ఆసరా పెన్షన్లను ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన 10లక్షల ఆసరా పెన్షన్ విడుదల చేసి నియోజకవర్గ స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారులు గుర్తించేందుకు రంగం సిద్ధమైన అధికార పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. మునుగోడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రజాదీవెన సభలో నెరవేరనున్న సమస్యలు ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, చౌటుప్పల్‌లో డిగ్రీకళాశాల, ఈ ప్రాంతంలో 100పడకల ఆసుపత్రి, చండూరును రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించే అవకాశ, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్ ప్రకటించే అవకాశం. ప్రజా దీవెన సభకు మునుగోడులో భారీ బందోబస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, జిల్లా ఎస్‌పి రెమా రాజేశ్వరీలు పరిశీలించారు. ఏలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచే విధంగా చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి ప్రజా దీవెన సభ విజయవంతం చేసేందుకు జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలించి అధికారులను, నాయకులను అప్రమత్తం చేశారు.

# కాంగ్రెస్ నేతల చూపు

>> ఈ మేరకు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికంఠాగూర్ సూచనల మేరకు రాష్ట్ర నేతలు ఆదేశాలు జారీచేశారు. గ్రామల్లో ఉన్న ఇంచార్జ్‌లు శనివారం రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఘనంగా రాజీవ్‌గాంధీ వేడుకలు నిర్వహించాలన్నారు. జెండాలను ఆవిష్కరించడంతో పాటు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఫోటోలతో రూపొందించిన లోగోను మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఇంటిపై ఉండేలా చూడాలని రేవంత్‌రెడ్డి సూచించారు.

మరోవైపు మునుగోడు అభ్యర్థి విషయంలో ఆచితూచి వ్యవహరిస్తుంది. అభ్యర్థి ఎంపిక సర్వే ఆధారంగా చేస్తామని నేతలు అంటున్నారు. మునుగోడు ఉపఎన్నిక బరిలో నలుగురు నేతలు పోటీ పడుతున్నారు. వీరిలో ఎవరికి సీటు వరిస్తుందో, లేకపోతే కొత్త వారికి అవకాశం ఇస్తారా? అన్న వాటిపై స్పష్టత కరువైంది. అదేవిధంగా అభ్యర్థికి ఎంపికను ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించాలంటూ సీనయర్లు డిమాండ్ చేస్తున్నారు. కానీ అధిష్టానం నుంచి ఎలాంటి సమాధానం రావడం లేదు. ఇప్పటికే మునుగోడుకు ఉప ఎన్నికపై టిఆర్ఎస్, బిజెపిలు పూర్తిస్థాయిలో దృష్టిసారించాయి. నువ్వా నేనా అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. శనివారం సిఎం కెసిఆర్ మునుగోడు వెళ్తుండగా, ఈనెల 21న కేంద్రమంత్రి అమిత్ షా వెళ్తున్నారు. ఢీ అంటే ఢీ అన్నట్లు మునుగోడు ఎన్నికలు ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రచారం, అభ్యర్థి ఎంపికకు సంబంధించి అన్ని పనులు నత్తనడకన ముందుకు వెళ్తున్నారని చెప్పొచ్చు.

## వారం - వర్జ్యం

**20-8-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
నవమి రా.1-48; రోహిణి పూర్తి
వర్జ్యం రా.9-39 ల 11-22
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృధా ఖర్చులు అధికం. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**వృషభం:** దూరపు బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది. వాహన యోగం.

**మిథునం:** అకారణంగా ఆందోళన చెందుతారు. ధార్మిక చర్చల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** వృధా కాలక్షేపం చేస్తారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు వుంటాయి.

**సింహం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. చిరు వ్యాపారులకు లాభం.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధార్మిక చింతన అలవడుతుంది. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విదేశీయాన కోరిక తీరే సూచనలున్నాయి.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**మకరం:** మొండి బకాయిలు వసూలు. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**కుంభం:** వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన పనులు వాయిదా.

**మీనం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



గ్రామంలో పర్యటిస్తున్న సిఎంఒ ముఖ్య కార్యదర్శి స్మితాసబర్వాల్

## గ్రామకంఠ భూముల గుర్తింపుపై పరిశీలన

### శాశ్వత పరిష్కారానికి సర్కారు ప్రత్యేక ప్రణాళిక

### సిఎంఒ ముఖ్య కార్యదర్శి స్మితాసబర్వాల్

**మర్కుక్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** యేళ్ల తరబడి ఇళ్లు, ఇంటి చుట్టూ స్థలాలకు సరైన రికార్డు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు గ్రామకంఠ భూముల గుర్తింపుపై నేడు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించినట్లు సిఎంఒ కార్య దర్శి స్మితాసబర్వాల్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, పంచాయతీరాజ్ డైరెక్టర్ హన్మంతరావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలతో కలిసి మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో పర్యటించి గ్రామ కంఠంలో గల ఖాళీ స్థలాలను పరిశీలించారు. గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో అత్యుత్తమ విద్యాప్రమాణాలు పాటించి విద్యార్థుల హాజరుశాతం పెంచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్‌రాధాకృష్ణ, సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్‌లను వారు శాలువాతో సన్మానించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామస్తుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంఓ కార్యదర్శి స్మితాసబర్వాల్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ఇండ్లు, ఇంటి చుట్టు స్థలాలకు సరైన రికార్డు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామ కంఠ భూముల గుర్తింపుపై పరిశీలించేందుకు రావడం జరిగిందన్నారు. గ్రామంలో దాదాపు ఇంటి స్థలాలు అన్ని సాదాబైనామా ద్వారా మాత్రమే కొనుగోలు చేశారని, గ్రామపంచాయతీ రికార్డులలో ఉన్న పేర్లకు ప్రస్తుతం ఆయా ఇళ్ళలో ఉన్న వారికి పొంతన లేదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల నుండి ప్రస్తుతం ఆధీనంలో ఉన్న వారికి లబ్ధి కలిగేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించేందుకు కృషి చేస్తుందన్నారు. అంగడికిష్టాపూర్ గ్రామంలో 31 ఎకరాల స్థలం ఉండగా అందులో 21 ఎకరాల స్థలంలో ఇండ్లు, ఇంటి ఖాళీ స్థలాలు ఉన్నాయని, 10 ఎకరాలలో ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు ఉన్నాయని తెలిపారు. డ్రోన్ ద్వారా గ్రామం మొత్తం సర్వేచేసి ముందుగా ప్రభుత్వ స్థలాలను గ్రామపంచాయతీ పేరున రిజిస్ట్రేషన్ చేసి ప్రైవేట్ ఇళ్ళను, ఖాళీ స్థలాలను వివాదాలకు తావులేకుండా యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, గ్రామంలో సర్వే చేసేటప్పుడు ప్రజలు వారి ఇంటికి, స్థలాలకు సంబంధించిన గతంలో ఉన్న పత్రాలను అధికారులకు చూపించి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ 50, 60 సంవత్సరాలుగా ఇళ్ళలో ఉంటూ ఇంటి చుట్టు స్థలాలను అనుభవిస్తున్న కూడా ఆయా ఇళ్ళకు, భూములకు చట్టబద్ధమైన రక్షణ లేదని, అమ్ముకుంటే రిజిస్ట్రేషన్‌లు కావడంలేదని, గ్రామ కంఠంకు చట్టబద్దత కల్పించి ప్రస్తుతం గ్రామంలో ఉన్న ఇళ్ళకు, ఇంటి స్థలాలకు ప్రస్తుతం అనుభవదారులుగా ఉన్న వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలని, ప్రతి గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ హరీష్, గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసి నరేందర్, డిపిఓ దేవకిదేవి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరో రూ. వెయ్యి కోట్ల విలువైన బాండ్ల జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** రాష్ట్ర ప్రభుత్వం మరో వెయ్యి కోట్ల రూపాయలు రుణాల ద్వారా సమకూర్చుకోనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంకు ద్వారా విక్రయం కోసం బాండ్లను జారీ చేసింది. రూ.500 కోట్ల విలువైన బాండ్లను 23 ఏళ్ల కాలానికి,మరో రూ.500 కోట్ల విలువైన బాండ్లను 24 ఏళ్ల కాలానికి జారీ చేసింది. ఈ బాండ్లను ఆర్బీఐ వచ్చే మంగళవారం వేలం వేయనుంది. గత వారం వెయ్యి కోట్లను రుణాల ద్వారా సమీకరించుకున్న రాష్ట్ర ప్రభుత్వం... తాజాగా మరో వెయ్యి కోట్ల విలువైన బాండ్లు జారీ చేసింది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎఫ్‌ఆర్బీఎం పరిధికి లోబడి రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే రుణాల మొత్తం రూ.16,500 కోట్లు అవుతుంది.

## బస్సు ఢీకొట్టడంతో ఆర్టీసి డ్రైవర్ మృతి

**హైదరాబాద్ (మలక్‌పేట), ఆగస్టు 19, ప్రభాతవార్త :** దిల్‌సుక్‌నగర్ హైదరాబాద్-2 డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న వ్యక్తిని ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో తీవ్రగాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఎన్.రవీందర్ దిల్‌సుక్‌నగర్ హైదరాబాద్-2 డిపోలో పదేళ్లుగా డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం సాయంత్రం డ్యూటీ నిమిత్తం ఇంటినుండి బయలుదేరివెళ్లి అదేరోజు రాత్రి 10 గంటలకు ఆర్టీసి సెక్యూరిటీ సిబ్బంది వెంకటనారాయణతో కలిసి రవీందర్ దిల్‌సుక్‌నగర్ బస్ డిపో వద్ద నడుచుకుంటూ వెళుతుండగా అదే డిపోకు చెందిన బస్సు ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైఎస్సార్‌టిపి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ల నియామకం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పలు అసెంబ్లీ నియోజకవర్గాలకు కో ఆర్డినేటర్లను నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కల్వకుర్తి చీమర్ల అర్జున్‌రెడ్డి, పెద్దపల్లి మూలుగురి సుదర్శన్, మానకొండూర్ అక్కేనపల్లి కుమార్, ఆదిలాబాద్ సరసన్ రాహుల్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిశీలకునిగా బెజ్జంకి అనిల్‌కుమార్‌లను నియమించారు.

## అప్పులు తీర్చలేక ఇద్దరు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** తెలంగాణలో అప్పుల బాధను తట్టుకోలేక ఇరువురు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. జనగామ జిల్లా నర్మెట మండలం ఆగాపేట్‌లో వై రవీందర్‌రెడ్డి (45) తనకున్న మూడు ఎకరాల పొలంలో వ్యవసాయ పంటలు పండిస్తూ కుటుంబాన్ని నడుపు కొస్తున్నారు. అయితే గత కొన్ని సంత్సరాలుగా పంటలు పండకపోవడం, వర్షాలు, వరదలతో దెబ్బతినడం, పురుగు, తెగుళ్ల సోకడంతో నష్టం వస్తోంది. దీనికతోడు వ్యవసాయానికి తెచ్చిన అప్పులు పెరిగి పోవడం, వాటికి వడ్డీలు కూడా కట్టే పరిస్థితి కనిపించకపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో అప్పుల బాధ తట్టుకోలేక పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. అదేవిధంగా మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం బచ్చురాజిపల్లె గ్రామంలోని రైతు రమావత్ జీవన్ (28) వ్యవసాయం నిమిత్తం ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు. అయితే వ్యవసాయం కలిసి రాక నష్టాలు రావడంతో ట్రాక్టర్ కోసం చేసిన అప్పులు తీర్చే పరిస్థితి లేక ఉరేసుకుని ఆత్మహత్యకు చేసుకున్నారు.

# రెండువేల మెగావాట్ల విద్యుత్ బంద్

### పవర్ ఎక్ఛేంజ్‌లో నిలిచిన కొనుగోళ్లు

### విలవిల్లాడుతున్న తెలంగాణ డిస్కంలు

### తప్పని అనధికారిక కోతలు

### ఇప్పటికే వ్యవసాయానికి అంతరాయాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** పవర్ ఎక్స్ఛేంజ్‌లో కరెంట్ కొనుగోలు చేయ కుండా నిషేధం విధించడంతో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) విలవిల్లాడుతున్నాయి. సెంట్రల్ గ్రిడ్ నుండి విద్యుత్ కొనుగోళ్ల బంద్ కావడంతో డిస్కంలకు కష్టాలు తప్పడం లేదు. జాతీయంగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు (జెన్‌కో) బకాయిలు చెల్లించనందుకు ఈ నిషేధం విధించారు. దేశంలోని 13 రాష్ట్రాల్లో కెల్లా అత్యధికంగా 1,380.96 కోట్ల రూపాయల మేర తెలంగాణ బకాయిలు పడడంతో గురువారం అర్ధరాత్రి నుండి పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలు చేయకుండా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకోవడంతో తెలంగాణ డిస్కంల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. గత మూడు రోజులుగా తెలంగాణలో విద్యుత్ డిమాండ్ క్రమేపీ పెరుగుతోంది. ఇదే సమయంలో విద్యుత్ కొనుగోళ్ల జరిపేందుకు అవకాశం లేకపోవడంతో వ్యవసాయానికి సరఫరా చేసే కరెంటుకు కోత పెట్టేందుకు డిస్కంలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో బ్రేక్ డౌన్‌ల పేరిట విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలగడంతోపాటు, పలు జిల్లాల్లో వ్యవసాయ పంటలకు సరఫరా చేసే వాటిలో అనధికారిక కోతలు విధిస్తున్నారు. గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. అధికారిక సమాచారం ప్రకారం ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకూ చూస్తే 8,947 మెగావాట్ల నుండి 12214 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరిగింది.

15వ తేదీన 162.232 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉండగా, 8947 మెగావాట్లు, 16వ తేదీన 10221 మెగావాట్లు, 17వ తేదీన 11291 మెగావాట్లు, 18వ తేదీన 220.446 మిలియన్ యూనిట్లు అవసరం ఉండగా, 12214 మెగావాట్లు, 19వ తేదీన 12,214 మెగావాట్లు చొప్పున విద్యుత్‌కు వినియోగం పెరిగింది. ఇక తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తిని పరిగణలోకి తీసుకుంటే విద్యుత్ కొనుగోలు తప్పనిసరి కానుంది. రాష్ట్రంలోని థర్మల్, హైడల్ ప్రాజెక్టుల ద్వారా ప్రస్తుతం ప్రతీ రోజు 111.519 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఇందులో థర్మల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా 64.929 మిలియన్ యూనిట్లు, హైడల్ ప్రాజెక్టుల ద్వారా 46.687 మిలియన్ యూనిట్ల చొప్పున విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అయితే ఇంచుమించు ప్రతీ రోజూ 162.232 మిలియన్ యూనిట్ల నుండి 220.446 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సింగరేణి నుండి 27.214 మిలియన్ యూనిట్లు, పునరుత్పాదక ఇంధన తదితర సంస్థల నుండి 29.011 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సేకరిస్తుండగా, మిగిలింది పవర్ ఎక్స్ఛేంజ్ నుండి కొనుగోలు చేస్తోంది. కాగా విద్యుత్ పంపిణీ సంస్థలు స్వల్పకాలిక విద్యుత్ అవసరాల కోసం పవర్ ఎక్స్ఛేంజీలపై ఆధారపడడం సర్వసాధారణం. సాధారణ రోజుల్లో యూనిట్ ధర ఒక రేటుకు, పీక్ డిమాండ్ ఏర్పడినప్పుడు మరో రేటు ఉంటాయి. విద్యుత్ ఎక్స్ఛేంజ్‌లో మార్చి నెలలో సగటు ధర యూనిట్‌కు 8.23 రూపాయలు ఉండగా, పీక్ టైమ్ కావడంతో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు యూనిట్‌కు 20 రూపాయలు పెట్టి కొనుగోలు చేయగా, ఏప్రిల్ నెలలో సగటు ధర 10.06 రూపాయలు ఉండగా, పీక్ సమయంలో 12 రూపాయలకు, మే నెలలో 6.76 రూపాయల ఉండగా, పీక్ టైమ్ కావడంతో 12 రూపాయలకు కొనుగోలు చేశాయి. పవర్ ఎక్స్ఛేంజ్‌లో సాధారణ సమయంలో తక్కువకు, డిమాండ్ ఉన్నప్పుడు అధిక రేట్లకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి. ఈ విధంగా తెలంగాణ డిస్కంలు ప్రస్తుతం గరిష్ట డిమాండ్ సమయంలో 2 వేల మెగావాట్ల వరకూ ఎక్స్ఛేంజీలో విద్యుత్‌ను కొంటున్నాయి. పవర్ ఎక్స్ఛేంజీ వద్దే కాకుండా, ఎన్టీపీసీ ప్లాంట్లతో కూడా తెలంగాణ డిస్కంలు ఇదే విధమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలు చేస్తూనే మరోపక్క ఎన్టీపీసీ వద్ద కూడా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి. ఈ విధంగా 2021-22లో తెలంగాణ ఎన్టీపీసీ కుడ్గికి యూనిట్‌కు 7.63 రూపాయలు, ఎన్టీపీసీ వల్లూర్‌కు 5.78 రూపాయలు, ఎన్ఎల్‌సి తమిళనాడుకు యూనిట్‌కు 5.23 రూపాయలు చెల్లించి విద్యుత్‌ను కొనుగోలు చేశాయి. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలు నిలిచిపోవడంతో ఇతర సంస్థలకు అధిక ధరలకు సేకరించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. మరోపక్క ఇప్పటికే వ్యవసాయానికి కోతలు పెడుతున్నారు. మెదక్ తదితర జిల్లాల్లో గత కొంత కాలంగా వ్యవసాయ బోర్లకు వినియోగించే విద్యుత్‌కు 11 గంటల పాటు కోత విధిస్తునానరు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ, మరికొన్ని ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ మాత్రమే త్రీఫేజ్ కరెంటు సరఫరా చేస్తున్నారు. మొత్తానికి 10 నుండి 12 గంటల వరకూ ఇస్తున్నారు. మరికొన్ని జిల్లాల్లో బ్రేక్ డౌన్స్, లైన్ ట్రిప్, మరమ్మతులు తదితర పేర్లతో దాదాపు 5 నుండి 8 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. దీంతో పంటలకు సరిపడా నీరు అందక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విధంగానే రెండు రోజుల క్రితం శివ్వంపేట్ మండలం చెన్నాపూర్‌లో కోతలు లేకుండా త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేయాలంటూ రైతులు సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేయడం విశేషం. ఈ పరిస్థితుల్లో తాజాగా ఏక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోళ్ల నిలిచిపోవడంతో తెలంగాణలో అనధికారిక కోతలు తప్పని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

## కీచకుడి వంచనకు బలైన విద్యార్థిని

- గర్భవిచ్ఛిత్తి వికటించి మృతి
- కుమార్తె మృతికి బాధ్యులను కఠినంగా శిక్షించాలి: మృతురాలి తల్లి

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో డిగ్రీ ద్వితీయ సం వత్సరం చదువుతున్న విద్యార్థిని గర్భవిచ్ఛిత్తి వికటించి ఓ ఆసుపత్రిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ములకలపల్లి మండలం వి.కే.రామవరం గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్థిని పాల్వంచలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. ఈ క్రమంలో ప్రతిరోజు స్వగ్రామం నుండి ఆటోలో పాల్వంచ కళాశాలకు వచ్చి వెళ్తుండగా ఆమెపై ఓ నయవంచకుడైన భూక్యా నందా కన్నుపడింది. నందా ఈ విద్యార్థిని పక్క గ్రామమైన పకీర్‌తండాకు చెందిన వాడు. అతనికి ఇప్పటికే వివాహమైనా విద్యార్థినిని ప్రేమ పేరుతో మాయచేసి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వశపరుచుకున్నాడు. వివాహం చేసుకుందామని నమ్మించి గర్భవిచ్ఛిత్తికి మాత్రలు మింగించాడు. అప్పటికే గర్భం దాల్చి 5 నెలలు కావ డంతో విద్యార్థిని ఆరోగ్యం క్షీణించింది. పరిస్థితిని గమనించిన నందా ఆ విద్యార్థినిని బుధవారం భద్రాచలంలోని ఆసుపత్రిలో చేర్చాడు. శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న విద్యార్థినిని ఆకస్మాత్తుగా గురువారం సాయంత్రం ఫిట్స్ రావడంతో తీవ్రఅస్వస్థతకు గురైంది. పరిస్థితిని గమనించిన నిందితుడు నందా, అతని స్నేహితులు అక్కడి నుండి పరారయ్యారు. విద్యార్థిని పరిస్థితిని వివరించడం కొరకు భర్తగా చెప్పుకుంటూ ఆసుపత్రి లో చేర్పించిన నందా గురించి ఆరా తీయగా అతని ఆచూకీ తెలియకపోవడంతో విద్యా ర్థిని తల్లికి సమాచారం అందించారు. తన కుమార్తె పరిస్థితిని తెలుసుకున్న తల్లి, కుటుంబసభ్యులు హుటాహుటిన భద్రాచలంలోని ఆసుపత్రికి చేరుకుని 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు.

కుమార్తె ఆరోగ్యం విషమంగా ఉందని తక్షణమే వచ్చి మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్యశాలకు తీసుకెళ్లాల్సిందిగా భద్రాచలంలోని ఆసుపత్రి సిబ్బంది సమాచారంతో సం ఘటన స్థలానికి చేరుకున్న మృతురాలి తల్లి వరలక్ష్మి, కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం ... తన కుమార్తె మూడురోజుల నుండి ఇంటికి రావడం లేదని, తన కోసం గాలిస్తూనే ఉన్నామని, ఇంతలో ఇటువంటి వార్త వినాల్సి వస్తుందని కలలో కూడా ఊహించలేదని రోదిస్తూ తన కుమార్తె చావుకు కారకులైన నయవంచ కుడు, కీచకుడు అయిన నందాను, అతనికి సహకరించిన స్నేహితులు, ఈ పరిస్థితికి తీసుకువచ్చిన ఆసుపత్రి యాజమాన్యంపైన కఠినచర్యలు తీసుకుని తన కుమార్తెకు న్యా యం చేయాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ విద్యార్థినికి జరిగిన దారుణ సంఘటనపై జిల్లావ్యాప్తంగా ఆదివాసీ సంఘాలు ఆసుపత్రి వద్దకు చేరి దోషులను కఠి నంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలు అమలు చేయాలని, ఈ సంఘటన ప్రదేశానికి స్థానిక ఐటిడిఏ పీవో వచ్చి పూర్తి విచారణకు ఆదేశించాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు సంఘటన స్థలంకు వచ్చి మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తర లించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ నాగరాజురెడ్డి తెలియజేశారు.




ఆందోళన చేస్తున్న ఆదివాసీ సంఘాలు



## రేపటి ప్రత్యేక హరితహారం విజయవంతం చేయండి

### మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల ది సప్తాహ వేడుకలలో భాగంగా ఈనెల 21న నిర్వహించనున్న ప్రత్యేక హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఆదేశానుసారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో వినూత్నంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తున్నదనీ, కోట్లాది మొక్కలు నాటిన ఫలితంగా రాష్ట్రంలో గ్రీనరీ 7.7 శాతం పెరిగిందనీ, పర్యావరణం కూడా పరిరక్షించబడి వర్షాలు సమయానుకూలంగా బాగా కురుస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్వి సప్తాహ వేడుకలు రావడం, ఈ అద్భుత అవకాశాన్ని తీసుకుని ప్రతీ ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఇందుకు తగినట్లుగా జిల్లా కలెక్టర్లు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వారివారి నియోజకవర్గాలలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చయాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కోరారు.

## బాగ్ అంబర్‌పేట్ ప్రైవేటు కాలేజీ ఘటనపై విచారణ జరిపించాలి

### ఇంటర్ బోర్డు కార్యదర్శికి మంత్రి సబిత ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్‌లోని ఒక ప్రైవేటు కాలేజీలో శుక్రవారం జరిగిన ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్‌ను ఆదేశించారు. విచారణ నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఘటన జరిగిన బాగ్ అంబర్‌పేట్‌లోని ప్రైవేటు కార్పొరేట్ కాలేజీకి జిల్లా ఇంటర్ విద్యాధికారి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

**కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

బాగ్‌అంబర్‌పేట్‌లోని ఒక ప్రైవేటు కార్పొరేట్ కాలేజీలో జరిగిన ఘటనపై విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. విద్యార్థుల నుంచి ఫీజు వసూలుపై యాజమాన్యం వేధించడంతో ఘటన జరిగిందని.. కాలేజీకి గుర్తింపు రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్(పీడీఎస్‌యూ), అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్టు చేసిన నగర పోలీసులు

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 19, ప్రభాతవార్త:** స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారుఖీ షోను అడ్డుకుంటానని ముందస్తుగానే ప్రకటించడంతో నగర పోలీసులు రాజాసింగ్‌ను అరెస్టు చేసి లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మునావర్ ఫారుఖీ స్టాండప్ కామెడీ షోకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఈ షోపై ఉత్కంట ఇంకా కొనసాగుతోంది. శనివారం సాయంత్రం మునావర్ ఫారుఖి షో శిల్పకళావేదికలో నిర్వహించనున్నాడు. బుక్ మైషోలో మొత్తం టికెట్లను ఇప్పటికే నిర్వాహకులు విక్రయించారు. షోను అడ్డుకొని తగుల బెడుతామని ఇప్పటికే రాజాసింగ్ హెచ్చరించిన ఘటన తెలిసిందే. దీంతో ఈషోపై ఇంకా కుత్కంట కొనసాగుతూనే ఉంది. ఈ షోలో హిందూ దేవతలను అవమానిస్తున్నారనే ఆరోపణలు మునావర్ ఫారుఖి ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే బిజేపి నేతలు డిజిపిని కలిసి షోకు అమనుమతి ఇవ్వవద్దని వినతిపత్రాన్ని అందజేశారు.



## ప్రతి ఆలయం, ఇంట్లో గోపూజ జరగాలి

### గోకులాష్టమి వేడుకల్లో టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మంలో గోమాతకు విశిష్టస్థానం ఉందని, ఒక్కగోకులాష్టమిరోజునేగాక ప్రతిరోజూ తెలుగురాష్ట్రాల్లోని ప్రతి ఆలయం, ఇంట్లో గోపూజ జరగాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉద్ఘా టించారు. టిటిడి లక్ష్యం కూడా ఇదేనన్నారు. గోపూజ నిర్వహించే ఆలయాలకు ఆర్థికవనరులు లేకుంటే వాటికి తోడ్పాటు అందించే ఆలోచన చేస్తామని అన్నారు. శుక్రవారం గోకులాష్టమి సందర్భంగా అలిపిరి సప్తగిరిగోప్రదక్షణశాలలో గోపూజ మహోత్సవం నిర్వహించారు. గోమందిరానికి చేరుకుని గోవుకు, దూడకు పూజలు చేసి దాణా తినిపించారు. పూలమాలలు వేసి నూతన వస్త్రాలు సమర్పిం చారు. స్వామివారి ఆశీస్సులతో సనాతన ధర్మం మరింత విస్తృతం చేయాలనే తలంపుతో గోపూజ చేయాలన్నారు.

గో ఆధారిత వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తూ ఆలయంలో గోఆధారిత పంటల నుంచి సేకరించిన ధాన్యంతో శ్రీవారికి నైవేద్యం సమర్పిస్తున్నామన్నారు. అంతకుముందు కళాకారుల కోలాటలు, భజన బృందాలు ఘనంగా స్వాగతం పలికాయి. కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, మొరంశెట్టి రాములు, చెన్నైస్థానిక సలహా మం డలిఅధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఎస్‌వి గోసంరక్షణ కమిటీసభ్యుడు రామ్‌సు నీల్‌రెడ్డి, తిరుపతి జెఇఓ సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

## 'కాళేశ్వరం' నాణ్యతపై ఇంజినీర్ల కమిటీ వేయాలి

- బిజెపిలో చేరేవారిని కేసులతో భయపెడుతున్నారు: ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** బిజెపిలో చేరేవారిని కేసులతో భయపెడు తున్నారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులపై కూడా రాత్రికిరాత్రే కేసులు నమోదు చేస్తున్నారన్నారు. పోలీసులు ఏకపక్షంగా టిఆర్ఎస్ టిఆర్ఎస్ సహకరించటం సరికాద న్నారు. బిజెపిలో చేరే నేతలపై పిడి యాక్టు పెట్టి జైల్లో వేయాలని చూస్తున్నారన్నారు. ఇది చాలా దారు ణం అన్నారు. వేల సంఖ్యంలో ఎంపిటిసిలు, వందల సంఖ్యలో ఎంపిపిలు, జెడ్‌పి చైర్మన్‌లు, ఎమ్మెల్యేలు బిజెపిలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్ని విధాలుగా భయభ్రాంతులకు గురి చేసినా బిజెపి చేరే నాయకులను ఆపలేరన్నారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరు. టిఆర్ఎస్‌లో ఉన్నన్ని రోజులు ఎలాంటి కేసులు, వేధింపులు లేవన్నారు. చౌటుప్పల్ ఎంపిపి బిజెపిలో చేరగానే అర్ధరాత్రి ఇంటికి వెళ్లి పోలీసులు వేధిస్తు న్నారని, కేసులు పెట్టి భయపెడు తున్నారన్నారు. మీరు చేసిన తప్పు లన్ని లెక్కపెడుతు న్నామన్నారు. తప్పకుండా ఆ లెక్కలు తేలుస్తాం అన్నారు. కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగించే బిజెపి కార్యకర్తలను కూడా వదలడం లేదన్నారు. వివిధ రకాలుగా వారిని వేధింపులకు గురిచేసి లొంగదీసుకోవాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత లోపించిందని, అవినీతి చోటు చేసుకుందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఇటీవల వ్యాఖ్యానించారని, ఈ నేపథ్యంలోన ప్రాజెక్టు నాణ్యతపై ఇంజనీర్లతో కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. అవినీతి జరగకుంటే కాళేశ్వర ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లకుండా ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను ఎందుకు అడ్డుకుంటున్నారు. మునుగోడులో జరిగే బిజెపి సభకు అడ్డంకులు సృష్టించేందుకు సిఎం కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఒక రోజు ముందుగానే సభను ఏర్పాటు చేశారన్నారు. మునుగోడులో ఎన్నికల్లో గెలవాలని టిఆర్ఎస్ వేల కోట్ల రూపాయలను మునుగోడులో డంప్ చేసిందన్నారు. టిఆర్ఎస్ ఎంత భయపెట్టినా, ఆశ చూపినా స్థానిక నేతలు, కాషాయ కండువాలు కప్పుకోవడం ఖాయం అన్నారు.



శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్


తెలంగాణ ప్రభుత్వం
ఇరిగేషన్ మరియు CAD విభాగం
I&CAD సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, పోచంపాడు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్

ఈ దిగువ పనికి 'ఇప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫాంపై టెండర్‌ల ఆహ్వానం. (1) 'ఇప్రొక్యూర్‌మెంటు టెండరు ప్రకటనలు నం.28, 29, 30/SE/IC/Pochampad/2022-23, తేదీ:20.08.2022. పనిపేరు: మన ఊరు మన బడి క్రింద జగిత్యాల జిల్లాలో జగిత్యాల అర్బన్ మండలంలోని ప్రభుత్వ PS బీట్ బజార్‌కు మౌలిక సదుపాయాలను పటిష్టపరచుట. ECV మొత్తం. రూ.5289878/-. (2) అదే ప్రకటన (29 నం. 2వ పిలుపు) పనిపేరు: అదే పథకం క్రింద అదే జిల్లాలో ధరూర్ క్యాంప్, ZP హైస్కూల్‌కు అదే పని ECV మొత్తం: రూ.5744784/-. (3) అదే ప్రకటన (30నం.2వ పిలుపు) పనిపేరు: అదే పథకం క్రింద అదే జిల్లాలో ప్రభుత్వ HS U/M ఫోర్ట్‌కు అదే పని. ECV మొత్తం: రూ.4769523/-. టెండర్ల విక్రయానికి తేదీ, సమయం: 20.08.2022 ఉ.11.30గం.నుండి. 03.09.2033 ఉ.11.00గం. వరకు. టెండర్ల స్వీకరణ తేదీ, సమయం: 20.08.2022 ఉ.11.30గం. నుండి 03.09.2033 ఉ.11.10గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేదీ, సమయం: 03.09.2022 మ.3.00గం. ఆపైన. ప్రైస్ బిడ్ తెరచు తేదీ, సమయం: 06.09.2022 ఉ.11.30గం. ఆపైన. సంబంధిత SE చిరునామా: శ్రీ జి.శ్రీనివాస్ B.E. సూపరింటెండింగ్ ఇంజనీర్, I & CAD, ఇరిగేషన్ సర్కిల్, పోచంపాడు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్- 503219, మెండోరా (మం) నిజామాబాద్ జిల్లా (TS) ఫోన్: 08463-246146. ఫ్యాక్స్ నం. 08463-246420. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫాం @www.tseprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/-.సూపరింటెండింగ్ ఇంజనీరు తరఫున,ఇరిగేషన్ సర్కిల్, పోచంపాడు.

DIPR.No.5764-PP/CL/Advt/1/2022-23 తేదీ: 19.08.2022


వార్త

ఎన్నడూ ఆశపడనివాడు
ఎప్పటికీ అసంతృప్తికి గురికాడు.
-ఎం.గోర్కి

# భాగ్యనగర వాసుల బాధలు!

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని ఒకపక్క తెలంగాణ పాలకులు శక్తివంచన లేకుండా కృషి చేస్తుంటే మరోకపక్క కొందరు అధికారుల, దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగరం ప్రతిష్టకు మచ్చ పడుతున్నదేమోననిపిస్తున్నది. హైదరాబాద్‌లో ఇటీవల కురుస్తున్న వర్షాలతో జరుగుతున్న బీభత్సం అంతాఇంతా కాదు. జనజీవనం అతలాకుతలం అవుతున్నది. ప్రధాన రహదారులతోసహా అనేక రోడ్లు చెరువులను తలపించాయి. వర్షపునీరు వందలాది ఇళ్లల్లోకి చొచ్చుకువచ్చింది. కాలనీలకుకాలనీలే ఖాళీచేసి పోవాల్సి వస్తున్నది. ఇక ట్రాఫిక్ గురించి చెప్పక్కర్లేదు. అటు మురికి నీరు, ఇటు వరద నీరు రోడ్లపైకిరావడంతో ఎక్కడ వాహనాలు అక్కడ ఆగిపోవడం గంటల కొద్దీ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నది. కొన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న వర్షాలకు కూడా ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రధానంగా ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణాలకు ముందుగా టిక్కెట్లు రిజర్వు చేసుకొని వెళుతున్నవారు పడుతున్నఇబ్బందులు, టెన్షన్ అంతాఇంతా కాదు. మరోకపక్క పాలకనేతలు సంబంధిత అధికారులతో సమీక్షలు, సమావేశాలు జరిపి యుద్ధప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇస్తూనే ఉన్నారు. వర్షాల వల్ల భారీగా నష్టపోయినవారికి అంతోఇంతో సహాయం అందిస్తున్నారు. వరదల బీభత్సంలో చిక్కుకున్నవారిని పలువురు మంత్రులు, అధికారులు పరామర్శిస్తూనే ఉన్నారు. కొన్ని సందర్భాల్లో స్వచ్ఛంద సంస్థలు బాధితులకు చేయూతనిస్తూనే ఉన్నాయి. దక్షిణ భారతదేశంలోనే గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం ఈ పరిస్థితి నుంచి ఎందుకు బయటపడలేకపోతున్నది? ప్రకృతిచేస్తున్న బీభత్సం సరే కానీ ఆ బీభత్సాన్ని ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై లేదా?ప్రకృతి కంటే తోటి మానవుడు చేస్తున్న కార్యకలాపాల వల్లనే నష్టాలు పెరుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయనే వాదనను కొట్టివేయలేం. స్థానిక సంస్థలకు ఆదర్శంగా, అనుకరణీయంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి గత రెండుమూడు దశాబ్దాలుగా దినదినం దిగజారిపోతున్నదేమోననిపిస్తున్నది. ఒకపక్క రోడ్ల వెడల్పుతో భవనాలను కూలగొడుతున్నారు. మరోకపక్క నడిరోడ్డుపై ఇల్లు నిర్మించినా పట్టించుకోవడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టానుసారంగా కార్పొరేషన్ నుంచి పొందిన ప్లాన్‌లలో మార్పులు చేసి నిర్మించుకోవడం పరిపాటి అయిపోయింది. ఏకంగా చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకున్నారు. హైదరాబాద్ నగరంలో దాదాపు వందకుపైగా చెరువులు అదృశ్యమయ్యాయని చెప్పొచ్చు. ఈ చెరువుల లోతట్టులో నిర్మించిన కాలనీలో ఉండే ప్రజలకే అసలు సమస్య. ఆ నీరు వారం పదిరోజుల పాటు కూడా బయటకు వెళ్లలేకపోతున్నది. కాల్వలు కూడా ఆక్రమణకు గురయ్యాయి. ఈ కాల్వల ఆక్రమణల వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాదన లేని వాస్తవం. హుస్సేన్‌సాగర్ నుండి మూసీ వరకు వెళ్తున్న కాల్వను ఒక్కసారి పరిశీలిస్తే ఏమేరకు ఆక్రమణలు జరిగాయో చెప్పకనే చెబుతుంది.ఇక డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి ప్రవహిస్తున్నది. ఈ పరిస్థితుల్లో వర్షపు నీరు కలవడంతో రోడ్లు చెరువులను తలపిస్తూ పొంగిపొర్లుతున్నాయి. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, చికన్‌గున్యా, ఫ్లూ వంటి రోగాలతోపాటు కేన్సర్, గుండెజబ్బులను శక్తివంచన లేకుండాపెంచుతున్నాయి. వీటి నిర్మూలనకు వాడే మందుల గూర్చి మరిచిపోయారనే చెప్పొచ్చు.నగరపౌరుల సౌకర్యార్థం కార్పొరేషన్ యేటా వందలాది కోట్లు వెచ్చిస్తున్నది. ఈ నిధులన్నీ ఏమైపోతున్నాయో సామాన్యులకు అర్థంకాదు. బోఫోర్స్, జెఎంఎమ్ లాంటి కుంభకోణాలను ఎన్నింటినో వెలుగు తీస్తున్నా వందలాది కోట్లు మూడోకంటికి తెలియకుండా ఖర్చుపెడుతున్న కొందరు అధికారులను అభినందించాల్సిందే. కొన్నిరోడ్లు మాత్రం గతంలో కంటే అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు తరచుగా పర్యటించే రోడ్లు మాత్రం ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోగలుగుతున్నారు. అక్రమ నిర్మాణాలు ప్రధానంగా మురికి కాల్వలను ఆక్రమించి కట్టిన భవనాలను కూలగొట్టేందుకు చాలాసార్లు ప్రయత్నాలు చేశారు.ఒకటి, రెండు నిర్మాణాలు కూలగొట్టగానే రాజకీయజోక్యమో, మరే కారణాలే మోకానీ అర్థాంతరంగా ఆగిపోతున్నాయి.ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు గత రెండు,మూడుదశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది. గతంలో ఇలాంటి పరిస్థితే వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి విలేకరుల బృందంతో నగరాన్ని పర్యటించి నాలాలపై నిర్మితమైన ఇళ్లు, చెరువు మధ్యలో ఉన్నభవనాలను చూసి విస్తుపోయారు. ఏది ఏమైనా వీటన్నింటిని తొలగిస్తామని, నీరు సాఫీగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామని ఎంతటివారు ఉన్నా వెనుకంజ వేసే ప్రసక్తే లేదని అక్కడికక్కడే ప్రకటనలు ఇచ్చారు. అవి ప్రకటనలకే పరిమితమైపోయాయి. లాభదాయకంగా ఉండే కాల్వల పూడిక తీయడం తప్ప ఇతర కార్యక్రమాలు ఏమీ చేపట్టలేకపోతున్నారు. ఇక గల్లీల పరిస్థితి చెప్పక్కర్లేదు. అన్నీఇన్నీ ఆక్రమణలు కావు. ఎవరు ఏమీ చెప్పినా మురికినీటి వ్యవస్థను ప్రక్షాళన చేయకుండా ఆక్రమణలను తొలగించకుండా ఉన్నంతకాలం సమస్య అంతకంతకు పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు.

నైతిక విలువలు విడిచిపెట్టి
పూజచేసినా, జపం చేసినా,
ధ్యానం చేసినా అది భక్తి కాదు.
రాక్షసభక్తి.



బెర్నార్డ్ షా

శత్రువుని జయించినవాడు
విజేతకాడు. శత్రుత్వాన్ని
జయించినవాడే నిజమైన విజేత.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### యువ వేదికలు ఏర్పాటు చేయాలి

యువకులు మానసికంగా, శారీరకంగా ఉండాలంటే వ్యాయామం ఎంతో అవసరం. చరిత్ర చూస్తే రాజుల కాలంలో ప్రతి గ్రామంలో మల్ల యుద్ధపోటీలు,కుస్తీలు, కబడ్డీ లాంటి శారీరక శ్రమకలిగే క్రీడలు ఉన్నాయి. నేడు సాంకేతిక సమాచార విప్లవం పల్లెలకుపాకి అంతర్జాలానికి అలవాటుపడి యువకులు కేవలం ఆన్‌లైన్ జూదం, రాత్రిపగలు మొబైల్ గేమ్స్, ఫోర్నో చిత్రాలు చూడటం వలన గ్రామీణ ప్రాంతాల్లో కూడా స్త్రీలపై, బాలికలపై వివాహిత స్త్రీలపై అత్యాచారాలు జరగడం సిగ్గుచేటు. బలిష్టమైన దేహంలోనే బలమైన మెదడు ఉంటుంది. నేటి యువకులకు సరైన శిక్షణ లేక జీవిత లక్ష్యం సాధించలేక అక్రమమార్గాల ద్వారా త్వరగా ధనవంతులుగా కావచ్చని దారి తప్పుతున్నారు. మరి కొంతమంది తాను అనుకున్నది సాధించలేదని ఆత్మన్యూనతా భావంతో ఆత్మహత్యలకు పాల్పడటం జరుగుతుంది. నేటి గ్రామీణ యువతరానికి పటిష్టమైన విద్య, శిక్షణ, వ్యాయామం ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తే ఎన్నో విజయాలు సాధిస్తారని చరిత్ర చెబుతుంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### అన్ని మతాలు ఒక్కటే

ఇటీవల కాలంలో మనదేశంలో కొన్ని రాజకీయశక్తులు మన దేశాన్ని కులాల పేరుమీద, మతాల పేరుమీద, రాజకీయాలు చేస్తున్నారు. ఇది మంచిదికాదు. ఏకులమైనా , ఏ మతమైనా మంచిని పెంచే విధంగా ఉండాలి. భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్ని పవిత్ర గ్రంథాలే. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ సోదరభావంతో ఉండాలి. ఇతర మతాలను కించపరచకూడదు. ముస్లింలు పవిత్రంగా భావించే అజ్మీర్‌దర్గాకు హిందువులు వెళుతున్నారు.దేవాలయాల దర్శనం ముస్లింలు చేసుకుంటున్నారు. ఏదిఏమైనా సర్వమానవ సౌభ్రాతృత్వం అవసరం.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల,సూర్యాపేటజిల్లా

### వైద్య సదుపాయాలు అంతంతమాత్రమే!

రాష్ట్రం విడిపోయి ఎనిమిది సంవత్సరాలు అయినా మెరుగైన వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు పోవాల్సి రావడం విచారకరం. మంత్రులు,గెజిటెడ్ ఆఫీసర్స్, స్థితిమంతులు ఎక్కడికైనా వెళ్లి వైద్యం చేయించుకోగలరు. మరి పేద, మధ్యతరగతి ప్రజలకు రాష్ట్రంలో సరైన వైద్యం అందక, ఇతర రాష్ట్రాలకుపోయి వైద్యంచేయించుకునే ఆర్థిక పరిస్థితిలేక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.పేదల సంక్షేమం పత్రికల్లో భారీ ప్రకటనలకే పరిమితం అవుతుంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రాష్ట్ర ఆర్థిక నిర్వహణ అస్తవ్యస్తం!

రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ కొనుగోళ్లపై కేంద్రం నిషేధం విధించింది. ఉద్యోగులకు 20 వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నట్లు ఉద్యోగ సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే ఓపోలీసు ఉద్యోగి టి.ఎ.డి.ఎల బకాయిలు చెల్లించాలని రోడ్డెక్కడంచూశాం.పలు ప్రభుత్వ శాఖల్లో బకాయిలు పేరుకుపోయి సరఫరాలు, సేవలు ఆపేస్తున్నారు. అందినకాడికి అప్పులు తెస్తున్నారు. పన్నుల భారం ఏ రాష్ట్రంలోనూ లేనంతగా మోసారు. అయినా ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందంటే చాలు సందేహాలకు తావిస్తోంది. కాగ్ అడుగుతున్న వివరాలు సరిగా ఇవ్వడం లేదన్న వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వంలో జవాబుదారీతనం పూర్తిగా కొరవడింది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సహజత్వాన్ని కోల్పోతున్న విద్య

స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు దాటినా విద్యారంగం అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాల అలసత్వం వల్ల నిర్లక్ష్యానికి గుర్తులుగా గోడలు లేని బడులు, బాత్‌రూమ్‌లు, ఆటస్థలాలు లేని బిల్డింగులు, అందుబాటులోలేని ఉపాధ్యాయుల, మరీ స్తోమతలేని పేదపిల్లలుతప్ప కాస్తంతఅప్పు చేయగలిగిన మధ్య తరగతి కుటుంబాలు సైతం సౌకర్యాల లేమి వల్ల ప్రభుత్వ పాఠశాలలవైపు మొగ్గుచూపక కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నాయి. పుస్తకాల మోత, ఫీజుల వాతతో నడ్డి విరిగిన విద్యారంగంలో పిల్లలను చదివించలేని తల్లిదండ్రులు అప్పులతో మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యల దాకా వెళ్లిన సందర్భాలున్నాయి.అక్కరకురాని ప్రభుత్వ పాఠశాలలు, అందుబాటులోలేని ప్రైవేట్ విద్య, మరోవైపు తల్లిదండ్రులు ఒత్తిడులు వెరసి భవిష్యత్తుపై ఆందోళనతో ర్యాంకులను మాత్రమే దృష్టిలోపెట్టుకొని బట్టీయం లేదా కాపీయింగ్‌కు పాల్పడుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### గెలుపు ఖాయమా?

తెలంగాణలో బిజెపికి సొంతబలం లేదు. పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురాగల నాయకులూ లేరు. అందుకే ఆ పార్టీ వారు కాంగ్రెస్, టి.ఆర్.ఎస్ పార్టీల నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. అధికారం పొందటం కోసం వారిపై ఆధారపడుతున్నారు. తెలంగాణలో ఎలాగో అలాగా పాగ వేయాలని చూస్తున్నారు. అయితే ఇతర పార్టీల నుంచి ఎంతో మంది నాయకులను లాక్కుపోయినా తెలంగాణలో బిజెపి గెలుపు అనుమానమే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# ఇంటిపోరుతోనే కాంగ్రెస్‌కు బీటలు

**పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు. అందరూ చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలానే ఉంటుంది. 'ఏడ్చేదానికి మొగుడొస్తే నాకు మొగుడొస్తాడని అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవ పరిస్థితిని గ్రహించాలి. వారందరిని హృదయాలు పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలా ఉన్నా కనీసం బహిరంగంగా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావాల్సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటి ముందు కనపడే దృశ్యం. సమైక్యంగా ఉన్నా లేకపోయినా ఐక్యంగా ఉన్నట్లు కన్పించే ప్రయత్నం చేస్తారని, చేయాలని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తున్నారు.**

దామెర్ల సాయిబాబ

త్రవిరి ఇసుమున తైలంబు తీయవచ్చునేమోకానీ కాంగ్రెస్ నాయకులను ఒక తాటిమీదకు తీసుకురావడం బ్రహ్మతరం కూడా కాదేమోననిపిస్తున్నది. అవమానకర వరుస పరాజయాల తర్వాత కూడా కొందరి కాంగ్రెస్ నేతల ప్రవర్తనలో మార్పు రాకపోవడం దురదృష్టకరం. అటు హస్తినలోని అధిష్టానం పరిస్థితి చూసినా, ఇటు రాష్ట్రాల్లో చూసినా ఏమాత్రం ఆశాజనకంగా కన్పించడం లేదు. ముఖ్యంగా తెలంగాణలో ప్రస్తుతం జరగబోతున్న మునుగోడు ఉప ఎన్నికల్లోనైనా కాంగ్రెస్‌వాదులు కలిసికట్టుగా పనిచేసే అవకాశం కనుచూపుమేరలో కన్పించడం లేదు. కొందరు నాయకులు పడుతున్న పాట్లు, చేస్తున్న ఫీట్లు, వ్యక్తపరుస్తున్న అభిప్రాయాలు కాంగ్రెస్ అభిమానుల్లో ఆవేదన కలిగిస్తున్నాయి. సొంత పార్టీ నేతలపై విమర్శలు, ఆరోపణలు, అస్త్రాలు సంధించడం కొందరికి పరిపాటిగా మారిపోయింది. క్రమశిక్షణ అనేది ఏనాడో కాంగ్రెస్‌వాదులు మరిచిపోయారు. ముఠాలు, గ్రూపులు, వర్గాలు పెంచుకుంటూ పార్టీ భవిష్యత్ గూర్చి పట్టించుకోకుండా ఒకరికొకరు విమర్శించుకోవడంలోనే పుణ్యకాలం గడిపేస్తున్నారు. కొందరైతే తాము ఎలాగూ ఎదగలేరు, ఎదిగేవారిని ఎదగనివ్వరు. ఎండ్రికిచ్చల సంస్కృతి నుండి బయటపడలేకపోతున్నారు. దీనికి ఢిల్లీ నేతలు వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం తీసిపోవడం లేదు. గ్రూపులను, ముఠాలను ప్రోత్సహించడంలో అధిష్టానవర్గం తనవంతు పాత్ర యథావిధిగా పోషిస్తూనే ఉన్నది. ఏదీ చెప్పరు, ఏమీ చేయరు, రాష్ట్రంలోనివారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. లేకుంటేమిటి తెలంగాణకు సంబంధించి మునుగోడు ఉప ఎన్నికలు సెమిఫైనల్స్‌గా తీసుకొని అటు టిఆర్‌ఎస్, ఇటు బిజెపి సర్వశక్తులొడ్డుతున్నాయి. ఇప్పటికే అనేకమంది కిందిస్థాయి నేతలను తమవైపు తిప్పుకునేందుకు ఎవరికివారు ఎత్తులు, పైఎత్తులు వేస్తూనే ఉన్నారు. లక్షలాది రూపాయలు ఎరవేస్తున్నారు. శనివారం టిఆర్‌ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు భారీ బహిరంగ సభలో ప్రసంగించబోతున్నారు. ఇక బిజెపికూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాకరంగా తీసుకున్నది. ఆదివారం భారీ బహిరంగసభను ఏర్పాటు చేశారు. ఆ సభకు కేంద్ర హోంమంత్రి, బిజెపి కీలకనేత అమిత్‌షా స్వయంగా వస్తున్నారు. ఇతర పార్టీల్లోని నేతలను ఆకర్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ రెండు పార్టీలు ప్రతిష్టాకరంగా తీసుకొని ప్రయత్నాలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీలో ఒకరిపైఒకరు అసమ్మతులు, ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతుండడం దురదృష్టకరం. వాస్తవంగా చూస్తే మునుగోడు కాంగ్రెస్‌కు కంచుకోట. ప్రస్తుతం ఆ సీటు కాంగ్రెస్‌దే. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన రాజగోపాల్‌రెడ్డి శాసనసభ్యత్వానికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆదివారం అమిత్‌షా సమక్షంలో ఆయన బిజెపిలో చేరబోతున్నారు. ఏరకంగా చూసినా ఇది కాంగ్రెస్ సీటే. కానీ తమ సీటును దక్కించుకొనేందుకు కాంగ్రెస్ నేతలందరూ సమైక్యంగా, త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడంలేదు. పైగా అంతర్గతపోరులో సతమతమవుతున్నారు. రేవంత్‌రెడ్డి పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆశించిన మేరకు కాకపోయినా యువతలో కొంత మార్పు వచ్చిందని చెప్పొచ్చు.కొన్ని ప్రాంతాల్లో, కొన్నివర్గాల్లో నూతనోత్సాహన్ని తీసుకువచ్చారు. ముఖ్యంగా ఆయన ఉపన్యాసాల పట్ల యువత కొంతమేరకు ఆకర్షితులవుతున్నది. కానీ ఎందుకో ఆయన మాటల్లో తొందరపడుతున్నారు. ఆలోచనారహితంగా మాట్లాడుతున్నారేమోననిపిస్తున్నది.ఇటీవల రెడ్డి కులసంఘం సమావేశంలో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు తావిచ్చాయి. ఆయన ఏ ఉద్దేశ్యంతో చేశారోకానీ అవి పార్టీకి నష్టం తెచ్చేవిగా పరిణమించాయి. కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు, మాట జారితే మాత్రం చేయగల్గింది ఏమీఉండదు.దీన్ని సరిదిద్దుకోవడానికి ఎంత కష్టపడాల్సి వస్తుందో అనుభవం మీదకానీ ఆయనకు తెలిసిరాదు.

### ఒక్క మాట

అలాగే రెండు,మూడు సందర్భాల్లో కొందరి నాయకులనుఉద్దేశించి ఆయన అనాలోచితంగా చేసినవ్యాఖ్యలు వివాదాస్పదంఅయ్యాయి. ఆయన్ను చూసి అదే దూకుడుతో కొందరు నేతలు మాట్లాడుతున్నారు. దీంతో పార్టీలోని సీనియర్ నాయకులకు దూరమవుతున్నారు. నాయకత్వం అంటే తాను నడవడమే కాదు అందరిని కలుపుకొని సమన్వయపరచుకొంటూ నడిపించాలి. ఆ లోపం కన్పిస్తున్నది.ఇలా మాటలతో, లేక ఇతరకారణాలతో అలిగి అటకెక్కిన వారిని బుజ్జగించి, బతిమాలి, భంగపడి క్షమాపణలు చెప్పుకోవడంలోనే రేవంత్‌రెడ్డి చిక్కిశల్యమైపోతున్నాడు. అలుగుటయే ఎరుగని అసలుసిసలైన, నిఖార్సైన కాంగ్రెసు నాయకుడు మర్రిశశిధర్‌రెడ్డి కూడా పత్రికల ముందుకువచ్చి రేవంత్‌రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు.ఇక హస్తిన పెద్దల చెవుల్లో ఇండ్లు కట్టుకొని చెప్పే వారు ఎలాగూ ఉండనే ఉన్నారు. ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొనక తప్పదు.కానీ సొంతపార్టీవారే ఆయనపై తీవ్ర ఆరోపణలుచేస్తే ఇతర పార్టీలకు ఎంత అలుసుగా ఉంటుందో ఆలోచించడం లేదు. కానీ ఆయనతోపాటు పార్టీకి ఎంత దెబ్బతగులుతుందో కాంగ్రెస్ పార్టీపేరుతో పదవులు అనుభవించిన వారు విస్మరించడం బాధాకరం. పార్టీ అంతరంగిక విషయాలు అంతరంగికంగానే పరిష్కరించుకోవాలి. కాంగ్రెస్ నాయకులు పరస్పరం విమర్శించుకోవడం, కార్యకర్తలను నిర్వీర్యం చేయడం పార్టీని మరింత బలహీనపరుస్తుందనేది నిర్వివాదం. అయితే నూటముప్పైఏళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన కాంగ్రెస్ లాంటి పెద్దపార్టీలో ఇలాంటివి జరగడం సహజమేనని పెద్దలు సమర్థించుకుంటుంటారు. కానీ ప్రజల్లో చాలాచైతన్యం వచ్చిందనే విషయం ఈ పెద్దలు విస్మరిస్తున్నారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలు క్షణాల మీద ప్రజలకు సమాచారాన్ని అందచేస్తున్నాయి. ఇలాంటి నాయకుల ప్రవర్తన ముఖ్యంగా యువకుల్లో బాగా ప్రభావం చూపుతున్నది. కొత్తగా పార్టీల్లో ఉన్నయువతరం కూడా ఇదేబాటలో పయనించేందుకు ప్రయత్నించడం బాధాకరం. రాజకీయాల్లో కప్పదాట్లు అదుపుతప్పిపోతున్నాయి.అభివృద్ధికోసమనో, ప్రజలకు మరింతసేవ అందించేందుకనో పార్టీ మారుతున్నట్టు పైకి ఎన్నిచెప్పినా పదవుల వ్యామోహంతోనో డబ్బుల మూటలకో, స్వలాభాలకే పార్టీలు మారుతున్నారనేది అందరికి తెలిసిందే. కాంగ్రెసు పార్టీకి సంబంధించినంతవరకు ఈ జాడ్యం ఎక్కువగా ఉంది. కష్టం కల్గినప్పుడు పోవచ్చు, ఇష్టం కల్గినప్పుడు రావచ్చు అనేది కాంగ్రెస్‌నేతలకు బాగా ఒంటబట్టింది.మరికొందరైతే ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారి ఒప్పందం చేసుకొంటున్నారనే ఆరోపణలు కూడా విన్పిస్తున్నాయి. ఇవన్నీ ప్రజలకు తెలియనివి కావు. అందుకే తమ ఓట్లతో గెలిచి అమ్ముడుపోయే నాయకులకు ఓట్లు వేసేకంటే అదేదో ఆ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికే ఓటు వేస్తే సరిపోతుందనే అభిప్రాయం ఇటీవల ప్రజల్లో బలపడిపోతున్నది.కాంగ్రెస్‌పార్టీ నేటికీ సజీవంగాఉందంటే ఆనాడు స్వాతంత్ర్యసమరంలో పెద్దలుచేసిన త్యాగమే. ఆ తర్వాత ఇందిరాగాంధీ, పేదప్రజల అభ్యున్నతికోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి.కానీ ఆ వర్గాలు కూడా క్రమేపీ దూరమవుతున్నవిషయం ఇటీవల జరిగిన,జరుగుతున్న ఎన్నికలు చెప్పకనే చెబుతున్నాయి. పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు. అందరూ చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలానే ఉంటుంది. 'ఏడ్చేదానికి మొగుడొస్తే నాకు మొగు డొస్తాడని' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవ పరిస్థితిని గ్రహించాలి. వారందరిని హృదయాలు పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకంకావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలాఉన్నా కనీసం బహిరంగంగా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావాల్సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు.కంటిముందు కనపడే దృశ్యం. సమైక్యంగా ఉన్నాలేకపోయినా ఐక్యంగా ఉన్నట్లు కన్పించే ప్రయత్నం చేస్తారని, చేయాలని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తున్నారు. ●

# తైవాన్‌కు మద్దతు పలుకుతున్న అమెరికా

కనుమ ఎల్లారెడ్డి

ఆగ్నేయ ఆసియాలో తైవాన్ స్వతంత్ర దేశమే అయినా అది మా ప్రాంతమేనని చైనా వాదిస్తోంది. తైవాన్ మళ్లీ తమలో కలుపుకోవాలని చైనా ఉవ్విళ్లూరుతుంది. అయితే తైవాన్ వాసులు చైనాలో కలవడానికి ఇష్టపడటం లేదు. అక్కడ పౌరులు తాము తైవాన్‌లోనే ఉంటాం అని చెప్పడం చైనాకు మంట కలిగిస్తోంది. ఈదిశలో అది అమెరికా సహాయం కోరింది. అమెరికా, తైవాన్‌కు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామనిహామీ ఇచ్చింది. అందునిమిత్తం అమెరికా ప్రతినిధుల స్పీకర్ నాన్సీ తైవాన్‌లో పర్యటించారు. తైవాన్‌లో అమెరికా స్పీకర్ పర్యటన రద్దు చేసుకోవాల్సిందే అని చైనా ప్రకటించినా అమెరికా అది లెక్కచేయలేదు. ప్రస్తుతం ఇదే రెండు దేశాల మధ్య ఆజ్యం పోస్తోంది. తైవాన్‌కు అమెరికా మద్దతు పూర్తిగా ఉంది. చైనా ఏమాత్రం దాడి చేసినా తిప్పికొట్టగలుగుతాం అని తైవాన్ ప్రకటించడం అమెరికా భరోసాతోనే. అమెరికా అండ తైవాన్‌కు ఎప్పుడూ ఉంటుంది. అది తెలిసే చైనా, తైవాన్ చుట్టూ తన సేనలను మోహరించడం కేవలం తైవాన్‌ను భయభ్రాంతులకు గురి చేయడమే తప్పా మరేమి కాదు. తైవాన్ ఆ విధంగా భయపెడితే అదిదారి కొస్తుందని చైనా తలచినట్లు ఉంది. దానికి తైవాన్ ఏమాత్రం వెరవ లేదు. పైగా ధీటుగా ఎదుర్కొంటామని చైనాకు జవాబు ఇచ్చింది. ప్రస్తుతం తైవాన్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నా తైవాన్ వాసులు అక్కడి ప్రభుత్వం అమెరికా అండతో ధైర్యంగా తమ కార్యకలాపాలు చేసుకుంటున్నారు. ఇదే చైనాకు కంటగింపు అయింది. ఒకవేళ చైనా, అమెరికా యుద్ధం వస్తే తీవ్రంగా నష్టపోయేది చైనాయే. అందుకే అదివెనుకంజ వేస్తోంది. చైనా కేవలం అగ్రరాజ్యాన్ని భయపెట్టడం తప్పా మరేమి చేయలేదు. అమెరికాతో యుద్ధం చేసే శక్తి చైనాకు లేదు. అత్యంత ఆధునిక అణ్వస్త్రాలు, క్షిపణులు అమెరికాకు తప్పా మరే దేశానికి లేవు. అందుకే చైనా ఆలోచనలో పడింది. ఈ నేపథ్యంలో దక్షిణ ఆసియాలో శ్రీలంకలోని హంబన్‌టొటో నౌకాశ్రయంలో చైనాకు



చెందిన నౌక యువాన్ వాంగ్-5నౌక శ్రీలంక సహకారంతో అక్కడ తిష్టవేసింది. మొదట్లో శ్రీలంక చైనా నౌకకు ఆతిథ్యం ఇవ్వలేనని స్పష్టం చేసినా ప్రస్తుత శ్రీలంక ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒప్పుకోక తప్పలేదు.మీరు మాకు సహకరిస్తే మీ దేశానికి భారీ రుణసహాయం ఇస్తామని చైనా ఎరచూపింది. పైగా మా నౌక దేశ భద్రతకు ముప్పుకాదు అని పరోక్షంగా భారత్,అమెరికాకు చెప్పినట్లయింది. దక్షిణ ఆసియాలో ముందు దెబ్బతీయాలంటే భారత్‌ను కట్టడి చేయాలనే లక్ష్యంతోనే అది శ్రీలంక నౌకాశ్రయంలో చేరింది. దీనికి భారత్ ఏమాత్రం కలవరపడలేదు.పరిస్థితి ఆచితూచి తన అడుగు వేయాలని ఆలోచిస్తోంది. శ్రీలంక, చైనా దేశాలు సముద్ర పరిశోధనలో సహకరించుకుంటాయని పేర్కొన్నారు. దానికి శ్రీలంక సమ్మతించింది. ఈ నౌక హంబన టొటో చేరుకోగానే శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింగేతోపాటు దాదాపు పదిపార్టీల అధ్యక్షులు పాల్గొనటం విశేషం.ఈ సందర్భంగా రెండు దేశాలుతమ జాతీయ గీతాలు ఆలపించడం, నృత్యప్రదర్శనలు జరిపినట్లు వెల్లడించారు. యువాన్ వాంగ్ నౌకలో వివిధ దేశాల భద్రతకు సంబంధించిన అన్ని విషయాలు పసిగట్టగలవని, అది ఎందుకు శ్రీలంక తీరానికి వచ్చిందో, ఏ అవసర నిమిత్తం వచ్చిందో లేక భారత్ తైవాన్ దేశాలను భయభ్రాంతులకు గురి చేయడానికి వచ్చిందో, లేక యువాన్ వాంగ్‌నౌక శ్రీలంకకు ఏవిధమైన సహాయసహకారాలు అందిస్తుందో ఇక కొద్దిరోజులలో తెలుస్తుంది. అయితే చైనా నౌక ప్రస్తుతం చమురు నింపుకోవడం, ఇతర అవసరాలు తీర్చుకోవడానికి కొంత సమయం పడుతుందని వెల్లడించింది. అమెరికా మాత్రం ఈ నౌకవల్ల ఏభయం లేదని, భారత్, తైవాన్‌లకు అభయమిచ్చింది.తైవాన్ పార్లమెంట్‌లో యువాన్‌లో కూడా ఈనౌక పట్ల చర్చలు మొదలయ్యాయి. ఇక అన్నింటికీ తైవాన్‌కు అమెరికా అండనే పెద్దభద్రత అని పరిశీలకులు వ్యాఖ్యనం.ఎట్టిపరిస్థితుల్లోను తైవాన్‌ను చైనా ఆక్రమించుకోలేదని, ముఖ్యంగా అక్కడి పౌరులు సుముఖంగా లేరని అమెరికా చెబుతోంది. దీనికితోడు తైవాన్ వాసులు కూడా చైనా చర్యల పట్ల విముఖత చూపడం, దానికి అమెరికా అండగా నిలబడటం చైనా జీర్ణించుకోలేకపోతోంది. ●

# ప్రపంచాన్ని వెంటాడుతున్న ఆకలి సమస్య

పి.రావు

తాజాగా ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 230 కోట్ల మంది ఆహార భద్రత సంక్షోభంలో కూరుకుపోయారు అని, సుమారు ప్రతీరోజు 100 కోట్ల మంది ఆహారం లేక ఆకలికేకలు వేస్తూ అలమటిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. 2015లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం ప్రకారం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచ జనాభా అందరికీ 2030 నాటికి ఆహారం అందివ్వాలి. అయితే ప్రపంచాన్ని 2019 నుంచి నేటివరకూ పట్టిపీడిస్తున్న కరోనావలన, సంపూర్ణ ఆహారం,పోషకాహారం అందరికీ అందుబాటులోకి తేవాలి అన్న లక్ష్యం అటకెక్కింది. మొత్తం ప్రపంచ దేశాల లక్ష్యాలు, ఆర్థిక, ఆరోగ్య, విద్యావ్యవస్థల తీరుతెన్నులు తలకిందులు చేసింది. అన్నిరంగాలు కుదేలై, నేటికీ కోలుకోని పరిస్థితి నెలకొంది. ఇక భారతదేశంలో నేటికీ 23కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారు. భారత్‌లో 71 శాతం జనాభా అనగా 90కోట్ల మంది పోషకాహారం తీసుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరుద్యోగం. దీనికితోడు గత మూడు సంవత్సరాలుగా వెంటాడుతున్న కరోనా వైరస్. కరోనా కాలంలో లాక్‌డౌన్ ప్రకటించడంతో దేశంలో ఉన్న వివిధ పరిశ్రమలు మూతపడ్డాయి. దాంతో అనేక చోట్ల పనిచేస్తున్న లక్షలాదివలస కార్మికులు జీవితాలు దుర్భరం అయ్యాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. నేటికీ ఈ పరిస్థితులు చక్కబడలేదు. దీంతో పేదరికం మరింతగా పెరిగింది. తినడానికి తిండి లేని పరిస్థితిలో అనేక కోట్లమంది నెట్టివేయబడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత ఆహార ధాన్యాలు సరఫరా చేయడం వలన అనేక రాష్ట్రాలు సంక్షేమపథకాలు, రాయితీలు,పెన్షన్‌లు మంజూరు చేయడం వలన మరణాల రేటు తగ్గింది అని చెప్పొచ్చు. కానీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవడం వలన ఆహార సమస్య, పోషకాహారం లోపం మాత్రం వెంటాడుతుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న వాతావరణ మార్పులు,ఇటీవల జరుగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ఆహార ధాన్యాల సరఫరా చైన్ తెగిపోవడంతో ఆహార సమస్యలు మరింత క్షీణించడంతో ప్రపంచ జనాభా ఆకలితో అల్లాడిపోతున్నారు. ఆహార ధాన్యాలు, వివిధ రకాల వస్తువులు సరుకులుఎగుమతుల్లో సమస్యలు ఏర్పడినాయి. పూర్తిస్థాయిలో నేటికీ అనేక పరిశ్రమలు పనిచేయడం లేదు. ఉత్పత్తి రంగాలు కుదేలై,ఉద్యోగ, ఉపాధి లేక అనేక మంది వలసబాట పడుతున్నారు. ఆదాయాలు క్షీణించడం మొదలైంది. అనారోగ్యం పాలవుతున్నారు. ముఖ్యంగా మహిళలు బాలికలు, గర్భిణీ స్త్రీలు,



బాలింతలు పోషకాహారం లోపంతోపాటు రక్తహీనత ఎక్కువగా ఉంటుంది. దీంతో శిశుమరణాలు సంభవిస్తున్నాయి. అనారోగ్యాలు వెంటాడుతున్నాయి. ప్రపంచంలో ప్రతీ ముగ్గురిలో ఒకరు పోషకాహారం లేనివారుగా ఉన్నారు అని 'ఫుడ్ అండ్‌అగ్రికల్చర్ సంస్థ' తెలిపింది. చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ప్రజలు ఏమీ కొనలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవైపు ఆర్థిక సంక్షోభం మరోకపక్క వాతావరణ మార్పుల వలన సమస్త ప్రపంచ మానవాళి చరిత్రలో ఎన్నడూ చూడని విపత్కర పరిస్థితుల్లో చిక్కుకుంది. రోదసిలో విహారం చేస్తున్న దేశాల్లో అనగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఆహార సమస్యలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అనారోగ్యంతో బాధపడుతున్నాయి. కరోనా వైరస్ వివిధ వేరియంట్లు, మంకీఫాక్స్, వైరల్ ఫీవర్స్, అనేక రకాల అసమతౌల్యాలతో ప్రపంచ దేశాలు బాధపడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2030 నాటికి అందరికీ ఆహారం అనే లక్ష్యం ఎండమావే అనే భావన అందరిలో కలుగుతుంది. అదే సమయంలో ప్రపంచ జనాభా కూడా తగ్గుముఖం పడుతుంది. ముఖ్యంగా రష్యా, చైనా వంటి దేశాల్లో ఈ మార్పు ప్రస్ఫుటంగా కనపడుతుంది. అందుచేతనే ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 10 మందికిపైగా జన్మనిచ్చే తల్లులకు భారత కరెన్సీలో 13 లక్షల రూపాయల బహుమతి, మదర్ హీరోయిన్ బిరుదు ప్రదానం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఆహార సంక్షోభం, ఆకలికేకలు తరిమికొట్టడానికి పోషకాహారం అందరికీ అందించడం కోసం ప్రపంచ దేశాలు అన్నీ ఒకరికి ఒకరు మానవతా దృక్పథంతో సహకరించుకోవాలి. వ్యవసాయరంగం అభివృద్ధికి కృషి చేయాలి. రైతులకు రాయితీలు, మౌలిక సదుపాయాలు, రుణాల మంజూరు చేయాలి. కనీస మద్దతు ధర అన్ని పంటలకు ప్రకటించాలి. నకిలీ విత్తనాలు ఎరువుల పట్ల నిఘా ఉంచాలి. రైతులకు సబ్సిడీలు ఇచ్చి, పంటబీమా అమలు చేయాలి. స్టోరేజ్‌హౌస్, శీతల గిడ్డంగులు అవసరం మేరకు అందుబాటులోకి తేవాలి. రైతులు కూడా ఆహార ధాన్యాలు పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి. లాభాలు వచ్చే వాణిజ్య పంటల సాగుకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ విషయంలో ప్రభుత్వాలు రైతులకు తగిన సహాయం చేయాలి. లాభాల బాటలో రైతులు ఉండేటట్లు చూడాలి.మనలాంటి దేశంలో కౌలురైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వాలు అందివ్వాలి. కార్పొరేట్ పెద్దల కోసం కాకుండా, కర్షకులు, కార్మికుల శ్రేయస్సుకోసం ప్రభుత్వాలు పని చేయాలి. ప్రతీ దేశం తమతమ దేశంలో ప్రతీపౌరుడికి మూడు పుటలా తిండి, మంచినీరు, విద్యవైద్యం, కనీస అవసరాలు లభించేటట్లు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వాల పాలన ప్రజాస్వామ్య విధంగా, పౌరులు అందరికీ అన్ని వసతులు అందే విధంగా ఉండాలి. అప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి చెందిన దేశాలుగా ప్రపంచవ్యాప్తంగా మన్నలను పొందుతాయి. అదే సమయంలో మనలను వెంటాడుతున్న ఆహార, పోషకాహారం సమస్యలకు చెల్లుచీటి ఇచ్చినవారు అవుతారు. ఇదే వాస్తవ అభివృద్ధి అని అందరూ గ్రహించాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## అదుపు తప్పిన ల్యాండింగ్
# గాల్లోనే విమానాలు ఢీ



**వాషింగ్టన్, ఆగస్టు 19:** అమెరికాలో విమాన ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. మృతుల సంఖ్య అధికారికంగా తెలియరావట్లేదు. ముగ్గురు మరణించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. రెండు తేలికపాటి విమానాలు భూమికి 200 మీటర్ల ఎత్తులో గాల్లోనే ఢీ కొట్టుకోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. పసిఫిక్ టైమ్ జోన్ ప్రకారం కాలిఫోర్నియాలోని వాట్సన్‌విల్లే మున్సిపల్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించిన సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ రెండు కూడా సెస్నా రకానికి చెందినవి. ఒకటి సింగిల్ ఇంజిన్, మరొకటి డబుల్ ఇంజిన్‌తో నడిచేవి. ప్రమాద సమయంలో సెస్నా 152లో ఇద్దరు. సెస్నా 340 ఎయిర్‌క్రాఫ్ట్‌లో నలుగురు ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దాదాపుగా ఒకే సమయానికి పైలెట్లు ల్యాండింగ్ కోసం ప్రయత్నించడం వల్ల ఈ ప్రమాదం సంభవించి ఉండొచ్చని నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ అధికారులు అంచనా వేశారు. అనుకున్న విధంగా వాటిని ల్యాండ్ చేయకపోవడం, వేగాన్ని అంచనా వేయడంతో విఫలం కావడం ప్రమాదానికి దారి తీసి ఉంటాయని పేర్కొంటున్నారు.

ప్రమాదం తీవ్రతకు ఒక తేలికపాటి విమానం ఎయిర్‌పోర్ట్‌కు దూరంగా కుప్పకూలింది. మరొకటి విమానాశ్రయంలోని హ్యాంగర్ వద్ద ధ్వంసమైంది. పెద్ద శబ్ధంతో విమానాలు ఢీ కొట్టుకున్నాయని వాట్సన్‌విల్లే ఎయిర్‌పోర్ట్ అధికారులు పేర్కొన్నారు.

దట్టమైన పొగ వెలువడిందని, శకలాలు విసిరేసినట్లుగా చెల్లాచెదురుగా పడ్డాయని చెప్పారు. అందులో ప్రయాణించిన వారెవ్వరూ జీవించి ఉండే అవకాశం లేదని వివరించారు.

# బిజెపి ఇరికిస్తుంది జాగ్రత్త
## మంత్రులకు మమత
# కీలక ఆదేశాలు



**కోల్‌కతా, ఆగస్టు 19:** జాగ్రత్తగా ఉండండి..స్టింగ్ ఆపరేషన్ నిర్వహిస్తారంటూ తన కేబినెట్ మంత్రులను హెచ్చరించారు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత జరిగిన తొలి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. బిజెపి ఏజెన్సీలు ఇప్పుడు చాలా కష్టపడి పనిచేస్తున్నాయి. వారు మన ప్రతి కదలికను గమనిస్తున్నాయి. బిజెపి ట్రాప్ చేయాలని చేస్తోంది. చాలా చాలా జాగ్రత్తగా ఉండండి అంటూ హెచ్చరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలచే నిశితంగా పర్యవేక్షిస్తున్నారని, తన ప్రభుత్వ ప్రతినిధులుగా క్లీన్ ఇమేజ్‌తో ఉండాలన్నారు. ప్రజా జీవితంలో ఉండే మీకు క్లీన్ ఇమేజ్ ప్రాముఖ్యత గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అయినా ఇది అత్యవసరం అఇంటూ పలు సూచనలు చేశారు. ఫైల్‌ను క్షుణ్ణంగా చదవకుండా ఎవరూ ఎక్కడా సంతకం చేయవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. సాదా తెల్లకాగితంపై వ్రాసిన ఏదీ సంతకంచేయరాదు. సంతకం పైన, కింద వేరే ఏదైనా రాయగలిగే స్థలం లేకుండా జాగ్రత్త వహించాలి. అదే సమయంలో మంత్రుల కార్లలో ఎరుపు, నీలం రంగు లైట్లను నిషేధించిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆమె సూచనల మేరకు కోల్‌కతాలో ఏ మంత్రి పోలీసు-పైలట్‌ను తీసుకెళ్లకూడదు. జిల్లా మంత్రులు హైవే మీదుగా వచ్చిన తర్వాత కోల్‌కతాలోకి ప్రవేశించే ముందు పైలట్‌ను వదిలివేయాలి. అదేవిధంగా కోల్‌కతా మంత్రులుగా ఉన్నవారు కోల్‌కతా సరిహద్దు దాటే ముందు పైలట్‌ను తీసుకెళ్లొద్దని సూచించారు.

## లక్షల్లోనే పెరుగుతున్న
# కొత్త కేసులు
### ప్రపంచదేశాల్లో 59.92 కోట్లమందికి కరోనా
### 64.67 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఆగస్టు 19:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ ఉధృతమవుతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులునమోదవుతున్నాయి. గడచిన ఒక్కరోజులోనే 5.37 లక్షల కేసులునమోదు అయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 76,875 మందికి వైరస్ సోకుతుంటే 830 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో శుక్రవారం నాటికి మొత్తం 59.92 కోట్లమందికి కరోనాసోకి 64.67 లక్షలమంది చనిపోయారు. మరో 44,143 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలపరంగా 57.32 కోట్లకేసులు రికవరీ కాగా మరో 1.95కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 2.19 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 18.94 లక్షలమంది చనిపోయారు. మరో 9427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.16 లక్షలమంది చనిపోయారు. మరో 9845 మందిపరిస్థితి విషమంగా ఉంది.



# తండ్రి మరణంతో సైన్యంలో చేరలేకపోయా..
### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**ఇంఫాల్, ఆగస్టు 19:** సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని తాను చిన్ననాటి నుంచి కలలు కన్నానని, అయితే కుటుంబ పరిస్థితుల కారణంగా చేరలేకపోయానని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో పర్యటిస్తోన్న ఆయన అక్కడి ఇన్‌స్పెక్టర్ జనరల్ అస్సోం రైఫిల్స్ (సౌత్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అస్సోం రైఫిల్స్, రెడ్ షీల్డ్ డివిజన్ బృందాలను ఉద్దేశిస్తూ ప్రసంగించిన ఆయన తన వ్యక్తిగత విషయాలను పంచుకున్నారు. ' నా జీవితంలో జరిగిన ఓ సంఘటనను మీతో పంచుకోవాలనుకుంటున్నా, నాకు చిన్ననాటి నుంచి ఆర్మీలో చేరాలనే కోరిక ఉండేది. అందుకు సన్నద్ధమయ్యాను కూడా. ఒకసారి షార్ట్ సర్వీస్ కమిషన్ పరీక్షకు దరఖాస్తు చేసుకుని రాత పరీక్షకు మాజరయ్యా. అయితే కుటుంబంలో ఎదురైన అనుకోని పరిస్థితులు, నా తండ్రి మరణంతో నేను సైన్యంలో చేరలేకపోయా' అని రాజ్‌నాథ్ నాటి సంగతులను గుర్తుచేసుకుంటూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఆర్మీ యూనిఫామ్‌కు ఒక ఛరిష్మా ఉంటుందని ఆయన అన్నారు. సైనిక దుస్తులను చిన్న పిల్లవాడికి ఇచ్చినా అతడి వ్యక్తిత్వంలో దేశభక్తితో కూడిన మార్పు కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా సైనికుల శౌర్యపరాక్రమాలను రాజ్‌నాథ్ కొనియాడారు.' నేను ఎక్కడికి వెళ్లినా కచ్చితంగా అక్కడి జవాన్లను కలుస్తాను. దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్న మిమ్మల్ని కలవడం నాకు ఎంతో గర్వంగా ఉంటుంది. డాక్టర్లు, ఇంజినీర్లు, ఛార్టెడ్ అకౌంటెంట్లు దేశానికి ఓ మార్గంలో సేవ చేస్తున్నారు. కానీ మీరు నిర్వహించే బాధ్యతలు ఓ వృత్తికంటే, సేవకంటే కూడా ఎంతో ఎక్కువ అని నేను విశ్వసిస్తా' అని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

# యుపిలో స్కూలు ఫీజు కట్టలేదని చితకబాదిన టీచర్
## ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విద్యార్థి మృతి

**లక్నో, ఆగస్టు 19:** గతంలో రాజస్థాన్ జలాలూర్‌లో జరిగినటువంటి సంఘటనే ఉత్తరప్రదేశ్‌లోనూ జరిగింది. ఉత్తరప్రదేశ్ శ్రావస్తి జిల్లాలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని స్కూల్ ఫీజు కట్టలేదని తీవ్రంగా కొట్టాడు. గాయాలతో ఇంటికెళ్లిన విద్యార్థిని కుటుంబ సభ్యులు బహ్రైచ్‌లోని ఆసుపత్రిలో తరలించారు. తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటన శ్రావస్తి సిరిసియా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పండిట్ బ్రాహ్మిన్ ఉచత్తమ్ మాధ్యమిక్ పాఠశాలలో జరిగినట్లు పోలీసులు చెప్పారు. బాధిత బాలుడు బ్రిజేష్ విశ్వకర్మ మామ పోలీసులకు ఫిర్యాదు చేసిన మేరకు శ్రావస్తి పోలీసు అధికారులు టీచర్‌పై ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శ్రావస్తి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అరవింద్ కె మౌర్య మాట్లాడుతూ మూడో తరగతి చదువుతున్న 13 ఏళ్ల బాలుడిని ఆగస్టు 8న స్కూల్ టీచర్ తీవ్రంగా కొట్టడంతో ఆగస్టు 17ని బహ్రైచ్ ఆసుపత్రిలో కన్నుమూసాడని తమకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. స్కూలు ఫీజు కట్టలేదని ఉపాధ్యాయుడు పిల్లవాడిని చితకబాదాడని కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. స్కూలు టీచర్ అనుపమ్ పాఠక్ పిల్లవాడిని ఫీజు తేలేదని విచక్షణారహితంగా కొట్టడంతో దెబ్బలకు తట్టుకోలేక టీచర్‌ను దయచూపమని కోరినప్పటికీ వీపు మీద తీవ్రంగా కొట్టాడని దాంతో పిల్లవాడు స్పృహతప్పి పడిపోయాడరన్నారు. స్పృహలోకి వచ్చిన పిల్లవాడిని స్కూలు ప్రిన్సిపల్ కూడా కొట్టాడని విషయాన్నంతా పిల్లవాడు కుటుంబ సభ్యులకు చెప్పాడన్నారు. పిల్లవాడి పరిస్థితి చూసిన కుటుంబసభ్యులు మెడికల్ కాలేజికి చెందిన బహ్రైచ్ ఆసుపత్రికి తరలించారని స్థానికులు చెప్పారు. తీవ్రగాయాలతో చావుబతుకుల మధ్య ఎనిమిది రోజులపాటు పోరాటం చేసిన బాలుడు చివరికి కన్నుమూసాడన్నారు. బాధిత బాలుడి సోదరుడు రాజేష్ విశ్వకర్మ మాట్లాడుతూ స్కూల్‌ఫీజు రూ.250 రూపాయలు ఆన్‌లైన్‌లో కట్టానని. కానీ స్కూలు టీచర్ అది చూసుకోకుండా తన సోదరుడిని కొట్టాడన్నారు. ఆయన కొట్టిన దెబ్బలకు ఒక చేయి విరిగిందని, శరీరంలోపలి భాగంలో రక్తస్రావం అయినందునే చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని బాధిత విద్యార్థి కుటుంబంతోపాటు స్థానికులు భింగసిర్సియా మార్గ్ వద్ద ఆందోళన చేపట్టారు.

# పవర్‌గ్రిడ్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా రవీంద్రకుమార్ త్యాగి

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** కేంద్ర పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా రవీంద్రకుమార్ త్యాగి బాధ్యతలు స్వీకరించారు. 32 ఏళ్లపాటు పవర్‌ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలో అనుభవం ఉనన త్యాగి 26 ఏళ్లపాటు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగంలోనే పనిచేసారు. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్‌లైన్ల విభాగాల్లో అనేక ప్రభుత్వరంగ సంస్థల్లోని విద్యుత్ విభాగాల్లోనే పనిచేసారు. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్లలోకూడా కీలక హోదాల్లో పనిచేసారు. పవర్‌గ్రిడ్‌లోకూడా అనేక హోదాల్లోపనిచేసారు. అసెట్‌మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్, టెలికామ్, లోడ్ డిస్పాచ్‌కమ్యూనికేషన్, ఎన్‌టామ్‌సి, భద్రత, డిఎంఎస్ విభాగాల్లో పనిచేసారు. అంతకుముందు ఆయన ఈశాన్యప్రాంతాల పవర్‌గ్రిడ్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గాపనిచేసారు. అసెట్‌మేనేజ్‌మెంట్, ప్రాజెక్టు అమలు, ఫైనాన్స్, కమర్షియల్, వివిధప్రాంతీయ హోదాల్లో పనిచేసారు. పంజాబ్ ఇంజనీరింగ్‌కళాశాలనుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరుగా పట్టా అందుకున్న తర్వాత ఐఐటి ఢిల్లీనుంచి ఎనర్జీ స్టడీస్‌లో ఎంటెక్‌పూర్తిచేసారు. అమెరికాలోని పెన్సిల్వేనియా కార్నెగీ మెల్లన్ వర్సిటీ స్కాలర్‌గా కూడా గుర్తింపుపొందారు. మొత్తం 50కిపైగా ఆయన సాంకేతిక పరిశోధన పత్రాలను జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో ప్రవేశపెట్టారు. ఇటీవలే ఆయనకు 2022 సంవత్సరానికిగాను ప్రతిష్టాత్మక 1906 అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్‌కు ఆయన అందించిన సేవలకు తార్కాణంగా టిసి122లో ఆయన అల్ట్రా హై వోల్టేజి ఆల్టర్నేటింగ్ కరెంట్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలపై పరిశోధనలునిర్వహించారు. అలాగే పారిస్ ప్రతిష్టాత్మక అవార్డు సిఐజిఆర్‌ని అందుకున్న అరుదైన వ్యక్తుల్లో త్యాగి కూడా ఉన్నారు. 2018 సంవత్సరంలో ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలు సాంకేతికప్రమాణాలు పెంపొందించే కమిటీలో సభ్యుడిగాకూడా పనిచేసారు.





## ఒక్కరోజులో కరోనా కేసులు 15,754, మృతులు 47 మంది
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,14,618

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 15,754కేసులు నమోదయ్యాయి. 47మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,14,618కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,85,535 మంది కోలుకోగా 1,01,830మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,253కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# విచారణ అవమానంతోనే రాజీనామా..

**కోల్‌కతా, ఆగస్టు19:** బికినీ ధరించి ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలు పెట్టిన కారణంగా ఓ మహిళా ప్రొఫెసర్ ఉద్యోగం కోల్పోయిన వార్త ఈ మధ్యకాలంలో వైరల్ అయింది. గత అక్టోబర్‌లో జరిగిన ఆ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో ప్రొఫెసర్‌గా వైదొలిగిన మహిళ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థ చేపట్టిన విచారణతో తానెంతో నలిగిపోయానంటూ వాపోయారు. గత అక్టోబర్‌లో విద్యాసంస్థ' కంగారు కోర్టు'లో నిర్వహించిన విచారణ నాకు విరక్తి, భయాన్ని పుట్టించాయి. అవమానంతో చితికిపోయా. నా ఇన్‌స్టాగ్రాం చిత్రాలను ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు. నేను ఇన్‌స్టా ఖాతాలో ఎంపిక చేసిన కొంత మందికి వాటిని షేర్ చేశాను. వాటిపై నన్ను గంటపాటు విచారించారు. బలవంతంగా రాజీనామా చేసేలా ఒత్తిడి చేశారు అంటూ ఆవేదన చెందారు. కోల్‌కతాలోని ప్రముఖ సెయింట్ జేవియర్స్ యూనివర్సిటీలో బిఎ ఇంగ్లీష్‌లో పట్టాపొందిన ఆమె తర్వాత ఎంఎ పూర్తి చేశారు. 2020లో యూరోపియన్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందారు. తర్వాత తాను చదివిన జేవియర్స్ యూనివర్సిటీలోనే గత ఆగస్టులోనే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం పొందారు. ఈ ఉద్యోగంతో కరోనా వేళ కోల్‌కతాలోని తన కుటుంబానికి దగ్గరగా ఉండేందుకు అవకాశం ఏర్పడిందని ఆమె సంతోషించారు. తనకు ఇష్టమైన పాఠ్యాంశాలు బోధించేందుకు వీలు పడటంతో ఆనందపడ్డారు కానీ అయితే చాలా త్వరగా ఈ ప్రయాణాన్ని దారుణంగా ముగించాల్సి వచ్చింది. అది ఇప్పటికీ కంపరమైన పీడ కలలాగే ఉంది. విచారణ సమయంలో వారు పేర్కొన్న ఫిర్యాదు నా వ్యక్తిత్వాన్ని తగ్గించి, నన్నొక చెడు మహిళగా చిత్రీకరించింది. విచారణ సమయంలో ప్యానెల్‌లో అయిదుగురు మహిళలు కూడా ఉన్నారు. అది నన్ను ఇంకా బాధించింది. ఈ వార్త వెలుగులోకి వచ్చిన తర్వాత నుంచి నా చుట్టూ కొన్ని వ్యాఖ్యలు వినిపించాయి. వారు తొలగించేవరకు వేచి చూడకుండా ఎందుకు రాజీనామా చేశావని కొందరు నన్ను ప్రశ్నించారు. నా స్థానంలో మీరు ఉండగలరా? నేను వారిని అడుగుతున్నాను. నేను రాజీనామా చేయకపోతే ఈ చిత్రాలు ఉంచినందుకు క్రిమినల్ కేసు పెడతామన్నారు. ఈ సమయంలో నేను, నా తండ్రి తీవ్ర ఒత్తిడికి గురయ్యాం. నేను ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది పడ్డాను. నెలల వ్యవధిలో రెండుసార్లు నా తండ్రి ఆసుపత్రిలో చేరినా ఏ సహాయం చేయలేకపోయాను. ప్రస్తుతం ఢిల్లీలో ఒక చేరినా, గత పది నెలలు నాకొక పీడకలలా మిగిలిపోయాయి. కానీ న్యాయం కోసం నేను పడే తపన అలాగే మిగిలుంది అంటూ తాను అనుభవిస్తోన్న వేదనను వివరించారు. సెయింట్ జేవియర్స్ యూనివర్సిటీకి చెందిన 18 యేళ్ల యువకుడు ఇన్‌స్టాలో తన ప్రొఫెసర్ బికినీలో ఉన్న ఫొటోలు చూడటం అతడి తండ్రి గమనించారు. దీనిపై విశ్వవిద్యాలయానికి ఫిర్యాదు చేశారు. ప్రొఫెసర్‌కు సంబంధించిన కొన్ని అసభ్యకరమైన రీతిలో ఉన్న ఫొటోలను నా కుమారుడు చూడటాన్ని గమనించాను. వాటిని చూసి నిర్ఘాంతపోయాను. ఒక అధ్యాపకురాలు లోదుస్తులు ధరించి సోషల్ మీడియాలో చిత్రాలను అప్‌లోడ్ చేయడం అవమానకరం. ఇలాంటి ఫొటోలో సామాజిక మాధ్యమాల్లో ఉంచి ఆమె తన విద్యార్థులకు ఏం బోధిస్తున్నారు. ఇది అసభ్యకరమైన చర్య అంటూ ఫిర్యాదు పేర్కొన్నారు. దీనిపై విశ్వవిద్యాలయం తీవ్రంగా స్పందించింది. దాంతో ఆమె ఉద్యోగం నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. యూనివర్సిటీ ప్రాంగణంలో డ్రెస్ కోడ్‌కు సంబంధించి తాను ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని, ఇన్‌స్టా ప్రొఫైల్ కూడా ప్రైవేట్ ఖాతాయేనన్నారు. దాన్ని ఎవరో హ్యాక్ చేశారేమోనని, అందుకే ఆ ఫొటోలు లీకయ్యాయంటూ అదే నెలలో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనవసరంగా తనను ఉద్యోగంలో నుంచి తొలగించారని, విద్యార్థి తండ్రి ఫిర్యాదు కాపీని ఇవ్వాలని కోరుతూ విశ్వవిద్యాలయానికి లీగల్ నోటీసు పంపారు. నోటీసుపై వర్సిటీ స్పందిస్తూ ఇది చెడు ప్రేరేపిత చర్యగా పేర్కొంది. యూనివర్సిటీకి కోలుకోలేని నష్టం కలిగించినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, రూ.99 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తిరిగి ఆమెకే వర్సిటీ నోటీసులు పంపింది. పెద్దపెద్ద విద్యాసంస్థలు ఉద్యోగుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం శోచనీయమని ఆ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించింది.





## రాజకీయాల్లోకి
# చలనచిత్ర నటి త్రిష!

**చెన్నై, ఆగస్టు 19:** దక్షిణాది భాషా చిత్రాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న నటి త్రిష తాజాగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్నారన్న వార్తలు తమిళనాడులో చక్కర్లు కొడుతున్నాయి. సహనటుడు విజయ్‌సేతుపతి సలహామేరకు రాజకీయాల్లోకి ప్రవేశించాలని త్రిష నిర్ణయించుకున్నట్లు తేలింది. ప్రస్తుతం మణిరత్నం తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పొన్నియన్ సెల్వన్‌లో నటిస్తున్న త్రిష పెద్దగా సినిమాల్లోకనిపించడంలేదు. ఈక్రమంలోనే సినీ రంగంలో మంచి గుర్తింపు సంపాదించుకుని తర్వాత రాజకీయాల్లో సత్తా చాటిన మాజీ సిఎం జయలలిత, బిజెపినేత ఖుష్బూల ప్రస్తావన తీసుకొచ్చిన విజయ్ మీరుకూడా రాజకీయాల్లోకి వెళ్లండని త్రిషకు సలహా ఇచ్చినట్లు సమాచారం. ఈ సలహామేరకు రాజకీయ తెరంగ్రేట్రంపై దృష్టిసారించిన త్రిష తాను కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే ఇష్టపడుతున్నట్లు ఆమె సన్నిహితులు చెపుతున్నారు. ప్రస్తుతం బిజెపిలో ఉన్న ఖుష్బూ తొలినాళ్లలో కాంగ్రెస్‌తోనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. అయితే ఆమధ్యే ఆమె కాంగ్రెస్‌కు రాజీనామాచేసి బిజెపిలో చేరారు. ఈ క్రమంలో తమిళనాడుకు సంబంధించి కాంగ్రెస్‌లో చేరితే మంచి అవకాశాలు చేజిక్కించుకోవచ్చనే అంచనాలతో త్రిష సాగుతున్నట్లు సమాచారం.

## మంత్రిపదవిలో చిక్కులు తెచ్చుకుంటున్న తేజ్‌ప్రతాప్

**పాట్నా, ఆగస్టు 19:** బీహార్ కొత్తమంత్రి ఆర్జేడి అధినేత మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్ యాదవ్ చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఆయన బావ శైలేష్‌కుమార్ అధికారిక సమావేశాల్లో పాల్గొనడం, తేజ్‌ప్రతాప్ పక్కనే కూర్చుని ఉండటం వంటివి ప్రజా బాహుళ్యంలోకి రావడంతో తేజ్‌ప్రతాప్ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. శైలేష్ లాలూ పెద్దకుమార్తె మీసాభారతి భర్త. మీసాభారతి రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు.
బీహార్ రాష్ట్ర పర్యావరణ నియంత్రణ మండలి సమావేశం నిర్వహిస్తున్న తేజ్‌ప్రతాప్ పక్కనే ఆయన బావ కూర్చుని అధికారులకు సూచనలివ్వడంపై భారీ ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. బిఎస్‌పిసిబి ఛైర్మన్ సీటుకు పక్కనే ఆయన కూర్చోవడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

# బీహార్‌లో నకిలీపోలీస్‌స్టేషన్
## నాటుతుపాకులతో నకిలీల దందా

**పాట్నా,ఆగస్టు 19:** బీహార్‌లో నకిలీపోలీస్‌స్టేషన్‌ను గుర్తించారు. నకిలీపోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి సహ అందరికీ నియామకాలుజరిగాయి. వారికి నాటు తుపాకులు ఇచ్చి రోడ్లపైకి పంపించాడు. బీహార్‌లో ఓ వ్యక్తి పాల్పడిన ఈ దారుణ ప్రహసనంతో నిజమైన పోలీసులుసైతంముక్కున వేలేసుకుంటున్నారు. చెకింగ్‌లపేరుతో వాహనదారులను భయపెట్టి వారు డబ్బులు గుంజుకునేవారు. ఈ నకిలీపోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే అసలు పోలీస్‌స్టేషన్ ఉన్నా గుర్తించలేకపోవడంగమనార్హం. అయితే నకిలీపోలీస్ కానిస్టేబుల్‌చేతిలో నాటుతుపాకి చూసిన అసలు పోలీసు ఆరాతీయడంతో ఎనిమిది నెలల తర్వాత మొత్తం భాగోతం బైటపడింది. పూర్తి వివరాల్లోకి వెళ్లితే బాంకా జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడు భోలా యాదవ్ పోలీస్ ఉద్యోగాలపేరుతో డబ్బులు వసూలుచేసాడు. అనంతరం గెస్ట్‌హౌస్‌లో నకిలీ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేసాడు. తనకు డబ్బులు వసూలుచేసినవారికి నకిలీ యూనిఫామ్‌లు ఇచ్చి పోలీసులుగా నియమించుకున్నాడు. నాటు తుపాకులు కూడా ఇచ్చాడు. వారుకూడా తాము నిజంగానే పోలీసులు అయిపోయినట్లుసంబరపడ్డారు. తనకు డబ్బులు వసూలుచేసిన అనిత, జాలీలకు కూడా ఉద్యోగులు ఇచ్చాడు. మరో ముగ్గురిని తన ముఠాలోకలుపుకుని వారికి డిఎస్‌సి, ఎస్‌హెచ్‌ఒ లాంటి హోదాలు ఇచ్చేసాడు.




## పురుషులకంటేమహిళలకే లైంగిక భాగస్వాములు ఎక్కువ!
## జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వేలో విస్తుపోయే నిజాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశంలోని స్త్రీపురుషుల లైంగిక భాగస్వామ్యాలకు సంబంధించి జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వేలో విస్తుపోయే అంశాలు వెలుగుచూసాయి. సర్వేలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో పురుషులకంటే మహిళలు సగటున ఎక్కువమంది లైంగిక భాగస్వాములను కలిగి ఉన్నారు. అదే సమయంలో జీవితభాగస్వామికాని వాళ్లతో సంబంధం ఉన్న పురుషులశాతం నాలుగు ఉంటే మహిళలకు 0.5శాతం మంది ఉన్నట్లు తేలింది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు, కేంద్రపాలితప్రనాంతాల్లోని 1.1లక్షలమంది మహిళలు లక్షమందిపురుషులపై సర్వేనిర్వహించింది. మహిళల్లో సగటు సెక్స్‌భాగస్వాముల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో రాజస్థాన్, హరియాణా, చండీఘర్, జమ్ముకాశ్మీర్, లడక్, మధ్యప్రదేశ్, అసోం, కేరళ, లక్షద్వీప్, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాలున్నాయి. అత్యధికంగా రాజస్థాన్‌లో పురుషులతో పోల్చితే 1.8 వారికి లైంగిక భాగస్వాములుంటే మహిళలకు 3.1 మందితో లైంగిక భాగస్వాములున్నట్లు తేలింది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఐదో విడత నివేదికను 2019:21 మధ్య దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 707 జిల్లాల్లో నిర్వహించారు. జాతీయ నివేదిక సామాజిక ఆర్థిక ఇతర నేపథ్య లక్షణాలద్వారా డేటాను కూడా అందిస్తుంది. విధాన రూపకల్పన, సమర్థవంతమైన కార్యక్రమాల అమలుకు ఉపకరిస్తుందని ఆరోగ్యశాఖచెపుతోంది. మేనెలలో విడుదలయిన నివేదికలో దేశంలో సంతానోత్పత్తి రేటు పడిపోయినట్లు వెల్లడి అయింది. సంతానోత్పత్తిరేటు 2.2నుంచి 2.0కి తగ్గినట్లు తెలిపింది.




# అమెరికా గ్రీన్‌కార్డుకోసం గోటబయ దరఖాస్తు

**కొలంబో, ఆగస్టు 19:** శ్రీలంక మాజీ అధ్యక్షుడు తనకు అమెరికా గ్రీన్ కార్డుకావాలని దరఖాస్తుచేసుకున్నారు. తన భార్య కుమారుడితోకలిసి అమెరికాకు తిరిగివచ్చేందుకువీలుగా ఆయన గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నట్లు తేలింది. రష్యా మాజీ శ్రీలంక రాయబారి ఉదయంగ వీరతుంగా ఇందుకు సంబంధించి ఈనెల 24 వతేదీ థాయిలాండ్‌లోనే ఉండాలన్న వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. నవంబరు వరకూ ఇక్కడే కొనసాగాలని ముందు ఆలోచించారు. ఆ తర్వాత తాజాగా తనకుమారుడు భార్యతోకలిసి అమెరికాలో నివసించేందుకే ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. రెండురోజులక్రితం ఆయన న్యాయవాదులను సంప్రదించిన తర్వాత ఈనెల తర్వాతనే శ్రీలంకకు తిరిగి రావాలని నిర్ణయించుకున్నట్లు కూడా తెలిసింది. అమెరికాలో రాజపక్ష న్యాయవాదులు ఇప్పటికే ఆయనకు అమెరికా గ్రీన్‌కార్డు రప్పించేందుకు అవసరమైన కసరత్తులు ముమ్మరంచేసారని తేలింది. ఎందుకంటే ఆయన భార్య ఇయోమ రాజపక్ష అమెరికా పౌరసత్వం ఉండటంతో రాజపక్షకు గ్రీన్‌కార్డు తీసుకునే యోగ్యత ఉందని తేల్చిచెప్పారు. అలాగే కొలంబోలోని ఆయన న్యాయవాదులుకూడా అదనపు డాక్యుమెంట్లుఅందచేయాల్సి ఉంటుంది. బ్యాంకాక్‌కు చేరుకున్న వెంటనే థాయి పోలీసులు రాజపక్షను భద్రత రీత్యా నివసిస్తున్న గదులకే పరిమితం కావాలనిసూచించారు. శ్రీలంకకు వచ్చినతర్వాత ఆయనకు మాజీ అధ్యక్షుడి హోదాలో ఒక ప్రభుత్వ అతిథిగృహం నిబంధనల మేరకు భద్రత కల్పించాలని కూడా నిర్ణయించింది. ఇందుకు సంబంధించి కేబినెట్‌లో చర్చించాల్సి ఉందని కొందరు ఎంపిలు తెలిపారు. నెలరోజులపాటు సింగపూర్‌లో గడిపిన రాజపక్ష ఆగస్టు 11వ తేదీ బ్యాంకాక్‌కు చేరుకున్నారు. మాల్దీవులు, సింగపూర్ తర్వాత థాయిలాండ్‌లాంటి ఆగ్నేయాసియా దేశంలో శ్రీలంక మాజీ అధ్యక్షుడు ఆశ్రయం తీసుకున్నారు.



# బాలి సదస్సుకు జిన్‌పింగ్, పుతిన్!

**మాస్కో, ఆగస్టు 19:** ఇండోనేషియా రాజధాని బాలీలో నవంబర్‌లో జరగనున్న జీ-20 సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కానున్నారు. ఈ విషయాన్ని ఇండోనేషియా అధ్యక్షుడు జొకో విడొడొ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ జిన్ పింగ్ వస్తున్నారు. అధ్యక్షుడు పుతిన్ కూడా వస్తున్నారు అని చెప్పారు. ఈ ఇద్దరూ జీ-20కి హాజరుకానున్నట్లు చెప్పడానికి తొలి ధృవీకరణ ఇదే. ఉక్రెయిన్‌పై యుద్ధం మొదలుపెట్టిన తర్వాత రష్యా అధ్యక్షుడు హాజరుకానున్న తొలి అంతర్జాతీయ సదస్సు ఇది. ఇక కొవిడ్ వ్యాప్తి మొదలైన తర్వాత 2020 నుంచి షీజిన్‌పింగన దేశం దాటడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు కూడా పాల్గొనే అవకాశం ఉండడంతో దీనికి ప్రాధాన్యం నెలకొంది. ఇటీవల కాలంలో చైనా, అమెరికా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.



యాదాద్రి శ్రీస్వామి వారి దర్శనం అనంతరం తిరువీధుల్లో దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు

## సిఎం కెసిఆర్‌కు అంతా శుభమే జరగాలి

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అద్భుత ఆలయాన్ని నిర్మించిన సిఎం కెసిఆర్ అన్నీ శుభాలే కలగాలని దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తెలిపారు. శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈసందర్భంగా ఆయన ప్రధానాలయంలోని శ్రీస్వామి అమ్మవార్లకు మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన పూజలు చేశారు. ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహ చార్యులు, ఇతర అర్చక బృందం వేద ఆశీర్వచనం పలికారు. శ్రీస్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అన్నీ శుభాలే జరగాలని, అద్భుతంగా ఆలయ నిర్మాణం చేశారన్నారు. తాను కొత్తగా సినిమా రూపొందించేముందు అదేవిధంగా సినిమా విడుదల సమయంలో స్వామి వారిని దర్శించుకుంటానని తెలిపారు. పూర్తివినోద భరితమైన వాంటెడ్ పండుగాడు అనే సినిమా విడుదలైన సందర్భంగా స్వామి వారి దర్శనం, ఆశీర్వాదం చేసుకున్నట్లు రాఘవేంద్రరావు తెలిపారు.

## రేపిస్టులను వేగంగా అరెస్టు చేసి జైలుకు పంపిన ప్రభుత్వం

చట్ట ప్రకారం శిక్షించే వరకు పోరాడుతుంది: ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** నగరంలోని జుబ్లీహిల్స్ రోడ్ నెంబరు.36 లోని అమ్నీషియా పబ్‌కు వచ్చిన బాలికపై కొందరు మైనర్లు అత్యాచార ఘటనలో నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపించింది తెలంగాణ ప్రభుత్వం అని మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వెర్ ట్రోలర్స్‌కు మంత్రి ట్విట్టర్ వేదికగా సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన అత్యాచార ఘటనపై ఏం చేసిందని ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రేపిస్టులను వేగంగా అరెస్టుచేసి జైలుకు పంపింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. 45 రోజుల తరువాత హైకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసిందని, ఈ రేపిస్టులను చట్ట ప్రకారం శిక్షించే వరకు పోరాటం చేస్తామన్నారు. జువైనల్ జస్టిస్ యాక్ట్, ఐపిసి, సిఆర్‌పిసిలోని లొసుగుల ఫలితంగా రేపిస్టులు బెయిల్ పొందారని, అందుకే ఈ చట్టాలను సవరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఏ రేపిస్టుకు బెయిల్ రాకుండా, దోషిగా తేల్చినప్పుడే మరణించే వరకు జైలులో ఉండాలన్నారు. అదే నిజమైన జీవిత ఖైదుగా కెటిఆర్ అభివర్ణించారు. ఆగస్టు 15వ తేదీన గుజరాత్‌లో 11 మంది రేపిస్టులను విడుదల చేసిన అంశంపై స్పందించారు. ఇది దేశ అంతరాత్మకు ఓ మాయని మచ్చ అన్నారు. బానో రేప్ కేసులో రేపిస్టులను పూల మాలలు వేసి, యుద్ద వీరుల్లా, క్రీడ ఫైట్లలో సన్మానించడం శోచనీయమన్నారు. బిల్కిస్ బానోకు ఇవాళ ఏం జరిగిందో, రేపు మనలో ఒకరికి ఇలాంటి ఘటన జరిగే అవకాశాలు ఉన్నట్లు మంత్రి మరో ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు. దేశ ప్రజలు ఈ అంశంపై మేల్కొవాలని పిలుపునిచ్చారు.

## రేపు జిహెచ్‌ఎంసి పార్కుల్లో సంగీత విభావరి

పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర వజ్రోత్సవ వాలలో భాగంగా ఈనెల 21న 75 జిహెచ్‌ఎంసి పార్కుల్లో 75 మంది సంగీత విద్వాంసులతో సంగీత విభావరి-మార్నింగ్ రాగస్ ప్రభాత గీతాలాపన కార్యక్రమం ఉంటుందని పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈ ప్రభాత గీతాలాపన విభావరి ప్రదర్శన ఉంటుందన్నారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్న ఈ సంగీత విభావరి- మార్నింగ్ రాగాస్‌ను ఆస్వాదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ప్రవేశరుసుము లేదన్నారు. ఉచితంగా మార్నింగ్ రాగాస్‌ను ఆస్వాదించాలన్నారు.

## 25 లేదా 26న టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 1 నుంచి 10 వరకు జరిగిన టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ఈ నెల 25 లేదా 26న వెల్లడించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ ముగియడంతో.. మూల్యాంకనం అనంతరం ప్రక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు. 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 55,662 మది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ పరీక్షలకు ముందు రోజు ప్రకటించారు. టెన్త్ విద్యార్థుల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను నిర్వహించారు. పరీక్షలు సాఫీగా సాగగా.. మూల్యాంకనం తదుపరి పనులను త్వరగా ముగించి ఈ నెల 25 లేదా 26న ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి తక్కువ మంది దరఖాస్తు చేసుకోవడం.. వారిలోనూ కొందరు హాజరు కాకపోవడంతో మూల్యాంకనం ప్రక్రియను త్వరగా ముగించారు. దీంతో ఈ నెల 25 లేదా 26న ఫలితాలను విడుదల చేయనున్నారు.



ఆందోళన చేపట్టిన గోల్ఫ్ కోర్సు భూనిర్వాసిత రైతులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 19, ప్రభాతవార్త:** నగరంలోని ఖరీదైన ప్రాంతంలో ఉన్న గోల్ఫ్‌కోర్సు కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులు మరోసారి ఉద్యమానికి సిద్ధమ య్యారు. తాజాగా గోల్ఫ్‌కోర్సు ఎమ్మార్ ప్రాపర్టీస్ వివాదంపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్(ఎన్‌సిఎల్‌టి) కోర్టు ఉత్తర్వులు విడుదల చేయడంతో రైతులు మరోసారి తమకు న్యాయం చేయాలంటూ ముందుకు వచ్చారు. శుక్రవారం నానక్‌రాంగూడలో సమావేశమైన రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్తామని, లేనిపక్షంలో భారీ ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు

# ఎల్‌బి స్టేడియంలో వజ్రోత్సవాల ముగింపు ఏర్పాట్ల పరిశీలన

● ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** భారత స్వతంత్ర వజ్రోత్స వాల ముగింపు వేడుక లను నిర్వహించే ఎల్‌బి స్టేడియంలో ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈనెల 22వ తేదిన మధ్యాహ్నం 3గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ ముగింపు ఉత్స వాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని సిఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పాల్గొనేందుకు వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మరో వేదికలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ముగింపు వేడుకల్లో శంకర్‌మహదేవన్, శివమణి లాంటి ప్రముఖుల సంగీత విభావరి ఉంటుందన్నారు. దాదాపు 25వేల మందికిపైగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో అదనపు డిజి జితేందర్, జిఎడి కార్యదర్శి శేషాద్రి, పంచాయతీరాజ్ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, అదనపు పోలీసు కమిషనర్ చౌహాన్, ట్రాఫిక్ డిసిపి రంగనాథ్, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ చీఫ్ గణపతి రెడ్డి, టిఎస్‌ఐఐసి ఎండి నర్సింహారెడ్డి, సమాచార శాఖ డైరక్టర్ రాజమౌళిలు పాల్గొన్నారు.

**శిశువిహార్‌లో పండ్లు, స్వీట్లు పంపిణీ చేసిన సిఎస్**

భారత స్వతంత్ర వజ్రోతవాలలో భాగంగా శుక్రవారం ఉదయం అమీర్‌పేట సమీపంలో శిశు విహార్‌లోని పిల్లలకు పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. ఈనెల 8వ తేది నుంచి 22వ తేది వరకు నిర్వహిస్తున్న వజ్రోత్స వాలలో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పండ్లు, స్వీట్లు పంపిణీ చేపడుతున్నామన్నారు. అనాథ శరణాలయాలు, ఆసుపత్రులలో ఉండే వారికి పండ్లు, స్వీట్లు పంచడం ద్వారా వారిలో ఒక మానసిక స్థైర్యాన్ని కలుగ చేయడంతో పాటు వారిలో స్వతంత్ర పాత్ర స్ఫూర్తిని కలిగిచేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా శిశు విహార్‌లో ఉన్న వృద్ధాశ్రమానికి వెళ్లి వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. శిశు విహార్‌లో ఉంటున్న అవిభక్త కవలలు, వీణా, వాణిలను కలిసి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, బాల బాలికలు ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, పాడిన పాటలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి దివ్యా దేవరాజన్ పాల్గొన్నారు.



అధికారులతో చర్చలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్

# మునుగోడు ఉపఎన్నికల్లో కుటుంబపాలనకు చరమగీతం పాడాలి

● రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**బీబీనగర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికలతో రాష్ట్రంలో కుటుంబ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని రాజ్యసభ సభ్యుడు, బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ, ఒబిసి సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి నివాస గృహంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వ కుంట్ల కుటుంబం కోసమే కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నట్లు అయిందని ఆవేధన వ్యక్తం చేశారు. రాజకీయ అండదండలతో తప్పించుకునే అవినీతి పరులకు ఎవ్వరూ మద్దతు ఇవ్వకూడదన్నారు. అవినీతి కుటుంబ పార్టీలు రాజ్యాంగబద్ద సంస్థలకు రాజకీయాలను ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వండర్ కాదు బ్లండర్ అని ఆయన విమర్శించారు. కేసిఆర్ కాళేశ్వర్‌రావు కాదు కాజేశ్వర్ రావు అని ఎద్దేవ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు బూడిదలో పోసిన పన్నీరు అయ్యిందని దాని ఆదాయం తెచ్చే ప్రాజెక్టులా అధికార పార్టీ మార్చుకుందని ఆరోపించారు. కేసిఆర్ చేసిన పాపాలు బరించలేక గోదావరి తల్లి కాళేశ్వరాన్ని ముంచి అవినీతిని బహిర్గతం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంలో వేల కోట్లు దుర్వినియోగం చేసిన కేసిఆర్‌కు కాళేశ్వర్‌రావు అని కాకుండా కాజేశ్వరావు అని పేరు పెట్టాలని చురుకులంటించారు. టిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే అని ఆరోపించారు. 12 మంది ఎమ్మెల్యేలు టిఆర్‌ఎస్‌లోకి పోయినా స్పందించని కాంగ్రెస్ నైజాన్ని గ్రహించే రాజ్‌గోపాల్‌రెడ్డి బిజెపిలో చేరుతున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం మారుతుందని లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు.



గూడూరు నారాయణరెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

# పవర్ బకాయిలు చెల్లించినా నిషేధం సరికాదు

ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్ఛేంజీ బకాయిల కింద 1,360 కోట్ల రూపాయలను చెల్లించినా విద్యుత్ కొనుగోలు చేయకుండా నిషేధం విధించడం సరికాదని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలా చేయడం బాధాకరమన్నారు. బకాయిలు ఉన్నాయనే కారణంగా పవర్ ఎక్స్ఛేంజీలో కరెంట్ కొనుగోలు చేయడాని నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంపై శుక్రవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఒక నప్రకటన విడుదల చేశారు. విద్యుత్ కొనుగోలు చేయకుండా నిషేధం విధించం వల్ల శుక్రవారం 20 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను పవర్ ఎక్స్ఛేంజ్ నుండి కొనుగోలు చేయలేక పోయామని వెల్లడించారు. విద్యుత్ కొనుగోలు బకాయిలు కట్టినా ఎందుకు ఇలా చేశారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే విద్యుత్ కొనుగోలు జరపకుండా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జెన్‌కో, డిస్కంలకు పవర్ పర్చేస్ విషయంలో ఒప్పందం ఉంటుందని, దీంతో అమ్ముకోవచ్చని తెలిపారు. ప్రజలకు, వినియోగదారులకు సాధ్యమైనంత వరకూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్‌ను సరఫరా చేయాలని సీఎం సూచించినట్లు వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంటును సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వర్షాలు బాగా పడడంతో జల విద్యుత్‌ను పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడించారు. థర్మల్, హైడల్, సోలార్ పవర్ చాలా బాగా ఉత్పత్తి చేస్తున్నామని, ఈ నేపథ్యంలో శుక్రవారం 12214 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా ఎక్కడా కూడా సరఫరాకు అంతరాయం రాకుండా చేయగలిగామని తెలిపారు.

# మునుగోడు బాధ్యతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించాలి

● డిమాండ్ చేస్తున్న సీనియర్లు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మునుగోడు అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తప్పేలా లేదు. అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో మళ్లీ నేతలు మధ్య దూరం పెరిగింది. ఇప్పటికే తమకు తామే అంటూ పలువురు నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు అధిష్టానం మాత్ర సర్వే నిర్వహించి గెలిచే అకాశాలు ఉన్నవారికి ఇస్తామంటున్నారు.

ఇప్పటికే మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థితని నేనే నంటూ మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె స్రవంతి అంటున్నారు. మరోవైపు తమకు అవకాశాలు ఉన్నాయని కైలాష్‌నేత, చల్లా కృష్ణారెడ్డి, పల్లె రవి అంటున్నారు. మునుగోడు అభ్యర్థులను నలుగురు అభ్యర్థితులను పరిగణలోకి తీసుకుంటారా? లేదంటే కొత్త నేతలకు అవకాశం ఇస్తారా అన్నది ప్రస్తుతం సంగ్దితత పరిస్థితులు కనిపిస్తున్నారు. సర్వేలో ఎవరికైతే విజయావ కాశాలు ఉంటాయో, వారికే టికెట్ ఇవ్వాలని టిపిసిసి నిర్ణయించింది. ఇదిలా ఉంటే మునుగోడు లో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబానికి మంచి పట్టు ఉండడంతోపాటు సొంతూరు సైతం అదే కావడంతో అభ్యర్థి ఎంపిక బాధ్యతను కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించాలని సీనియ ర్‌లు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఆ పార్టీ సీనియర్ నేత వి.హెచ్ బహిరంగంగా వెల్లడించారు.

# మూడేళ్ల నుంచి పత్తాలేని నేతలు రాళ్లు వేస్తున్నారు!

ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్లపై ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో కొందరు నేతలు పనిచేస్తూ మాట్లాడితే బాగుటుందన్నారు. మూడు సంవత్సరాలుగా ఎక్కడా కనిపించని నేతలు రాళ్లు వేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి షీల్డ్ కవర్ పిసిసి ప్రసిడెంట్ కాదన్నారు. మెజారిటీ అభిప్రాయం మేరకు పిసిసి అయ్యారన్నారు. పిసిసి మీద రాళ్లు వేస్తే పార్టీకి నష్టం అన్నారు. సమస్యలు ఉంటే అంతర్గతంగా మాట్లాడుకోవాలన్నారు. శనివారం నిర్వహించే పాదయాత్రలో వెంకటరెడ్డి పాల్గొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆహ్వానాలు పంపించడానికి ఇది ఎవరి ఇంట్లో పెళ్లి కాదని, అందరికి గాంధీభవన్ నుంచి ఫోన్‌లు వస్తున్నాయన్నారు. తమకు కూడా గాంధీభవన్ నుంచే ఫోన్లు వచ్చాయన్నారు. పెళ్లి పని చేస్తున్నామని అన్నారు. సొంత తమ్ముడుకావడంతో వెంకటరెడ్డి కొంత ఇబ్బంది ఉండవచ్చునన్నారు. మునుగోడులో తాము ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తి చేస్తామని సీతక్క తెలిపారు.

# మళ్లీ ఉద్యమానికి గోల్ఫ్‌కోర్సు భూనిర్వాసితులు

● రైతులకు భూములు తిరిగి ఇవ్వాలని డిమాండ్

మాట్లాడుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ఎన్‌సిఎల్‌టిలో టిఎస్‌ఐఐసికి అనుకూలంగా గతనెల 25వ తేదీన తీర్పు వచ్చిందని, ఎమ్మార్ ప్రాపర్టీస్ అస్థుల లావాదేవీల మీద నిషేదం విధించిన ఎన్‌సిఎల్‌టి కోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నష్టపరిహారం చెల్లించాలంటూ పేర్కొందన్నారు. ఎమ్మార్‌తో కుదుర్చుకున్న ఒప్పదంగాన్ని రద్దు చేయాలని టిఎస్‌ఐఐసి వాధించగా, దీనిపై నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించిందన్నారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ షల్ కంపెనీల కారణంగా భూముల కేటాయింపులో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని ఎన్‌సిఎల్‌టి కోర్టు అభిప్రాయపడిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి ప్రభుత్వం దాదాపు 84 మంది రైతుల వద్ద నుంచి స్వాధీనం చేసుకొని ఎమ్మఆర్ ప్రాపర్టీస్‌కు కేటాయించిందన్నారు. పొలం మీద పంటలను సైతం కోసుకునే అవకాశం ఇవ్వకుండా బలవంతంగా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. 2002లో నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం రైతులు కోర్టుల్లో పోరాడుతుండగానే 2008లో బలవంతంగా భూములను స్వాధీనం చేసుకొని ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు అప్పగించిందని తెలిపారు. రైతుల పట్టా భూములను బలవంతంగా ఆక్రమించుకున్న నాటి ప్రభుత్వం, ఎమ్మార్ ప్రాపర్టీస్‌లు ఒక్క రూపాయి సైతం నష్టపరిహారం చెల్లించలేదని వాపోయారు. ఎంతోమంది రైతులు కోర్టుల చుట్టూ తిరిగి అప్పులపాలయ్యారని, కొందరు రైతులు కోర్టుల చుట్టు తిరిగేందుకు జీవితాలను త్యాగం చేశారన్నారు. కోర్టుకు హాజరు కావడం కోసం ఢిల్లీకి వెళ్లి అక్కడే కన్నుమూసిన రైతులు ఉన్నారని వాపోయారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం వచ్చిన వెంటనే రైతుల భూములు తిరిగి వారికే అప్పగిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత గత 8ఏళ్లలో ఒక్కసారి సైతం రైతులకు అపాయింట్‌మెంటు ఆవ్వలేదని వాపోయారు. నాడు హీరో క్రిష్ణ, విజయనిర్మల భూములను ఏ విధంగా ఢీనోటిపై చేశారో అదే విధంగా రైతుల భూములను సైతం ఢీనోటిఫై చేసి తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద తీసుకున్న భూమి ఇప్పటికీ ఖాళీగానే ఉందని, తమ భూములు తమకు అప్పగించాలని లేదా ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత రైతులకు న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో భారీ ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

# మున్సిపాలిటీల్లో ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు

కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలోని సబ్ సెంటర్లలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) పోస్టుల భర్తీకి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్టు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఎంబీబీఎస్, బీఏఎంఎస్ పూర్తి చేసిన వారు మాత్రమే ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులకు అర్హులని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. రెండు కోర్సుల్లో ఎంబీబీఎస్‌కు ప్రాధాన్యత ఉంటుంది. స్టాఫ్‌నర్స్ పోస్టు కోసం బీఎస్సీ నర్సింగ్ కోర్సును 2020 తరువాత పూర్తిచేసిన వారు.. బీఎస్సీ నర్సింగ్(జీఎన్ఎం) కోర్సును 2020 కంటే ముందు పూర్తిచేసి.. 6 నెలల పాటు కమ్యూనిటీ హెల్త్ బ్రిడ్జి కోర్సు(సీపీసీహెచ్)ను పూర్తిచేసిన వారు అర్హులుగా పేర్కొన్నారు. డాక్టర్లకు రూ. 40,000, స్టాఫ్‌నర్స్‌కు రూ. 29,000 గౌరవ వేతనం ఇవ్వనున్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# పసి పిల్లలు తాగే పాలపైనా జిఎస్‌టి వేసిన కేంద్రం!

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇచ్చిన ఏ ఒక్క హామి నెరవేర్చలేదని, పసి పిల్లలు తాగే పాలమీద జిఎస్‌టి వేస్తున్నారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండి పడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శనివారం రాజీవ్‌జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తామన్నారు. అన్ని మతాల వారు సమిష్టిగా ఉండాలని రాజీవ్‌గాంధీ సద్భావన కార్యక్రమం నిర్వహించారన్నారు. కొన్ని మతతత్వ పార్టీలు ఇప్పుడు వచ్చాయన్నారు. మరో వైపు క్రీడా రంగంలో రాణిస్తున్న వారికి ఉత్సాహం పెరగాల న్నారు. 17 సంవత్సరాల నుంచి ప్రతినెల రూ.1000 పారితోషికం ఇస్తున్నానన్నారు. మోడి రెండు కోట్ల ఉద్యోగాలు ఎవరికి ఇవ్వలేదన్నారు. మోడి ఇచ్చిన హామి ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. పసి పిల్లలు తాగే పాలన మీద జిఎస్‌టి వేస్తున్నారన్నారు. రాజీవ్‌గాంధీ చెప్పకుండానే ఉద్యోగాలు ఇచ్చారని, ఆయన గొప్పతనాన్ని ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్లాలన్నారు. గుజరాత్‌లో ఊచకోత కోసి చంపిన వాళ్లను జైలు నుంచి విడుదల చేయడం బాధ కలుగుతుందన్నారు. రేపులు, మర్డర్లు చేసిన వారిని విడుదల చేయడం ఏమిటన్నారు. శవయాత్రలో భగవద్గీత పాటలు పెడితే టైర్లు కోస్తామంటూ నోటికి వచ్చినట్లు మాటలు మాట్లాడుతున్నారన్నారు. బిజెపి నేతల భాష అసహ్యం వేస్తుంది. బిజెపి కూడా ఎట్లపడితే అట్లానే మాట్లాడుతున్నారు. బిజెపికి హైప్ తెస్తున్నారు, బిజెపి ఏం చేయలేదన్నారు. చేసిందల్లా కాంగ్రెస్ పార్టీ అన్నారు.

# విద్యావలంటీర్లకు బకాయిపడిన మూడు నెలల వేతనం ఇవ్వండి

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు మూడు నెలలు కావస్తున్న వేలాది పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ఆ వేలాది పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేనందున విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుందని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి అన్నారు.



శుక్రవారం టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు జి.హర్షవర్ధన్‌తో కలిసి శివసేనారెడ్డి ఇంటర్మీడియట్ కమిషనర్ ఉమర్ జలీల్‌కు వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయులను నియమిం చలేని పరిస్థితుల్లో ఉన్న నేపత్యంలో గతంలో మాదిరిగా పనిచేసిన 9500 మంది విద్యావాలంటీర్లను రెన్యువల్ చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో గతంలో విద్యావాలంటీర్లకు వారు పనిచేసిన కాలానికి 2019-2020 విద్యా సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల వేతనాలు రూ.5,38,19,877 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# రంగాపూర్‌లో చిరుత కలకలం

బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

**నందిగామ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం రంగాపూర్‌లో చిరుత పులి సంచారం కలకలం రేపింది. అరణ్యం విడిచి జనవాసాల్లోకి రావడంతో ఎప్పుడు ఏనిమిషానా ఏమీ జరుగుతుందోనని జనం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయాందోళనవణతో వణుకుతూ బిక్కుబిక్కుంటున్నారు. ఈ సంఘటపై ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సల్వేంద్రిగూడ గ్రామానికి చెందిన నాగుల శేఖర్ గురువారం అర్ధరాత్రి సుమారు 12.00 గంటల ప్రాంతంలో తన ప్యాసింజర్‌తోఆటో స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో మల్లయ్య చెరువు కల్వర్టుపై చిరుతపులి పడుకుని ఉందన్నారు. పులి ఉండటాన్ని గమనించి భయంతో వెంటనేఅద్దాలు వేసుకుని వాహనాన్ని వెనకకు తీసుకున్నాడు. వాహనపు లైట్ల వెలుతురును పసిగట్టిన చిరుతపులి కల్వర్టుపై నుంచి దూకి వ్యవసాయ పంట పొలాల్లోకి వెళ్లిపోయిందని శేఖర్ తెలిపాడు. ఈ సంఘటనపై రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్‌గౌడ్ శుక్రవారం ఉదయం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామయ్యకు, ఆలమనల్లు ఫారెస్ట్ అధికారి అజీజ్‌కు సమా చారం అందించారు. అనంతరం ఫారెస్ట్ అధికారి అజీజ్‌తోపాటు శంషాబాద్ డిఆర్ఐ విజయ్‌కుమార్, నందిగామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ పోలీసు బృందంతో కలిసి పులి కనిపించిన ప్రదేశాన్ని పరిశీలించి ఆనవాళ్లకోసం గాలించారు. ఏదిఏమైనా పులి సంచారంతో రంగాపూర్, సల్వేంద్రిగూడ గ్రామాల ప్రజలు రైతులు అనుక్షణం భయం నీడన బతుకుతున్నారు.

# విద్యుత్ సంస్థలపై కేంద్రం పెత్తనం ఏమిటి?



చండూరులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

- ఆ నిర్ణయం ముమ్మాటికీ దేశ ద్రోహపూరిత చర్య
- రాజకీయ ప్రేరేపిత చర్యలతో రాష్ట్రాలను నిర్వీర్యంచేసే కుట్ర
- తెలంగాణ నుంచి రూపాయి కూడా బాకీ లేదు
- కేంద్రంపై మంత్రి జగదీష్‌రెడ్డి ఆగ్రహం

**నల్లగొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** విద్యుత్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం ఏమిటని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. విద్యుత్ రంగం ఉమ్మడి జాబితాలోనిదని అయితే విద్యుత్ సంస్థలపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం రాష్ట్ర ప్రభుత్వాలకేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ కొనుగోళ్లు, అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడంపై మంత్రి జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు పురపాలక సంఘం పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే అది ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ కొనుగోలు, అమ్మకాలపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కోర్టు నుండి స్పష్టమైన ఆదేశాలు పొందిందని, అయినా కోర్టు తీర్పును ఉల్లంఘించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేందుకు బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని ఈ తరహా కుట్రలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. తద్వారా తెలంగాణ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన, దళిత గిరిజనులకు అందించే సబ్సిడీలు ఎత్తి వేయాలి అన్నదే బిజెపి ఎజెండా అని ఆయన విమర్శించారు. జాతీయస్థాయిలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మంచి పేరు రావడం ఇష్టం లేకనే రాజకీయ ప్రేరేపిత నిర్ణయం తీసుకుందన్నారు. యావత్ భారతదేశంలో 24గంటల విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతి గడించిందునే కేంద్ర ప్రభుత్వం ఈ తరహా ఆటంకాలు కల్పిస్తుందన్నారు. మోడీ సొంత రాష్ట్రంలోనూ ఈ తరహా సరఫరా లేక పోవడంతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో కరెంట్ కోతలు ఉండడంతో విసిగిపోయిన ప్రజలు ఎక్కడ తిరుగుబాటు చేస్తారన్న మీ మాంసతోటే ఇటువంటి దుశ్చర్యలకు కేంద్రం పాల్పడుతొందన్నారు.

పైగా ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికత తోటి అన్ని రంగాలకు 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు మళ్లిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత చర్యతో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉందని, అది అక్కడితో ఆగకుండా దేశాభివృద్ధికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దేశ ద్రోహపూరితమైన నిర్ణయం తీసుకున్న బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై న్యాయం పరంగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## బిల్కిస్ బానో దోషుల విడుదల వ్యవహారంలో జోక్యం చేసుకోండి

### సిజెఐ ఎన్వీ రమణకు ఎమ్మెల్సీ కవిత లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** బిల్కిస్ బానో అత్యాచార కేసులో 11 మంది దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసిన వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. 2002 నాటి బిల్కిస్ బానో అత్యాచారం కేసులో 11 మంది దోషులను విడుదల చేసిన విషయంలో బాధాతప్త హృదయంతో ఆమె శుక్రవారంనాడు సిజెఐకి లేఖ రాశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రూపొందించిన 1992 విధానం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సవరించిన విధానం ప్రకారం వారిని రిమిషన్‌కి అనర్హులుగా ప్రకటించవచ్చు. రేప్ వంటి నేరాలు మన సామాజిక స్పృహను కదిలిస్తాయి. శిక్ష పడిన రేపిస్టులు స్వతంత్ర్య దినోత్సవం నాడు బయటికి రావడంతో ప్రతీ పౌరుడికు వెన్నులో వణుకు పుడుతోందని పేర్కొన్నారు. ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేసిందని,సిబిఐ ప్రత్యేక కోర్టు వారికి శిక్ష విధించిందని గుర్తు చేశారు. సిబిఐ దర్యాప్తు చేసిన కేసుల్లో దోషుల శిక్షను తగ్గించడం లేదా విడుదల చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, అలాంటి కేసుల్లో కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సిఆర్పీసీ సెక్షన్ 435(1)(ఏ) చెబుతుందని ప్రస్తావించారు. ఈ కేసులో 11 మంది దోషుల విడుదలకు కేంద్ర ప్రభుత్వంతో గుజరాత్ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందో లేదో స్పష్టత లేదని తెలిపారు. క్రిమినల్ అప్పీల్ నెంబర్ 490-491/2011 కేసులో 2012 నవంబరు 20న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 1992 నాటి విధానం స్థానంలో 2014లో సవరించిన రిమిషన్ విధానం వచ్చిందని, ప్రభుత్వాలు రిమిషన్ అధికారాలను ఏకపక్షంగా ఉపయోగించరాదని,స్వాభావిక ప్రక్రియ,వాస్తవిక దృష్టితో రిమిషన్ అధికారాలను ఉపయోగించాలని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసిందని పేర్కొన్నారు. 11 మంది దోషులను విడుదల చేస్తూ తీసుకున్న నిర్ణయంలో తగిన ప్రక్రియ,వాస్తవిక దృష్టిని పరిగణలోకి తీసుకున్నారో లేదో స్పష్టత లేదని తెలిపారు. ఈ క్రూరమైన నేరం జరిగినప్పుడు బిల్కిస్ బానో వయసు 21 సంవత్సరాలు కాగా, ఆమె ఐదు నెలల గర్భిణీ, రేపిస్టులు బయటకు రావడాన్ని,పూలదండలు వేసి స్వాగతం చెప్పడాన్ని చూసి బానో మనసు ముక్కలయ్యి ఉంటుందని, ఇప్పటికైనా ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని దోషుల విడుదల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చర్చలు చేపట్టి చట్టాలపై విశ్వాసాన్ని,మానవత్వాన్ని కాపాడాలని సుప్రీంకోర్టుకు అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.

## ఈ యేడాది బిఆర్క్‌లో 830 సీట్లు భర్తీ

### అడ్మిషన్స్ కమిటీ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్కిటెక్చర్ కోర్సులో ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో 830 సీట్లు భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన అడ్మిషన్ల కమిటీ మొదటి సమావేశం శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలిలో జరిగిందని అర్కిటెక్చర్ అడ్మిషన్స్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ వి ఫణిశ్రీ తెలిపారు. రాష్ట్రంలోని ఆర్కిటెక్చర్ కోర్సుకు సంబంధించిన సీట్లను జవహార్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ(జేఎన్ఏఎఫ్ఏయూ) భర్తీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది అర్కిటెక్చర్ కోర్సులకు సంబంధించి ఒక యూనివర్సిటీ కాలేజీతోపాటు 11 యూనివర్సిటీ అనుబంధ కాలేజీల్లో కలిపి 830 సీట్లను భర్తీ చేయనున్నట్టు కన్వీనర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన అడ్మిషన్ నోటిఫికేషన్‌ను ఈ నెల 23న జారీ చేయనున్నట్టు ప్రకటించారు.

## మళ్లీ ప్రత్యక్షమైన 'సాలు దొర - సెలవు దొర' బోర్డు

### ఈసారి ఫొటో లేకుండా కల్వకుంట్ల పేరుతో..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద సాలు దొర... సెలవు దొర డిజిటల్ బోర్డు మళ్లీ ప్రత్యక్షమైంది. ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని సూచిస్తూ... బిజెపి గతంలో కౌంట్‌డౌన్ బోర్డు ఏర్పాటు చేసింది. ఈ డిజిటల్ బోర్డుపై రాజకీయ దుమారం రేగింది. జిహెచ్ఎంసీ సైతం బోర్డు ఏర్పాటుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో బిజెపి నేతలు కార్యాలయం వద్ద బోర్డును తొలగించారు. రెండు నెలల విరామం అనంతరం మళ్లీ సాలు దొర... సెలవు దొర బోర్డును ఏర్పాటు చేశారు. ఈసారి సిఎం కెసిఆర్ బొమ్మ లేకుండా కల్వకుంట్ల కౌంట్‌డౌన్ పేరుతో బోర్డు ఏర్పాటు చేశారు. రాజకీయ పదజాలంతోనే తాము బోర్డు ఏర్పాటు చేశామని, ఎక్కడా పరుష పదజాలం వాడలేదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కెసిఆర్ బొమ్మను తొలగించాలని కార్యకర్తలు కోరారని, వారి కోరిక మేరకు కెసిఆర్ బొమ్మ తొలగించి... మళ్లీ బోర్డును ఏర్పాటు చేశామని ఆయన స్పష్టం చేశారు.

## పిఎం కిసాన్‌కు కెవైసి గడువు 31 వరకూ పెంపు

**హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం ఆర్థిక సహాయం చేసేందుకు దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన నిధి పథకానికి సంబంధించిన కేవైసీ పూర్తి చేయాల్సిన గడువును కేంద్రం పొడిగించింది. జూలై నెలాఖరుతో కేవైసీ చేయాల్సిన గడువు ముగియడంతో ఇంకా కొంత మంది రైతులు ఈ ప్రక్రియను పూర్తి చేయ లేదు. దీంతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ రైతులకు మరోమారు ఈ అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 31వ తేదీ వరకూ కేవైసీ పూర్తి చేయాల్సిన గడువును పొడిగించింది. ఈ నెలాఖరులోగా రైతులు ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉంటుంది. లేకపోయినట్లయితే పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు సంబంధిత లబ్దిదారులైన రైతుల ఖాతాల్లో జమ కావలని వ్యవసాయ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కాగా ఈ పథకం కింద ఏడాదికి 6 వేల రూపాయలను రైతులకు పంపిణీ చేస్తోంది. ఒక్కో విడతగా 2 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయాన్ని మూడు పర్యాయాలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తోంది. ఈ విధంగా ఇప్పటి వరకూ 11 విడతలుగా పీఎం కిసాన్ సాయాన్ని అందించింది. ఈ కేవైసీ పూర్తి చేయకపోతే అటువంటి వారికి త్వరలో ఇచ్చే 12వ విడత సొమ్మును నిలిపివేయనున్నట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది.

## ఎనిమిదేళ్లలో అద్భుత ప్రగతి సాధించిన తెలంగాణ

- వ్యవసాయం, ఐటీ, పారిశ్రామిక రంగాలు వేగంగా అభివృద్ధి
- పెట్టుబడుల సాధనే లక్ష్యంగా మంత్రి కెటిఆర్ ప్రెజెంటేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** ఎనిమిదేండ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించిందని ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం రెట్టింపు అయిందని చెప్పారు. 2014లో తెలంగాణ జిఎస్‌డీపి రూ.5.6 లక్షల కోట్లుగా ఉండేదని, 2022 నాటికి అది రూ.11.55 లక్షల కోట్లకు చేరిందన్నారు. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న టీ-హబ్ 2.0లో జరిగిన డిప్లొమాటిక్ ఔట్‌రిచ్ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. తెలంగాణకు భారీగా పెట్టుబడులను రప్పించడమే లక్ష్యంగా ఆయన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి 50 దేశాలకు చెందిన రాయబారులు, డిప్లమాట్స్, కాన్సుల్ జనరల్స్, హైకమిషనర్లు,ట్రేడ్ కమిషనర్లు హాజరయ్యారు. తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలు, పెట్టుబడి దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలపై కెటిఆర్ సవివరమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక పాలసీలతో పాటు వివిధ రంగాల్లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. ప్రపంచంలోని అత్యంత ప్రముఖమైన పలు కంపెనీలకు గత ఎనిమిదేండ్లుగా తెలంగాణ గమ్యస్థానంగా మారడం, ఆయా కంపెనీలు విజయవంతంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న తీరును మంత్రి కెటిఆర్ వివరించారు. స్నేహపూర్వకమైన వాతావరణం, పారదర్శకమైన ప్రభుత్వ పాలసీతో పాటు దేశంలోనే అత్యుత్తమ ఈకో సిస్టం తెలంగాణ సొంతమని కెటిఆర్ చెప్పారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవారంగాల్లో గత ఎనిమిదేండ్లుగా నమోదైన ప్రగతితో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ భారీగా వృద్ధి చెందిందని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ విప్లవాత్మక విధానాలు, ప్రోత్సాహకాలతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,లైఫ్ సైన్సెస్,ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లోని ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీలు తెలంగాణని తమ గమ్యస్థానంగా ఎంచుకున్న విషయాన్ని మంత్రి కెటిఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం 'త్రీఐ' మంత్రతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కెటిఆర్ అన్నారు. దేశంలో యంగెస్ట్ రాష్ట్రమైన తెలంగాణ... అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజలో ఉందనా న్నరు. వ్యవసాయం రంగం,ఐటీ,పారిశ్రామిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. 20లక్షల ఎకరాల్లో ఆయిల్ పాం సాగవుతున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల,సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందన్నారు. ఫార్మస్యూ టికల్ హబ్, బయోసైన్స్ హబ్‌గా ఉందని చెప్పారు. ఏరోస్పేస్ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించిందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ఉపయోగించే హెలికాప్టర్ విడిభాగాలు ఇక్కడే తయారవుతాయని వెల్లడించారు. 15 వందలకు పైగా మల్టీనేషన్ కంపెనీలు హైదరాబాద్‌లో కొలువుదీరాయని మంత్రి కెటిఆర్ చెప్పారు. గూగుల్, ఆమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా లాంటి కంపెనీలు ఆమెరికా తర్వాత తమ సెకండ్ బ్రాంచిని హైదరాబాద్‌లో ప్రారంభించారని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ నంబర్ వన్‌లో ఉండాలంటే ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌క్లూజీవ్‌నెస్ అనే మూడు సూత్రాలు పాటించాలన్నారు.



శుక్రవారం టి హబ్‌లో నిర్వహించిన డిప్లొమాటిక్ ఔట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ దేశాల రాయబారులు, దౌత్యవేత్తలు, కాన్సుల్ జనరల్స్‌తో సంభాషిస్తున్న మంత్రి కెటిఆర్

### వర్చువల్ మస్కట్,చాట్‌బోట్‌ను ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

తెలంగాణ పెట్టుబడుల సలహాదారు పేరుతో రూపొందించిన వర్చువల్ మస్కట్,చాట్‌బోట్‌ను మంత్రి కెటిఆర్ ఆవిష్కరించారు. మంత్రి కెటిఆర్ ప్రజంటేషన్ తర్వాత పలు దేశాలకు చెందిన ప్రతినిధులు వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఆ తర్వాత దౌత్యవేత్తలు, దౌత్యాధికారులు టీ-హబ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న వివిధ స్టార్టప్ ప్రతినిదులతో సంభాషించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన వీ-హబ్,టీ వర్క్స్,టిఎస్ఐసీ,టాస్క్ సంస్థల లక్ష్యాలు, పనితీరును దౌత్యవేత్తలు ప్రశంసించారు.

## ఓడిఎఫ్ ప్లస్ గ్రామాల్లో దేశంలోనే టాప్ లేపిన తెలంగాణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** పారిశ్రామికంగానే కాకుండా,తలసరి ఆదాయం,పన్నుల రాబడి,జీడీపి తదితర అంశాల్లో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తెలంగాణ తాజాగా మరో కీలకమైన అంశంలో టాప్ లేపింది. బహిరంగ మల విసర్జన రహిత(ఓడీఎఫ్ ప్లస్)లో తెలంగాణ దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఉత్తమ ఫలితాలు సాధించి అగ్ర స్థానంలో నిలిచింది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఓడీఎఫ్ ర్యాంకుల్లో 99.98శాతంతో ఈ జాబితాలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో మొత్తం 12,769 గ్రామాలు ఉండగా, వాటిలో 12,766 గ్రామాలు ఓడిఎఫ్ గ్రామాలుగా గుర్తింపు సంపాదించాయి. ఓడిఎఫ్‌లేని గ్రామాలుగా తెలంగాణలో కేవలం మూడంటే మూడు గ్రామాలు మాత్రమే మిగిలాయి. మొత్తంగా ఓడిఎఫ్ సాధనంలో తెలంగాణ రాష్ట్రం 99.98శాతం ఫలితాలను రాబట్టినట్లయింది.

## రైతులకు రూ.100 కోట్ల ఇన్సెంటివ్ బకాయి పడిన డెయిరీలు

**హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో పాడి రైతులు ప్రభుత్వం ప్రకటిం చిన ఇన్సెంటివ్ బకాయిల విడుదలకై ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 కోట్ల రూపాయల మేర డెయిరీలకు పాలు పోసే రైతులకు ఇన్సెంటివ్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. పాల ఉత్పత్తికి ప్రోత్సహం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం లీటరుకు 4 రూపాయల చొప్పున ఇన్సెంటివ్ ఇస్తోంది. తద్వారా అధికంగా పాలను సేకరించవచ్చని భావించిన ప్రభుత్వం ఈ ఇన్సెంటివ్‌ను ప్రకటించింది. అయితే 2020 సంవత్సరం, ఏప్రిల్ నెల నుండి పాల రైతులకు ఇన్సెంటివ్ ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టింది. ఈ విధంగా అప్పటి నుండి ఇప్పటి వరకూ 100 కోట్ల రూపాయల మేర ఇన్సెంటివ్ బకాయిలను రైతులకు చెల్లించాల్సి ఉంది. ఇందులో ప్రధానంగా విజయ డెయిరీ పరిధిలోని పాల రైతులకు సుమారు 80 కోట్ల రూపాయలు వరకూ ఉండగా, కరీంగనర్, ముల్కనూర్ డెయిరీల్లో 20 కోట్ల రూపాయల ఇన్సెంటివ్ బాకాయిలు పాడి రైతులకు చెల్లించాల్సి ఉంది. దీంతో పాడి రైతుల తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

పాడి పశువులకు దాణా ఖర్చు రోజురోజుకూ పెరుగుతుండగా, దాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు తలకుమించిన భారంగా తయారైంది. దీనికి తగినట్లుగా ప్రభుత్వం కూడా పాల ఇన్సెంటివ్ బకాయిలు చెల్లించక పోవడంతో పశువులు రైతలకు భారంగా తయారయ్యాయి.

## కనువిందు చేస్తున్న నర్సరీ మేళా

**హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన అచల భారత ఉద్యాన, వ్యవసాయ ప్రదర్శన (నర్సరీ మేళా) సందర్శకులను కనువిందు చేస్తోంది. ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకూ ఈ నర్సరీ మేళా జరుగనుంది. బెంగుళూరు, హర్యానా, ఢిల్లీ, పూణే, కోల్‌కత్తా, కడియం, రాజమండ్రి తదితర ప్రాంతాల నుండి పలు కంపెనీలు, నర్సరీలకు చెందిన సంస్థలు, అంకుర కేంద్రాలు ఈ మేళాలో 150 వరకూ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ స్టాళ్లలో అరుదైన మొక్కలు, విత్తనాలు, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధింది అందుబాటులో ఉంచారు.

## రాష్ట్రంలో వేగంగా తగ్గిపోతున్న అటవీ విస్తీర్ణం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం ఏటా రూ.వేల కోట్లు ఖర్చు చేస్తుంటే మరోవైపు కలప స్మగ్లర్లు, మైనింగ్ కారణంగా అటవీ విస్తీర్ణం తగ్గిపోతున్నది. ముఖ్యంగా గోదావరీ, ప్రాణహిత నదీ తీర పరివాహక ప్రాంత జిల్లాలైన వరంగల్, ములుగు, భూపాలపల్లి, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలలో ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది. దీంతో దశాబ్దాల క్రితం నాటి అడవులు అక్రమార్కుల స్వార్థంతో క్షీణించిపోతున్నాయి. అరణ్యాల మధ్యలో మంచెలపైనే మకాం వేసి కనిపించిన చెట్టునల్లా నరికేస్తున్నారు. అటవీ శాఖ అధికారుల గణాంకాల ప్రకారం... రాష్ట్రంలోని భౌగోళిక విస్తీర్ణంలో అటవీ ప్రాంతం 24 శాతం ఉండగా, వరంగల్ జిల్లాలోని నాలుగు మండలాల పరిధిలో 4800 ఎకరాల్లో విస్తరించిన ధర్మసాగర్ అడవులపై కన్నేసిన మైనింగ్ మాఫియా కారణంగా నేలవేము, నేల ఉసిరి వంటి ఔషధ మొక్కలతో పాటు టేకు చెట్లున్న గుట్టల్లో ఇనుప ఖనిజం, గ్రానైట్ కోసం వాటిని వేళ్లతో సహా పెకిలించి వేస్తున్నారు.

అలాగే, మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న భూపాలపల్లి జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతం సైతం కలప స్మగ్లర్ల కారణంగా క్రమంగా కుంచించుకు పోతున్నది. ఇక ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 15 వేల ఎకరాలకు పైగా అటవీ భూమి మాయమైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. అధికారులు, నేతల సహకారంతో ఇక్కడి కలపను టేకు ఫర్నీచర్‌గా మార్చి స్మగ్లర్లు పట్టణాలు, నగరాలకు తరలిస్తున్నారు.

> గోదావరి నదీతీర జిల్లాల్లో కలప స్మగ్లింగ్ కోసం అడవుల నరికివేత
>
> టేకు ఫర్నీచర్‌గా మార్చి నగరాలు, పట్టణాలకు తరలింపు

కాగా, కలప స్మగ్లర్లు లారీలు, జీపులు, ట్రాక్టర్ల వంటి వాహనాలను కలప అక్రమ రవాణాకు తరలిస్తున్నారు. అధికారుల లెక్కల ప్రకారం గత మూడేళ్లలోనే 4289 వాహనాలు అక్రమ కలపను తరలిస్తూ పట్టుబడ్డాయి.

వాటికి సంబంధించి 23,772 కేసుల్లో అక్రమంగా కలప తరలిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. కాగా, కలప స్మగ్లర్లు మంచెలు నిర్మించి మరీ అడవులను నరికివేస్తున్నట్లు గతంలో వెలుగు చూసిన కొన్ని సంఘటనలు రుజువు చేస్తున్నాయి. నిర్మల్ జిల్లాలోని మహారాష్ట్ర సరిహద్దు మండలాల్లో కలప స్మగ్లర్లు గోదావరిఖని మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా కలపను తరలిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు.



## రాష్ట్రవ్యాప్తంగా వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

### ఇస్కాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రమంతటా శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు శుక్రవారం ఉదయం నుంచే భారీ సంఖ్యలో తరలి రావడంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు ప్రధాన నగరాలైన వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్‌లో దేవాలయాలను విద్యుద్దీపాలు, రంగు రంగుల పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. కాగా, ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీకృష్ణ దేవాలయాలలో కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీకృష్ణుని స్తుతిస్తూ కీర్తనలు, భజనలు ఆలపించారు. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన వెన్నను నైవేద్యంగా సమర్పించి భక్తులకు ప్రసాదంగా అందజేశారు. చాలా దేవాలయాలలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు గోపికాకృష్ణుల వేషధారణతో అలంకరించి చూపరులను ఆకట్టుకున్నారు. కాగా, మెదక్‌లోని పలు దేవాలయాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, సీఎంవో కార్యదర్శి స్మితా సభర్వాల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రీట్వీట్లు చేసిందని సౌదీలో మహిళకు 34 యేళ్ల జైలు!



**దుబాయి, ఆగస్టు 19:** సౌదీ అరేబియాలో నేరాలకు శిక్షలు ఎంత తీవ్రంగా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. చిన్న తప్పుకు కూడా పెద్ద శిక్షలు అమలుచేస్తూ నేరాలను కట్టడిచేస్తోంది సౌదీ అరేబియా ప్రభుత్వం. తాజాగా ఓ మహిళకు విధించిన శిక్ష గురించి తెలిసిన ప్రపంచం నివ్వెరపోయింది. వదంతులను ట్వీట్‌చేశారన్న అభియోగాలపై అక్కడి కోర్టు ఆమెకు ఏకంగా 34 సంవత్సరాల జైలుశిక్ష విధించింది. బాధితురాలిపేరు సల్మా అల్ షెబాజ్. అక్కడిమైనార్టీ వర్గమైన షియా ముస్లిం వర్గానికి చెందిన ఆమెకు ఇద్దరుపిల్లలున్నారు. బ్రిటన్‌లోని లీడ్స్ విశ్వవిద్యాలయంలో రీసెర్చి స్కాలర్‌గా ఉన్న సల్మా గత ఏడాది జనవరిలో సెలవులకు సౌదీ వచ్చారు. దేశంలో ఆమె అడుగుపెట్టగానే పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. సౌదీలోని అసమ్మతినేతల ట్వీట్లను ఆమె రీట్విట్‌చేసిన అభియోగాలపై అరెస్టుచేసారు. ఈకేసులో విచారణజరిపిన న్యాయస్థానం సల్మాకు ముందు ఆరేళ్ల జైలుశిక్ష విధించింది. ఆ తీర్పును సల్మాపైకోర్టులో సవాల్‌చేసారు. అయితే అక్కడామెకు మరింత ఎక్కువశిక్ష వేసారు. పైకోర్టు ఆమెకు ఏకంగా 34 ఏళ్ల జైలుశిక్షను ఖరారుచేస్తూ ఆదేశాలు జారీచేసింది.

## విద్యుదుత్పత్తి, రూల్ కర్వ్స్, వరద జలాలపై 23న కెఆర్ఎంబి కమిటీలు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాల విడుదలతో పాటు జల విద్యుత్ ఉత్పత్తి,రూల్ కర్వ్స్,వరద జలాల అంశాలపై చర్చకు...కెఆర్ఎంబీ కమిటీలు ఈనెల 23న సమావేశం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ,ఏపీ అధికారులకు బోర్డు సమాచారమిచ్చింది. 2022-23 నీటి సంవత్సరంలో సాగు,తాగునీటి అవసరాల కోసం... నీటి విడుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం కానుంది. కృష్ణాబోర్డు సభ్యకార్యదర్శితో పాటు... రెండు రాష్ట్రాల ఎన్సీలు.. త్రిసభ్య కమిటీ సమావేశంలో పాల్గొంటారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అవసరాలకు అనుగుణంగా నీటి విడుదలపై సమావేశంలో చర్చించి... ఓ నిర్ణయం తీసుకుంటారు. జల విద్యుదుత్పత్తి, ప్రాజెక్టుల రూల్‌కర్వ్స్‌తో పాటు వరద నీటి వినియోగం, సంబంధిత అంశాలపై చర్చకు... కెఆర్ఎంబీ,జలాశయాల పర్యవేక్షక కమిటీ అదే రోజు సమావేశం కానుంది. మూడు అంశాలపై సిఫార్సులకు సంబంధించి రూపొందించిన నివేదికపై ఆర్ఎంసీ సమావేశంలో చర్చిస్తారు.

## ఇంటర్ పూర్తయిన విద్యార్థుల సర్టిఫికెట్లను వెంటనే ఇచ్చేయాలి

### నిలిపేసే కాలేజీలపై కఠిన చర్యలు తప్పవు

### ఇంటర్ బోర్డు కార్యదర్శి, సయ్యద్ ఉమర్ జలీల్

**హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు తమ కాలేజీల్లో ఇంటర్ కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లను వెంటనే ఇచ్చేయాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ ఆదేశించారు. ఏ కారణం చేత కూడా ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు సంబంధించిన ఏ ఒక్క సర్టిఫికెట్ కూడా కాలేజీలో ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారులు(డీఐఈవో) తమ పరిధి లోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో తనిఖీలు చేసి ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు కాలేజీల్లో ఉండకుండా చూడాలన్నారు. ఫీజు పెండింగ్‌లో ఉన్నదన్న కారణంతో ఇంటర్ పూర్తయిన విద్యార్థికి హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్‌లోని ఒక కార్పొరేట్ కాలేజీ యాజమాన్యం సర్టిఫికెట్లను నిలుపుదల చేయడంతో శుక్రవారం కాలేజీలో విద్యార్థిసంఘం నేత పెట్రోల్ పోసుకొని అంటించుకొని.. ప్రిన్సిపాల్‌ను కూడా పట్టుకోవడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి జలీల్ పై ఉత్తర్వులు జారీ చేశారు. ఏ కాలేజీ కూడా ఏ కారణం చేత కూడా ఇంటర్ పూర్తయిన విద్యార్థికి సంబంధించిన ఏ ఒక్క సర్టిఫికెట్‌ను కూడా నిలుపుదల చేయరాదని ఉత్తర్వులో స్పష్టం చేశారు. అలా నిలుపుదల చేసిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తప్పవని జలీల్ హెచ్చరించారు.

## కష్టజీవి దివంగత గుత్తా మునిరత్నం

### సుప్రీంకోర్టు సిజె జస్టిస్ ఎన్‌వి రమణ

**తిరుపతి,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** కష్టజీవి, సామాజిక కార్యకర్త రాష్ట్రీయ సేవాసమితి వ్యవస్థాపకుడు దివంగత గుత్తా మునిరత్నంనాయుడు అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ పేర్కొన్నారు. ఆయన స్థాపించిన రాస్‌సంస్థ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించి అంకితం చేయాలని అన్నారు. గ్రామీణ ప్రజలు, వ్యవసాయంపై రైతులకు రాస్ అండగా ఉండాలని, పట్టణ పేదల సమస్యలకు పరిష్కారం చూపాలని ,విభిన్న ప్రతిభావంతులకు తోడుగా ఉండాలని రాస్ సంస్థ స్థాపించారన్నారు. ఎన్‌జి రంగా, వినోబాబావేవే, రాజగోపాలనాయుడు వంటి స్వాతంత్ర్యసమరయోధుల ఆశీర్వాదంతో రాస్‌సంస్థ ఉన్నత స్థితిలో దాదాపు 21 కార్యక్రమాలను ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల్లో వేలామందికి మార్గదర్శిగా నిలిచి సేవలందించిందని కొనియాడారు.

# పొన్నియన్ సెల్వన్ తీయటం గర్వంగా ఉంది: మణిరత్నం

ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహిస్తున్న ప్రెస్టీజీయస్ సినిమా పొన్నియన్ సెల్వన్ లైకా ప్రొడక్షన్స్, మెడ్రాస్ టాకీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రెండు భాగాలుగా విడుదల కానుంది.. పొన్నియన్‌సెల్వన్, పిఎస్1న ప్రపంచ వ్యాప ంగా సెప్టెంబర్ 30న విడుదల చేయ టానికి సన్నాహాలు చేస్తున్నారు.. తమిళ, హిందీ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఈసిని మాను ఏకకాలంలో విడుదల చేయనున్నారు.. విక్రమ్, జయంరవి, కార్తీ, ఐశ్వర్య రాయ్ బచ్చన్, త్రిష, ఐశ్వర్య లక్ష్మీశరత్‌కుమార్, విక్రమ్ ప్రభు, శోబిత దూళిపాళ్ల ,జయరామ్, ప్రభు తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రంనుంచి చోళ చోళ అనే పాటను విడుదల చేశారు..ఈ కార్యక్రమం లోతనికెళ్ల భరణి, ప్రకాష్ రాజ్, చియాన్ విక్రమ్, కార్తీ నాజర్, దిల్‌రాజు, సుహాసిని తదితరులు మాట్లాడారు. మణిరత్నం మాట్లాడుతూ, చిరంజీవి గారికి థాంక్స్ చెప్పాలన్నారు.. కానీ అది ఎందుకు అనేది చెప్పను అన్నారు. తర్వాత మీకే తెలుస్తోందన్నారు. రాజమౌళి గారికి థాంక్స్ చెప్పాలన్నారు. ఆయన వల్లే ఇలాటి చిత్రాలు తీయగలమనే ధైర్యం వచ్చిది. రెండు పార్టులుగా ఇలాంటి చిత్రాలు తీసి మెప్పించవచ్చని నిరూపించారు. అందుకే ఆయనకు థాంక్స్ అన్నారు. నాబిడ్డలాంటి ఈచిత్రం ఇక



దిల్‌రాజుగారిదే అన్నారు. ఆయనే తెలుగులో ఈసినిమాను చూసుకోవాలి అన్నారు. తనికెళ్ల భరణిగారికి థాంక్స్ అన్నారు. ఈసినిమాను తీయటం మాకు ఎంతో గర్వంగాఉందన్నారు. ఈచిత్రాన్నిఅందరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

# బర్త్‌డేకి మెగా కార్నివాల్




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగాఉన్నారు.. ఆగస్టు 21న ఆయన నటిస్తున్న తాజామూవీల్లో ఒకటైన గాడ్ ఫాదర్ నుంచి ఫస్ట్‌లుక్ టీజర్ రిలీజ్ కానుండగా, మరుసరి రోజు ఆగస్టు 22న మెగాస్టార్ బర్త్‌డేసందర్భంగా ఇతర సినిమాల నుంచి కూడ సర్‌ప్రైజింగ్ అప్‌డేట్స్ రానున్నట్టు తెలిసింది.. అయితే ఆయన బర్త్‌డే సందర్భంగా ఆరోజున హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో మెగా ఫ్యాన్స్‌కోసం మెగా కార్నివాల్‌పేరుతో ఒక ప్రత్యేక ఈవెంట్‌ను ప్లాన్‌చేశారు.దీని గురించి మెగాబ్రదర్ నాగబాబు , ఈవిధంగా ఒక హీరో అభిమా నుల కోసం కార్నివాల్ చేయటం తొలిసారి అన్నారు.తమ ఫ్యామిలీ హీరోలతో పలు ఇతర సినిమా ప్రము ఖులు,నటులు ఈ ఈవెంట్‌కు హాజరవుతారని అన్నారు.ఈ బర్త్‌డే నాడు మెగా ఫ్యాన్స్‌కుఫుల్ ఐ ఫీస్ట్ లభించనున్నట్టు తెలిసింది.

# బాలయ్య 108 రిలీజ్ డేట్ ఫిక్స్?



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ తాజాగా తన107వ సినిమాను గోపీచంద్ మలినేనితో కలిసి చేస్తున్న సంగతి తెలిసిందే.. దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి కూడ.. కాగా ఈచిత్రం సీమ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇక దీని తర్వాత అయితే పూర్తిగా దీనికిన డిఫరెంట్‌గా దర్శకుడు అనిల్‌కుమార్ రావిపూడితో బాలయ్య తన 108వ చిత్రాన్నిచేయ బోతున్నారు. మరి ఇది కూడ రీసెట్‌గానే అనౌన్స్ కాగా దీనికి సూపర్ స్పందన వచ్చింది.. అయితే ఈసినిమా పై ఇపుడు ఇంట్రెస్టింగ్ టాక్ బయటకు వచ్చింది.దీని ప్రకారం అయితే ఆల్‌రెడీ మేకర్స్ రిలీజ్ డేట్స్‌ను లాక్ చేశారని తెలుస్తోంది..ఈచిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లోనే ఈసినిమా రిలీజ్ ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఏప్రిల్ 7న అయితే బాగుంటుందని ఫిక్స్ అయినట్టు సమాచారం.. అధికారిక సమాచారం రావాల్సి ఉంది.


# 'డార్లింగ్స్' సెన్సేషన్ క్రియేట్



బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్ ప్రధాన పాత్రలోనటించిన 'డార్లింగ్స్' సెన్సే షన్ క్రియేట్ చేస్తోంది. సమాజంలోని సున్ని తమైన సమన్యను ప్రదర్శిం చినందుకు విమర్శలకు ప్రశం సలుసైతం అందుకుంది.. ఆలి యా, విజయ్ వర్మ, షెఫాలీ షాలు నటించారు. ఇపుడు ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమి ంగ్ అయిన వరుసగా రెండువారాల పాటు గ్లోబల్ టాప్10 నాన్ ఇంగ్లీష్ చిత్రాల్లో ట్రెండ్‌ను క్రియేట్ చేఉసింది. నెట్‌ఫ్లిక్స్‌లో అత్యధికంగా వీక్షించిన ఆంగ్లేతర భారతీయ చిత్రంగా కూడ పేరొందింది.. జస్మీత్ కె. రీన్ దర్శకత్వం వహించారు.

# కృష్ణాష్టమి సర్‌ప్రైజ్


తాజాగా లవ్‌యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీగా సీతారామం.. సక్సెస్ అందుకుంది... వైజయంతీ మూవీస్ బ్యానర్‌లో హనురాఘవపూడి దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కింది.. ఈమూవీ లో దుల్కర్ సల్మాన్, మృణా ల్ ఠాకూర్ హీరోహీరోయిన్లుగా నటించారు. రష్మిక మందన్నా ముఖ్య పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.. ఫస్ట్‌డే ఫస్ట్‌షో నుంచి సూపర్ హిట్ టాక్‌ను సొంతం




చేసుకున్న సీతారామం తెలుగుతోపాటు విడుదలైన అన్ని భాషల్లోకూడ మంచి స్పందన రాబట్టు కుంటోంది.. ఈమేరకు యూనిట్ ఆనందం వ్యక్తంచేస్తూ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఈ మూవీలోని ఒక ప్రత్యేకమైన సాంగ్‌ను యూట్యూబ్‌లో విడుదలచేసింది.. సినిమాలో ఒక సన్నివేశంలో వచ్చే తరలి తరలి అనే పల్లవితో సాగిన ఈసాంగ్ ఫుల్ వీడియోను తాజాగా విడుదల చేశారు.

# రాబోయే చిత్రంలో ప్రత్యేకతలు

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తాజాగా విక్రమ్ వేధా రీమేక్‌లో నటిస్తున్నారు.. ఇందులో మరో హీరో సైఫ్ ఆలీఖాన్ కూడ నటిస్తున్నారు. సెప్టెంబర్ చివరలో ఈచిత్రం విడుదల కానుంది.. దీని తర్వాత దీపిక పడుకొనేతో ఫైటర్ మూవీ చేయబోతున్నారు. కాగా హృతిక్ తాజాగా ప్రీ



ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఫైటర్ సైనిక వీరత్వాన్నితెలిపే మూవీగా రూపొందుతోంది. ఈ రెండు సినిమాల తర్వాత ప్రెస్టీజియస్ ప్రాజెక్టు'క్రిష్-4' చేయబోతున్నారు ఆయన.. దాదాపు18 ఏళ్ల క్రితం విడుదలైన కోయి మిల్ గయా మూవీ అప్పట్లోపెద్ద విజయం సాధించింది.. ఆతర్వాత దానికి సీక్వెల్‌గా వచ్చి క్రిష్, మరోక సీక్వెల్ క్రిష్3 కూడ ఘన విజయం అందుకున్నాయి.. అయితే దానికి సీక్వెల్‌గా క్రిష్4 మూవీకోసం ఆయన ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ అందరూ ఎప్పటి నుంచో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. నిజానికి ఇటీవల ఈ మూవీ కోసం తానుకూడ ఎదురుచూస్తున్నట్టు హృతిక్ తెలిపారు.. దీనికి ప్రారంభం నటీనటులు సాంకేతిక నిపుణులు పలు వివరాలను ఇంకా వెల్లడించాల్సి ఉంది..అయితే విషయం ఏంటంటే ఈమూవీకి సంబంధించి అనేక ప్రత్యేకతలున్నాయని ప్రస్తుతం బాలీవుడ్‌లో ట్రెండ్ అవుతున్నబజ్ ప్రకారం తెలుస్తోంది.. ఈ మూవీ అంతరిక్ష నేపథ్యంలోసాగే టైం ట్రావెల్‌స్టోరీ అని, లానే క్రిష్ తండ్రి రోహిత్ మెహ్రాని టైం ట్రావెల్‌తో వెనక ఇక్క తీసుకురావటం అనే కథాంశంతో ఆసక్తికరంగా ఈ మూవీసాగనుందని తెలిసింది. మొత్తంగా సైన్స్‌ఫిక్షన డ్రామా మూవీగా సాగేసూపర్ హీరో మూవీ అయిన క్రిష్ 4 తప్పకుండా అందరి అంచనాలను మించి ఉండేలా దర్శకుడు రాకేష్ రోషన్ ఇప్పటి నుంచే స్క్రిప్టు విషయంలోపక్కగా జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిసింది.




# ఇండియన్2 షూట్ ప్లాన్‌లో మార్పు

క్రియేటివ్ జీనిఎస్ శంకర్ షణ్ముగం టాలీవుడ్ మెగాపవర్ స్టార్‌రామ్ చరణ్‌తోఒసినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. తెలుగు పరిశ్రమలోషూట్‌లు ఆగిపోయినందుకు దర్శకుడు ఈ సెప్టెంబర్ నుంచి కమల్‌హాసన్ ఇండియన్ 2తో తన దీర్ఘకాల ప్రాజెక్టును తిరిగి ప్రారంభింస్తారని తెలిసిందే. తాజాగా హాట్ టాపిక్ నడుస్తోది.. ఆగస్టు 24న భారతీయుడు 2 షూట్‌ను ప్రారంబించేందుకు శంకర్ ప్లాన్ చేస్తున్నారు. ఒక చిన్న షెడ్యూల్ జరగనుంది.. ఇందులో ప్రధాన ఆర్టిస్టులు పాల్గొన్నారు. ఇండియన్2ను లైకా ప్రొడక్షన్స్‌నిర్మిస్తోంది.. కాగా ఇప్పటికే 70శాతం షూటింగ్ కంప్లీట్ అయ్యింది. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గానటిస్తోంది... కాగా సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్‌సింగ్‌కూడ ఈప్రాజెక్టులో ఉన్నారు. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# కృష్ణమ్మ నుంచి మెలోడీ సాంగ్

ప్రముఖ దర్శకుడు హరీశ్‌శంకర్ చేతులమీదుగా సత్యదేవ్ తాజా చిత్రం కృష్ణమ్మ నుంచి మెలోడీ సాంగ్ ఏమవుతుందో మనో.పాటను విడుదల చేశారు..ఈ లిరికల్ సాంగ్ ఇపుడు అందరినీ ఆకట్టుకుంటోంది.. వైవిధ్యమైన పాత్రలుసినిమాలు చేస్తూ తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకున్న హీరో సత్యదేవ్ తాజా మూవీ కృష్ణమ్మ.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై వివి గోపాలకృష్ణ దర్శకత్వంలో కృష్ణ కొమ్మలపాటి,



కృష్ణమ్మ ఈచిత్రానిన నిర్మిస్తున్నారు. త్వరలోనే మూవీని థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా నుంచి శుక్రవారం చిత్ర యూనిట్ మెలోడీ సాంగ్‌ను విడుదల చేశారు.. ఈ పాటను ప్రముఖ దర్శకుడు హరీశ్‌శంకర్ రిలీజ్ చేశారు. అనంత శ్రీరామ్ రాసిన ఈపాటను సిద్ శ్రీరామ్ పాడారు. ఇదిలా ఉండగా ఇటీవల విడుదలైన కృష్ణమ్మ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. సత్యదేవ్ యాక్టింగ్‌లోని ఇన్‌టెన్సిటీ సినిమాపై అంచనాలనుపెంచేశాయి.

# ఆకట్టుకుంటున్న సాంగ్

జివిఆర్ ఫిల్మ్ మేకర్స్ సమర్పణలో రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై తేజ్ కూరపాటి, అఖిల జంగా వెంకట్ వందెల దర్శకత్వంలోముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణసారథ్యంలో ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించినచిత్రం నా వెంట పడుతున్న చిన్నాడెవడమ్మా.. ఈచిత్రం నుంచి విడుదల చేసిన నిలదీస్తుందా అంటూ సాగే ఈ విరహ గీతంతో పాటు



విడుదలైన అన్ని పాటలకు సంగీత ప్రియుల నుంచిఅద్భుతమైన స్పందన వచ్చింది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని సెప్టెంబర్ 2న ప్రేక్షకులముందుకు ఈచిత్రం రాబోతోంది.. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు, , చిత్ర నిర్మాతలు ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల తదితరులు మాట్లాడారు.

# స్టార్ డైరెక్టర్‌తో

తాజా మూవీ సీతారామంతోతొలిసారిగా డైరెక్టు తెలుగు సినిమా చేసిన మన ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. మాల యాళ నటుడు దుల్కర్ సల్మాన్ తండ్రి మమ్ముట్టి నటవారసుడిగా చిత్రసీమకు ఎంట్రీ ఇచ్చినప్పటికీ కూడ నటుడిగా మొదటి నుంచి తనని తాను ప్రూవ్ చేసుకుని సూపర్‌గా దూసుకుపోతున్న దుల్కర్ సీతారామంలో తన సూపర్ పెర్ఫామెన్స్‌తో అందరి మనసులు దోచుకున్నారు.. లెఫ్టినెంట్ రామ్ క్యారెక్టర్‌లో ఆయన నటనకు ఆడియెన్స్‌తోపాటు విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందా యి.. అయతే తాజాగా ఆయన మరో టాలీవుడ్ డైరెక్టర్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారనేది క్రేజీటాలీవుడ్ బజ్ హ్యాపీడేస్, ఫిదా, లవ్‌స్టోరీ సినిమాలతో తనకంటూ స్టార్ డైరెక్టర్‌గాగొప్ప పేరు సొంతం చేసుకుని ప్రస్తుతం ధనుష్‌తో మూవీ చేస్తున్న శేఖర్ కమ్ముల, తన తదుపరి మూవీని దుల్కర్‌తోచేయనున్నారని తెలిసింది., ఈ మూవీకి సంబంధించి ఇద్దరి డిస్కషన్స్ జరిగాయని, త్వరలోనే దీనిపై అఫీషియల్‌గా అనౌన్‌మెంట్ కూడ రానుందని తెలుస్తోంది.





తర్వాతా ఆమె చూపులు తనను వెంటాడుతూనే ఉండేవి. అలాంటి వారికి ఏం చేయగలనా అని ఆలోచించే వారావిడ. కానీ తనూ అలాంటి విషాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవిడ ఊహించలేదు. బెల్గాం నుంచి వచ్చాక మూడు నెలలకు కశ్మీరులో శత్రువులతో పోరాటంలో కల్నల్ వసంత్ ప్రాణాలొదిలారు. ప్రపంచం నలుమూలల నుంచీ సుభాషిణికి సంతాప సందేశాలొచ్చాయి. అమరవీరుడైన కల్నల్ వసంత్‌కు ప్రకటించిన 'అవోక్‌చక్ర'ను సుభాషిణి అందుకున్నారు. తన పట్ల ఎవరు సానుభూతి చూపినా, పలకరిస్తున్నా. బెల్గాంలో చూసిన ఒంటరి మహిళ మనసులో మెదులుతుండేది. దేశవ్యాప్తంగా ఆమె లాంటి వారెందరో దుర్భరస్థితిలో, అనామకంగా బతుకుతున్నారు. వారికి భరోసా ఇవ్వడానికి 2007 అక్టోబరు 'వసంతరత్న ఫౌండేషన్ ఫర్ ఆర్ట్స్' స్థాపించారు సుభాషిణి. ఆ కుటుంబాల త్యాగాలను ప్రతిబింబించేలా 'సైలెంట్ ఫ్రంట్ నాటకాన్ని రూపొందించా. దీన్ని పలు నగరాల్లో ప్రదర్శించా. అలా వచ్చిన సొమ్ముతో పని ప్రారంభించా. అప్పటి నుంచి ప్రదర్శనలిస్తున్నా ప్రభుత్వానికి, అమరవీరుల కుటుంబాలకు మా ఫౌండేషన్ వారధిలా పని చేస్తోంది. ముందు కర్ణాటకలోని మారుమూల ప్రాంతాల్లో అమరవీరుల కుటుంబాలను గుర్తించాం. వారికి ప్రభుత్వపరంగా దక్కాల్సిన సౌకర్యాల కోసం చట్టపరమైన సాయాన్ని అందిస్తున్నాం. అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. ఆ వీరుల పిల్లలకు పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ దొరికేలా చేస్తున్నాం. ఉపకార వేతనాలు ఇస్తున్నాం. అమరవీరుల భార్యలకు వృత్తివిద్యల్లో శిక్షణ ఇప్పిస్తున్నాం. వందల కుటుంబాలకు మాత్రం సాయం చేయగలుగుతున్నాం. దేశవ్యాప్తంగా అమరవీరుల కుటుంబాలకు సేవలందించేలా విస్తరించడం మా ఆశయం' అంటున్నారు. సుభాషిణి. ఆవిడ కృషికి గుర్తింపుగా ఎన్నో పురస్కారాలూ లభించాయి. వాటి ద్వారా అందిన మొత్తాల్నీ సేవకే వెచ్చిస్తున్న సుభాషిణి దేశభక్తికి ప్రతిరూపం ఆమె.

# అమర సైనికుల కుటుంబాలకు చేయూత

**ఆమె భర్త దేశం కోసం ప్రాణాలర్పించారు. కానీ తన కుటుంబంలో దేశభక్తినీ నింపారు. ఆ స్ఫూర్తితో సేవే జీవితంగా మార్చుకున్నారు. సుభాషిణీ వసంత్.**

అమర సైనికుల కుటుంబాలకు చేయూత అందించడమే జీవితాశయంగా మార్చుకున్నారు. భర్తను కోల్పోయి, ఒంటరిగా పిల్లలతో దయనీయ స్థితిలో ఉన్న సైనిక వితంతువును నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. సుభాషిణి భర్త కల్నల్ వసంత్ వేణుగోపాల్ సైన్యంలో కమాండింగ్ ఆఫీసర్. 2007, ఏప్రిల్ ఇద్దరూ కలిసి బెల్గాంలో ఓ వేడుకకు వెళ్లారు. అక్కడ సైనిక అమరవీరుల కుటుంబాలను కలిశారు. వారిలో భర్తను కోల్పోయి. ఇద్దరు చంటిబిడ్డలతో కనీస అవసరాలు కూడా కరవైన ఒక యువతి దీనస్థితిని చూసి సుభాషిణి హృదయం ద్రవించి పోయింది. ఆ

ప్రపంచానికి తెలియజెప్పడం, ఆర్థికంగా చేయూత, వారి పిల్లలకు విద్యతోపాటు ఆ సైనిక వితంతువులకు సాధికారత కల్పించడానికి నడుం కట్టారు. ' దేశవ్యాప్తంగా అమరవీరుల కుటుంబాలను గుర్తించి, వారికి ప్రభుత్వ సౌకర్యాలను అందేలా కృషి చేయాలనుకున్నా. ఇది చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. నేను భరతనాట్య కళాకారిణిని. నా నృత్య ప్రదర్శనల ద్వారా వచ్చే సొమ్మును మా ఫౌండేషన్‌కు కేటాయిస్తున్నా. ముందుగా నాలాంటి అమరవీరుల భార్యల జీవితాలను



# చిన్నారులు తినడం లేదా!



**చిన్నారుల్లో ఆహారంపై అనాసక్తి**గా ఉండటం లేదా ప్లేటులోని భోజనాన్ని చిందరవందగా చేయడం వంటి లక్షణాలకు కారణాలను కనుగొంది సౌత్ ఆస్ట్రేలియాలోని క్వీనట్స్ ల్యాండ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల బృందం. మీరు జరిపిన ఓ అధ్యయన నివేదిక 'ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ రిసెర్చ్ అండ్ హెల్త్'లో ప్రచురితమయ్యింది. పదేళ్లలోపు పిల్లలు ఆహారాన్ని సరిగ్గా తీసుకోకపోవడానికి కారణాలపై ఈ అధ్యయనం చేశారు. ఇష్టంలేని వంటలు, ఒంటరిగా తినాల్సి రావడం, నిత్యం ఒకే రకమైన పదార్థాలు.. వీటన్నింటి వల్ల పిల్లలకు తిండిపై శ్రద్ధ తగ్గుతుంది. వీరిలో ఆకలిని పెంచి పౌష్టికాహారాన్ని తీసుకునేలా తల్లిదండ్రులు పాటించాల్సిన కొన్ని నియమాలను శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

**అందరితో కలిసి....** ఇంట్లో ముందుగానే చిన్నరులకు భోజనం అందించకుండా, కుటుంబంతో కలిసి తినేలా చేయాలి. అందరితో కలిసి ఉన్నప్పుడు ఎదుటి వారి నుంచి పిల్లలు కూడా ఎటువంటి ఆహారం, దాన్ని ఎలా తినాలో నేర్చుకుంటారు. తోబుట్టువులతో కలిసి తింటే మరీ మంచిది. పలురకాల కూరగాయలతో చేసిన ఆహారంపై అవగాహన పెంచుకుంటారు. అంతేకాదు, రోజూ ఒకేలాంటి పదార్థాలు కాకుండా రకరకాల, రంగురంగుల కూరగాయలతో చేసే ఆహార పదార్థాలను అందించడం కూడా చిన్నారుల్లో తినాలన్న ఆసక్తిని పెంచుతుంది.

**నిర్ణీత సమయం :** రోజులో నిర్ణీత సమయంలో కనీసం అయిదు సార్లు ఆహారం తీసుకోవడం చిన్నప్పటి నుంచి నేర్చాలి. మధ్యలో తీపిపదార్థాలు, చిరు తిండి అలవరిస్తే ఆ ప్రభావం ఆహారంపై పడుతుంది. దాంతో చిన్నారులు అసలైన భోజనంపై ఆసక్తి చూపించరు.

**సానుకూలం :** ఇంటిల్లపాదీ కలిసి భోజనం చేసేటప్పుడు ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలి. వాదోప వాదాలు, చర్చలు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే ఇవన్నీ పిల్లలపై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. అది వారిలో ఒత్తిడిని కలిగించి, ఉండే కొంచెం ఆకలిని కూడా దూరం చేస్తుంది. కుటుంబమంతా కలిసి ఉన్నప్పుడు టివి లేదా ఎవరికి వారు ఫోన్‌లో బిజీగా ఉండకూడదు. ❑

# జుట్టుకి నగల హంగులు

పాతతరం ట్రెండ కొత్తగా వచ్చేసింది. అయితే అవి కాస్త ఆధునికత అద్దుకుని హెయిర్ స్టైలింగ్‌కి మ్యాచింగ్‌గా మెప్పిస్తున్నాయి. అల్లిన జడలకే కాదు. గాలికి వదిలేసిన కురులకు, పోనీటెయిల్స్‌కి కూడా చక్కడగా అమరిపోతున్నాయి. కుందన్లు, రాళ్లు, పూసలతో డిజైన్ చేసిన ఇవి తలకట్టుకు కొత్తకళను తెచ్చిపెడుతున్నాయి.











మునగాకు, కాయలు రక్త శుద్ధికి తోడ్పడే గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా మధుమేహ బాధితులు మునగాకును ఆహారంలో ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రక్తంలోని గ్లూకోజ్ స్థాయులు నియంత్రణలో ఉంటాయి. పిత్తాశయం పనితీరు మెరుగుపడుతుంది. ❑




చెలి చిట్కా

# ఈ పండ్లతో ఆరోగ్యం పదిలం

సాధారణంగా వానాకాలం వచ్చిందంటే చాలు.. ఎన్నో రకాల వ్యాధులు ప్రబలుతుంటాయి. ఎంత జాగ్రత్తగా ఉన్నా సరే, పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకూ ఎప్పుడో ఒకసారి అనారోగ్యం బారిన పడుతూనే ఉంటారు. దీనికి తోడు ప్రస్తుతం కరోనా భయం మళ్లీ వెంటాడుతోంది. ఈ క్రమంలో వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ఎంత ముఖ్యమో, రోగనిరోధక శక్తిని పెంచుకోవడమూ అంతే ముఖ్యం. అందుకే ప్రకృతి మనకు ఈ కాలంలో రోగ నిరోధకశక్తిని పెంచి, వివిధ రకాల వ్యాధులను తగ్గించే పండ్లను అందుబాటులో ఉంచింది. ఈ కాలంలో లభించే తాజాపండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండచ్చు. మరి అలాంటి కొన్ని పండ్లతో పాటు, వాటివల్ల కలిగే ప్రయోజనాలను కూడా తెలుసుకుందాం..



**దానిమ్మ...** ఈ కాలంలో విరివిగా లభించే మరో పండు దానిమ్మ. సీజన్ వచ్చిందంటే చాలు.. మార్కెట్‌లో ఎక్కడ చూసినా ఇవే కనిపిస్తాయి. దానిమ్మ గింజల్లో ఉండే ఔషధ గుణాలు అంటువ్యాధులను తట్టుకునేలా శరీరానికి రోగనిరోధక శక్తిని అందిస్తాయి. మెదడుకు రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేసి, దాని పనితీరును మెరుగుపరుస్తాయి. దీంతోపాటు అతిసారం, గుండెజబ్బులు, రక్తహీనత, రక్తపోటు వంటి వ్యాధులను అరికడతాయి. గ్లాసు దానిమ్మ రసం తీసుకుంటే ఒక రోజుకు సరిపడా ఫోలిక్ ఆమ్లంలో 40 శాతం పొందినట్లే ఇందులోని విటమిన్ ఎ,సి,ఇ వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా తయారవుతాయి. అయితే దానిమ్మ రసంలో చక్కెర వేయకుండా తాగితేనే అందులోని ఈ లాభాలన్నీ సంపూర్ణంగా పొందచ్చు.



**పియర్..** యాపిల్ పోలి ఉండే పియర్ పండ్లు ఈ మధ్య అన్ని కాలాల్లోనూ అందుబాటులో ఉంటున్నాయి. కానీ ఇవి వానాకాలంలో ఎక్కువగా వస్తుంటాయి. ఇందులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉండడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలను అధికమత్తంలో అందజేస్తాయి. పెద్దపేగు క్యాన్సర్‌ను అరికట్టడంతో పాటు కీళ్లపనొప్పులను తగ్గించడంలో ఈ పండు కీలకపాత్ర పోషిస్తుంది. మిగతా పండ్లతో పోల్చితే, పియర్‌లో అలర్జిక్ లక్షణాలు అతి తక్కువగా ఉండడం వల్ల దీన్ని ఔషధాల తయారీలో ఎక్కువగా వినియోగిస్తారు.



**చెర్రీ....** ఎర్రగా, ఎంతో అందంగా ఉండే చెర్రీ పండ్ల వల్ల కలిగే ప్రయోజనాలు కూడా ఎక్కువే. వీటిని తీసుకోవడం వల్ల అధిక బరువు, పొట్ట భాగంలోని కొవ్వు నుంచి విముక్తి పొందవచ్చు. మధుమేహం, మెదడుకు సంబంధించిన వ్యాధులను నియంత్రించడంలో చెర్రీ బాగా ఉపయోగపడుతుంది. నిద్రలేమితో బాధపడేవారు చెర్రీ పండ్లరసాన్ని తరచుగా తీసుకుంటే హాయిగా నిద్రపడుతుంది. వీటిని ఎక్కువగా తినడం వల్ల వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచడంలో చెర్రీకి మించింది లేదు.కండరాల నొప్పుల నుంచి త్వరగా ఉపశమనం పొందా లంటే వీటిని తప్పకుండా తీసుకోవాల్సిందే.



**నేరేడు..** ఏడాదిలో కనీసం ఒక్క నేరుడు పండును తినాలనే వారు మన పూర్వీ కులు. ఎందుకంటే దీని వల్ల కలిగే లాభాలు అన్నీ ఇన్నీకావు. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్థులకు ఇదో దివ్యౌషధమనే చెప్పాలి. నేరేడు పండును తీసుకుంటే మధుమేహం చాలావరకు నియంత్రణలో ఉంటుంది. అంతేకాదు. ఇందులోని విటమిన్ 'సి' చర్మ ఆరోగ్యానికి, సౌందర్యానికి ఎంతో సహకరిస్తుంది. అజీర్తి, అతిసారం సమస్యల నుంచి గట్టెక్కించే పండు నేరేడు. దీని రసం తాగడం వల్ల అల్సర్ దరిచేరదు. ఇది గర్భాశయ సమస్యలను తగ్గంచ డం లోనూ బాగా ఉపకరిస్తుంది. అయతే ఏదైనా అతిగా తింటే ప్రమాదమే. దీనికి నేరేడు కూడా మినహాయింపు కాదు.



**అల్పకర..** కేవలం వర్షాకాలంలో మాత్రమే లభించే అల్ బకర పండ్లు శరీరా నికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా ఈ కాలంలో ఎక్కువగా ఇబ్బంది పెట్టే జలుబు సమస్య ను తగ్గించి, రోగనిరోధకశక్తి మెరుగుపడేలా చేస్తాయి. అధిక రక్తపోటుతో బాధపడేవారు రోజూ 3 లేదా 4 అల్‌బకర పండ్లను తీసుకోవడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు. టైప్-2 మధుమేహం ఉన్నవారికి కూడా ఇది మంచి ఔషధంలా పనిచేస్తుంది. గుండెపోటు, రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పును తగ్గిచండంతో ఆటు ఆస్తమా, జ్ఞాపకశక్తి తగ్గడం, అధిక బరువు వంటి సమస్యల నుంచి బయటపడేస్తుంది.అయితే అల్‌బకరను మరీ ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది. ❑

# కంసుడి వధ

శ్రీకృష్ణజయంతి శ్రావణ బహుళ అష్టమినాడు వస్తుంది. అష్టమి రోజు కృష్ణుడు జన్మించినందున ఈ జయంతికి 'శ్రీకృష్ణాష్టమి' అనే పేరు వచ్చింది. ఈ పండుగకు 'జన్మాష్టమి' అనే మరొక పేరు కూడా ఉంది. అవతారపురుషులలో శ్రీకృష్ణుడు సర్వోత్తముడు. శ్రీ కృష్ణుని జననం నాటికి కంసుడు మధుర పాలకుడు. అధికార దాహంతో సొంత తండ్రిని కారాగారం పాలు చేసే, అక్రమరీతిన సింహాసనం ఆక్రమింస్తాడు. తన చెల్లెలు ఎనిమిదో కొడుకు తనను వధిస్తాడని తెలుసుకున్న కంసుడు, అతని చెల్లెలు దేవకిని, ఆమె భర్త వసుదేవుడ్ని కారాగారంలో పెట్టి, పుట్టిన ప్రతి బిడ్డనూ చంపేస్తూ ఉంటాడు. శ్రీ కృష్ణుడుదేవకి, వాసుదేవుల ఎనిమిదో సంతానంగా జన్మిస్తాడు. భారీవర్షం కురిసే అర్ధరాత్రి, యమున వరదలతో పొంగి ప్రవహిస్తుండగా, కాపలాదారులు నిద్రలోకి జారుకున్నవేళ కారాగారం తలుపులు వాటంతట అవే తెరుచుకుంటాయి. పొంగే నది శాంతిస్తుంది. వసుదేవుడు తన బిడ్డను గోకులానికి తీసుకెళ్లి వదిలి, యశోదకు జన్మించిన ఆడబిడ్డను తీసుకొస్తాడు. కంసుడు తన సోదరి దేవకి కడుపున పుట్టిన బిడ్డలందరిని చంపేస్తున్నాడు. అతని అనుచరులు యశోద, నందుల ఇంట పెరుగుతున్న కృష్ణుడుని గుర్తిస్తారు. కృష్ణుడుని సంహరించేందుకు కంసుడు అనేక ప్రయత్నాలు చేస్తాడు. కంసుడి వధకు సమయం ఆసన్నమయిందని కృష్ణుడు భావించి, కుస్తీ పోటీలకు హాజరైన ప్రజల ముందు కంసుడ్ని హతమార్చుతాడు. ఉగ్రసేన మహారాజును విడుదల చేసిసింహాసనం మీద కూర్చోబెడతాడు. దేవకి, వాసుదేవుల్ని కారాగారం నుండి విడుదల చేస్తాడు. అందరూ కలసి సంతోషంగా మధుర చేరుకుంటారు.



- కాయ నాగేంద్ర

ఆధ్యాత్మికం

# కూరగాయలతోనే పొట్ట తగ్గించుకోండి

▸ కొంతమందికి పొట్ట వద్ద కొవ్వు పేరుకుపోయి చూడటానికి ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. అయితే కూరగాయలతోనే ఈ కొవ్వును తగ్గించుకోవచ్చు.

▸ కొవ్వును కరిగించేందుకు గుమ్మడి కాయ తీసుకోవడం మంచిది. మంచి గుమ్మడితో కూర చేసుకుని తినడం, బూడిద గుమ్మడి జ్యూస్ చేసుకుని తాగడం మంచి ఫలితాలనిస్తుంది.

▸ ఆహారంలో పచ్చి మిరపకాయలను విరివిగా వాడటం ద్వారా కూడా కొవ్వు కరుగుతుందని నిపుణుల మాట.

▸ కాలీఫ్లవర్, క్యాబేజీలను మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల వీటిలో ఉండే పీచు పదార్థాలు పొట్ట పెరగడాన్ని ఆరోగ్యంగా ఆరికడతాయి.

▸ అదే విధంగా వారానికి రెండు మూడు సార్లు పుట్టగొడుగులు తీసుకోవడం కూడా కొవ్వు కరిగించడానికి తోడ్పడుతుంది. పుట్టగొడుగుల్లో ఉన్న ప్రోటీన్లు మన శరీరంలో మెటబాలిజంను బాగా పెంచుతాయి. దీంతో కొవ్వు బాగా కరుగుతుంది.

▸ ఎక్కువ మోతాదులో ఆకుకూరలు తీసుకోవడమూ శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడానికి తోడ్పడుతుంది. ❑



# సులభంగా హెర్బల్ బ్లీచ్ ..

ఫేషియల్ బ్లీచ్ అనగానే అందరి చూపూ బ్యూటీ పార్లర్లవైపే ఉంటుంది. కానీ, కాస్త ఓపిక వహిస్తే ఇంట్లోనే సులభంగా బ్లీచ్ తయారు చేసుకోవచ్చు. ఇదేదో బాగుందే! ఎలా సాధ్యం అనుకుంటున్నారా! అదెలాగో తెలుసుకోవాలందే మరి..

**కావాల్సినవి :** పుల్లటి పెరుగు - పావు కప్పు పసుపు - పావు టీస్పూన్ చందనం పౌడర్ - ఒక స్పూన్ తేనె - 2 టీ స్పూన్లు నిమ్మతొక్కల పొడి - పావు టీస్పూన్ నారింజ తొక్కల పొడి - పావు టీస్పూన్

**బ్లీచ్ వేసుకునే విధానం :** పైన చెప్పినవన్నీ ఒక గిన్నెలో వేసి బాగా కలపాలి. ముఖాన్ని శుభ్రపరచుకుని తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాల తర్వాత మర్దన చేస్తూ శుభ్రపరుచుకోవాలి. దీన్ని వారానికి ఒకసారి వేసుకోవచ్చు. సున్నిత చర్మతత్వం ఉన్న వారు తప్ప ఎవరైనా ఈ హెర్బల్ బ్లీచ్‌ను వాడి ప్రయోజనం పొందొచ్చు. ❑





## అమెజాన్ వారియర్స్ కెప్టెన్‌గా షిమ్రాన్ హెట్మెయిర్

**గయానా:** సిపిఎల్ 2022 సీజన్‌కుగాను గయానా అమెజాన్ వారియర్స్ కెప్టెన్‌గా విండీస్ పవర్ హిట్టర్ షిమ్రాన్ హెట్మెయిర్ ఎంపికయ్యాడు. నికొలస్ పూరన్‌స్థానంలో గయానా సారథిగా హెట్‌మైర్ నియమితుడయ్యాడు. ఈ ఏడాది సీజన్‌లో ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్ తరపున నికొలస్ పూరన్ ఆడుతుండటంతో గయానా మేనేజ్‌మెంట్ ఈనిర్ణయం తీసుకుంది. హెట్మెయిర్ 2016లో కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో అరంగేట్రంచేసినప్పటి నుంచి అమెజాన్ వారియర్స్ జట్టులోనే ఉన్నాడు. ఇప్పటివరకూ పూరన్; షోయబ్‌మాలిక్, క్రిస్‌గ్రీన్ కెప్టెన్సీలో గయానాకు ఆడాడు.

కొన్ని సీజన్లనుంచి హెట్మెయిర్ మా జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడని, ఆతడు నాయకత్వం వహించడానికిఇదే సరైన సమయం అని అమెజాన్ వారియర్స్ ఛైర్మన్ బాఈ రామ్‌రూప్‌అన్నారు. కాగా కరీబియన్ ప్రీమియర్ లీగ్ ఆగస్టు 31నుంచి ప్రారంభం అవుతోంది. తొలిమ్యాచ్‌లో జమైకా తల్లావాస్, సెయింట్‌కిట్స్ జట్లు తలపడు తున్నాయి.

# రెండుజట్లను ఊరిస్తున్న రికార్డులు



## నేడు టీమిండియా వర్సెస్ జింబాబ్వే రెండో వన్డే

**హారారే:** జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌లో మొదటి వన్డేను ఓపెనర్లతోనే ముగించిన భారత్ ఇపుడు శనివారం రెండో వన్డేపై ఫోకస్‌పెట్టింది. ఇప్పటి వరకూ రెండు జట్లమధ్య 64 వన్డేమ్యాచ్‌లు జరిగితే భారత్ 52 మ్యాచ్‌లు గెలిచింది. రెండు జట్లమధ్య రెండు మ్యాచ్‌లు టైగా ముగిసాయి. జిబాంబ్వేలో ఇరుజట్లు 24 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. ఆతిథ్యజట్టు కేవలం నాలుగుసార్లుమ ఆత్రమే గెలిస్తే భారత్ 20సార్లు గెలిచింది. జింబాబ్వే కెప్టెన్ రెగిస్ చకబ్వా వన్డేల్లో 50 క్యాచ్‌లు పూర్తిచేయడానికి ఒక క్యాచ్‌దూరంలో ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి 250 ఫోర్లమార్క్ చేరుకోడానికి మరోపది ఫోర్లు చకబ్వా సాధించాలి. జింబాబ్వే స్టార్ ప్లేయర్ సికందర్ రజా కూడా వన్డేలో 3500 పరుగులు మార్క్ చేరుకోడానికి మరో ఐదుపరుగులుచేయాలి. అన్ని ఫార్మాట్‌లలో కలిపి 500 ఫోర్ల మార్క్ చేరుకోడానికి మరో పది ఫోర్లు బాదేయాలి. వన్డే ఇంటర్నేషనల్స్‌లో 50 క్యాచ్‌లను చేరుకోడానికి మరో రెండు క్యాచ్‌లు పట్టాలి. జింబాబ్వే స్టార్ ర్యాన్ బర్ల్ వన్డేలలో 500 పరుగులు పూర్తిచేయడానికి మరో 53 పరుగులుచేయాలి. రిచర్డ్ ఎంగరవ అంతర్జాతీయ క్రికెట్‌లో తన50 మ్యాచ్ అడుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కెఎల్ రాహుల్ 600 ఫోర్ల మార్క్‌చేరుకోడానికి మరో రెండు ఫోర్లు బాదాలి. కుల్దీప్ యాదవ్ ఈమ్యాచ్‌తో తన 100వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో వెయ్యిపరుగులుచేయడానికి శుభ్‌మన్‌గిల్‌కు మరో 85 పరుగులు అవసరం. ఇకపోతే రాహుల్, శుభ్‌మన్‌గిల్‌లలో రేపటి మ్యాచ్‌లో 7ఎవరు ఓపెనింగ్‌చేస్తారనేది ఉత్కంఠగా మారింది. జింబాబ్వేపై ధావన్, గిల్ బరిలోకి దిగిపూర్తిగా ఆడితే కెఎల్‌రాహుల్‌కు మ్యాచ్‌ప్రాక్టీస్ దక్కకకపోవచ్చు.



## రొనాల్డోకు బ్రిటన్ పోలీసుల వార్నింగ్

**బ్రిస్‌బేన్:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్‌క్రిస్టియానో రొనాల్డోకు చేదు అనుభవం ఎదురైంది. అభిమానితో దురుసుగా ప్రవర్థించాడని పోలీసులు రొనాల్డోనుహెచ్చరించారు. ఏప్రిల్9న గూడిసన్ పార్క్‌వేదికగా ఎవర్టన్ ఎఫ్‌సి, మాంచెస్టర్‌యునైటెడ్ మధ్య మ్యాచ్‌జరిగింది. ఈమ్యాచ్ రొనాల్డో గాయపడ్డాడు. మ్యాచ్‌ను కూడా 1:0తో ఎవర్టన్ ఎఫ్‌సి కైవసంచేసుకుంది. దీంతో మ్యాచ్‌ఓడిపోయామన్న బాధలో పెవిలియన్ వెళుతున్న రొనాల్డోను కొంతమంది తన ఫోన్ కెమేరాల్లో బంధిస్తున్నారు. ఈక్రమంలోనే ఎవర్టన్ ఎఫ్‌సి అభిమాని ఒకరు రొనాల్డోను ఫోటోతీయాలనిచూసాడు. చిర్రెత్తిన రొనాల్డో ఆవేశంతో ఆతనిఫోన్‌ను నేలకు కొట్టి వెళ్లిపోయాడు. తర్వాత ఆ వ్యక్తికి క్షమాపణచెప్పాడు. రొనాల్డో చర్య తప్పు కిందకే వస్తున్నందున బ్రిటన్ పోలీసులు రొనాల్డోచర్యను సుమోటోగా స్వీకరించి రొనాల్డోను హెచ్చరిస్తూ సందేశం పంపించారు.



## ఐఎల్‌టి20కి షార్జావారియర్స్ టీమ్ రెడీ

**అబూదాబి:** యుఎఇలో జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టి20 ఎడిషన్‌కోసం షార్జా వారియర్స్ తన టీమ్ ప్రకటించింది. 14 మంది అంతర్జాతీయ ప్లేయర్లు షార్జా వారియర్స్ తరపున బరిలోకి దిగుతున్నారు. వీరిలో మోయిన్ ఆలీ, డేవిడ్ మలన్, ఎవిన్ లూయిస్, మహ్మద్‌నబీ, క్రిస్‌వోక్స్‌లాంటి స్టార్ ప్లేయర్లుఉన్నారు. ఐసిసిప్రకటించిన కొత్త ఎఫ్‌టిపి ప్రకారం 2023 జనవరి చివరిలోను, ఫిబ్రవరి మొదటి వారంలో దక్షిణాఫ్రికాతో ఇంగ్లండ్‌మూడు వన్డేల సిరీస్ ఆడాల్సి ఉంది. అందువల్ల అదే సమయంలోజరిగే యుఎఇ లీగ్ కొన్ని మ్యాచ్‌లకు మెయిన్ ఆలీ మిస్సయ్యే వీలుంది. అదేటైమ్‌లో దక్షిణాఫ్రికా టి20లీగ్‌లో జోహాన్స్‌సూపర్‌కింగ్స్ తరపున ఆడడానికి సంతకంచేసాడు.

ఇపుడుషార్జా వారియర్స్‌కు సంతకం చేయడంతో ఆతడు సౌతాఫ్రికా లీగ్‌కు ఆడటం డౌటే. ఇకపోతే ఐపిఎల్‌ఫ్రాంచైజీలు ముంబయి ఇండియన్స్ ఆధ్వ ర్యంలో ఎంఐ ఎమిరేట్స్, షారూఖ్‌ఖాన్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గ్రూప్ పరిధిలోని అబూదాబి నైట్ రైడర్స్, ఆదాని స్పోర్ట్స్‌లైన్ పరిధిలోని గల్ఫ్ జెయింట్స్, జిఎంఆర్ ఆధ్వర్యంలోని దుబాయ్ క్యాపిటల్స్ తమతమజట్లను సిద్ధంచేసాయి. ఐఎల్‌టి20 ప్రారంభ ఎడిషన్ 2023 జనవరి నుంచి దుబాయ్, అబూదాబి, షార్జావేదికలుగా జరుగుతుంది. మొత్తం ఈలీగ్‌లో 34 మ్యాచ్‌లుంటాయి.

ఐఎల్‌టి20లో తొమ్మిది మంది విదేశీ ఆటగాళ్లు ఆడేందుకు అనుమతి రావడంతో క్రేజ్‌పరంగా ఐఎల్‌టి20 లీగ్‌కు ప్రేక్షకులుకూడా పెరుగుతారు. షార్జావారియర్స్ టీమ్‌లో మొయిన్ ఆలీ, డేవిడ్‌మలన్, వెస్టిండీస్‌నుంచి ఎవిన్‌లూ యీస్, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి మహ్మద్‌నబీ, ఇంగ్లండ్ నుంచి క్రిస్‌వోక్స్, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి నూర్ అహ్మద్, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్‌హక్, ఇంగ్లండ్ నుంచి టామ్ కోహ్లార్ కాడోమర్, క్రిస్ బెంజమిన్, డానీ బ్రిగ్స్, వెస్టిండీస్‌నుంచి మార్క్ డేయల్, ఒమన్‌నుంచి బిలాల్‌ఖాన్, నమీబియానుంచి జెజెస్మిత్‌లుంటారు.

# అమెరికా వీసా కోసం 510 రోజుల నిరీక్షణ


**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** అమెరికా వెళ్లానుకునే భారతీయులకు షాకింగ్ న్యూస్. ఎందుకంటే మీకు పర్యాటక వీసా రావాలంటే దాదాపు ఏడాదిన్నరకుపైగా వేచి ఉండాల్సిందే. అమెరికా పర్యాటక వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు 500ల రోజులకుపైగా వెయిటింగ్ లిస్ట్ ఉంది. దీంతో నాన్ ఇమ్మిగ్రెంట్ విభాగంలో ఎవరైనా అమెరికా వెళ్లేందుకు ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే వారికి 2024 మార్చి లేదా ఏప్రిల్‌లో వీసా అపాయింట్‌మెంట్ లభిస్తుంది. అది కూడా కచ్చితంగా చెప్పలేం. అంతేకాకుండా స్టూడెంట్ వీసా కోసం దాదాపు 470 రోజులు నిరీక్షించాల్సి వస్తోంది. ఇతర నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల కోసమైతే దాదాపు ఆరున్నర నెలలు వేచి చూడాల్సి రావడం విశేషం. భారత్ నుంచి అమెరికాకు వెళ్లాలనుకునే నిపుణులు, విద్యార్థులు, పర్యాటకుల కోసం అమెరికా ఎంబసీ వివిధ రకాల వీసాలను జారీచేస్తుంది.



ఇందుకోసం దరఖాస్తుదారులకు వీసా అపాయింట్ మెంట్‌కు పట్టే సమయాన్ని అమెరికా ఎంబసీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తుంటుంది. అయితేఆయాఎంబసీ, కాన్సులేట్‌లలో వీసా ఇంటర్వ్యూలను నిర్వహించే సిబ్బంది తదితర అంశాలను బట్టి ఈ సమయాన్ని ప్రతి వారం అప్‌డేట్ చేస్తుంది. భారత్‌లో ఢిల్లీ ఎంబసీతోపాటు హైదరాబాద్, చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు కాన్సులేట్ల నుంచి వీసా జారీ సేవలు అందిస్తోంది. తాజాగా ఈ కేంద్రాల నుంచి వీసా కోసం నిరీక్షణ సమయాన్ని అమెరికా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించగా, ఢిల్లీ ఎంబసి నుంచి పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారు అపాయింట్ మెంట్ కోసం 582 రోజుల పాటు నిరీక్షించాల్సి ఉంటుందని తెలియచేస్తోంది. అదే హైదరాబాద్ నుంచి పర్యాటక వీసా అపాయింట్‌మెంట్ కోసం 582 రోజులు, స్టూడెంట్/ఎక్ఛేంజీ పర్యాటక వీసా కోసం 471 రోజుల పాటు వేచి ఉండాలని చూపిస్తోంది.

## రూ.లక్ష కోట్లకు పసిడి దిగుమతులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశ కరెంటు ఖాతా లోటుపై ప్రత్యక్ష ప్రభావం చూపే బంగారం దిగుమతులు ఏప్రిల్-జులై మధ్య 6.4శాతం పెరిగి 12.9 బిలియన్ డాలర్లకు చేరాయి. క్రితం యేడాది ఇదే సమయంలో దిగుమతుల విలువ 12 బిలియన్ డాలర్లుగా నమోదైంది. కేంద్ర వాణిజ్య శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జులై నెలలో మాత్రం దిగుమతులు 43.6శాతం తగ్గి 2.4బిలియన్ డాలర్లుగా నమోదవ్వడం విశేషం. ఏప్రిల్-జులై మధ్య బంగారం, చమురు దిగుమతులు గణనీయంగా పెరగడం వల్ల వాణిజ్య లోటు రికార్డుస్థాయి అయిన 30 బిలియన్ డాలర్లకు పెరిగింది. క్రితం యేడాది ఇదే సమయంలో ఇది 10.63 బిలియన్ డాలర్లుగా ఉంది. చైనా తర్వాత అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశం భారత్. ముఖ్యమంగా ఆభరనాల కోసం దేశంలోకి భారీ ఎత్తున పసిడి దిగుమతి అవుతూ ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి నాలుగునెలల్లో రత్నా భరణాల ఎగుమతులు 7శాతం పెరిగి 13.5 బిలియన్ డాలర్లకు చేరాయి. భారీ వాణిజ్య లోటు వల్ల 2021-22 లో దేశ కరెంటుఖాతాలోటు జిడిపిలో 1.2శాతానికి చేరింది. అదే 2020-21లో కరెంటు ఖాతాలో మిగులు నమోదవ్వడం విశేషం. 2021 అక్టోబరు-డిసెంబర్ త్రైమాసికంలో 22.2బిలియన్ డాలర్లతో జిడిపిలో 2.6శాతంగా ఉన్న కరెంటుఖాతాలోటు 2022 జనవరి-మార్చి త్రైమాసికానికి జిడిపిలో 1.5 శాతానికి తగ్గి 13.4బిలియన్ డాలర్లకు చేరింది. దేశ దిగుమతుల విలువ ఎగుమతుల విలువ కంటే ఎక్కువగా ఉంటే అప్పుడు దేశ కరెంటు ఖాతాలో లోటు ఏర్పడుతుంది.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 85 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 107 |
| విత్ స్కిన్ | (with skin) | 155 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 177 |

## బిఎమ్‌టిసికి టాటా విద్యుత్ బస్సులు

**బెంగళూరు, ఆగస్టు 19:** ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ జాక్ పాట్ కొట్టేసింది. బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బిఎమ్‌టిసి) టాటా మోటార్స్ నుంచి 921 ఎలక్ట్రిక్ బస్సులను లీజుకు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఒప్పందం ప్రకారం, టాటామోటార్స్ 123యేళ్ల పాటు ఎలక్ట్రిక్ వాకర్ల తయారీ, వాటి నిర్వహణ చూసుకోనుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ పరిధిలో కార్యకలాపాలు నిర్వహించే కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సిఇఎస్ఎల్) బిఎమ్‌టిసి కోసం ఎలక్ట్రిక్ బస్సుల తయారీ, వాటి నిర్వహణ కోసం ఆటోమొబైల్ సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించగా, ఆ టెండర్‌ను టాటా దక్కించుకుంది. ఈ సందర్భంగా స్వచ్ఛమైన, సుస్థిరమైన పట్టణ ప్రజా చైతన్యానికి బెంగళూరు పెరుగుతున్న అవసరానికి ఈ ఆర్డర్ అత్యంత కీలకమైందని బిఎంటిసి మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు. గ్రాండ్ ఛాలెంట్ ఆఫ్ సిఇఎస్ఎల్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం బిఎంటిసి ఆర్డర్ ఇచ్చిందని సిఇఎస్ఎల్ సిఇఒ మహువా ఆచార్య పేర్కొన్నారు. అదే సమయంలో టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బస్సుల కోసం అనేక రాష్ట్ర రవాణా సంస్థ నుంచి ఆర్డర్లను అందుకుంది. గత 30 రోజుల్లో ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నుంచి 1500 ఎలక్ట్రిక్ బస్సులు, పశ్చిమ బెంగాల్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నుంచి 1,180 ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ దక్కించుకుంది.



# వాణిజ్యం

## మరోసారి ఆర్‌బిఐ వడ్డీరేట్ల పెంపు ?

**ముంబై, ఆగస్టు 19:** ఇప్పటికే వరుసగా మూడు సార్లు రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచడంతో సామాన్యులకు, హౌసింగ్ లోన్ తీసుకున్న మధ్యతరగతి వారికి భారం పెరిగింది. ఈ తరుణంలో వచ్చే నెల సమీక్షా సమావేశంలో కూడా రెపో రేటును మళ్లీ ఆర్‌బిఐ పెంచనున్నట్లు సమాచారం. అయితే రానున్న నెలల్లో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఈ తరుణంలో ఏడాది చివరినాటికి వడ్డీరేట్ల పెంపును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిలిపివేయవచ్చని ప్రఖ్యాత రేటింగ్ సంస్థ క్రిసిల్ లిమిటెడ్ ప్రధాన ఆర్థికవేత్త చెప్పారు. ద్రవ్యోల్బణం అంచనా వేసిన విధంగా ప్రవర్తిస్తే భారత్ వడ్డీరేట్ల పెంపు చర్యల చివరిస్థాయికి వచ్చినట్లేనని ధర్మకీర్తి జోషి వెల్లడించారు. సెప్టెంబరు నెలలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేటును కేవలం 25 బేసిస్ పాయింట్ల వరకు మాత్రమే పెంచవచ్చని క్రిసిల్ అంచనాలు చెబుతున్నాయి. దీని తర్వాత యేడాది చివరి నాటికి మరోసారి రేటు పెంపు ఉండవచ్చని తెలుస్తోంది. మే ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మొత్తం 140 బేసిస్ పాయింట్ల మేర రేటు పెంపు ఇప్పటివరకు ఉంది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు క్రమంగా తగ్గుతోంది. వరుసగా 34 నెలల పాటు ద్రవ్యోల్బణ లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉంది. ఏడు వరుస నెలల పాటు 2-6 శాతం టాలరెన్స్ పరిధికి వెలుపల ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా ఇటీవల గ్లోబల్ కమోడిటీ, ఆహారధరల్లో తగ్గుదల కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.8శాతంగా ఉంటుందని క్రిసిల్ అంచనా వేసింది. ఇది ఆర్‌బిఐ అంచనాలకు కొంచెం ఎక్కువ. వచ్చే యేడాది సగటు ద్రవ్యోల్బణం దాదాపు ఐదు శాతంగా ఉంటుందని జోషి తెలిపారు. హాస్పిటాలిటీ, టూరిజం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మ్యాను ఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో వేగంగా అభివృద్ధి ఉండవచ్చని క్రిసిల్ తెలిపింది. వ్యవసాయం ద్వారా జిడిపికి పెద్దగా దెబ్బ ఉండకపోవచ్చని జోషి అంచనా వేశారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బూస్ట్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులు అవసరమని తెలుస్తోంది.




## స్టాక్ మార్కెట్లకు తప్పని నష్టాలు

**ముంబై, ఆగస్టు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. మధ్యాహ్నం సెషన్‌లో అమ్మకాలు జోరందుకోవడంతో ఒకదశలో సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్లు నష్టపోయింది. చివరికి 651 పాయింట్ల నష్టంతో 59,646 పాయింట్ల వద్ద, నిఫ్టీ కూడా 198 పాయింట్లు నష్టపోయి 17,758పాయింట్ల వద్ద ముగిసింది. ఇండస్ ఇండ్ బ్యాంకు 2.58శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.50శాతం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1.77శాతం చొప్పున క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూని లీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సి ఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలోరూపాయి విలువరూ.79.78 వద్ద ఉంది.



## సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ ఐపిఒ 33 రెట్ల బిడ్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఇంజినీరింగ్, డిజైన్ కంపెనీ సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ పబ్లిక్ ఇష్యూ విజయవంతమైంది. ఇష్యూ చివరి రోజు కల్లా దాదాపు 33 రెట్లు అధికంగా సబ్‌స్క్రిప్షన్ లభించింది. ఐపిఒలో భాగంగా 2,85,63,816 షేర్లను విక్రయానికి పెట్టగా, 93 కోట్లకుపైగా షేర్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. వెరసి షేరుకి రూ.209 -220 ధరలో చేపట్టిన ఇష్యూ ద్వారా కంపెనీ రూ.840 కోట్లు సమకూర్చుకుంది. అర్హతగల సంస్థాగత కొనుగోలుదారుల నుంచి 87.6 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల నుంచి 17.5 రెట్లు అధికంగా బిడ్స్ దాఖలయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో కూడా 5.5 రెట్లు ఎక్కువగా దరఖాస్తులు లభించాయి. ఇష్యూలో భాగంగా 766 కోట్ల రూపాయల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుండగా, మరో 33.7 లక్షల షేర్లను వాటాదారులు ఆఫర్ చేశారు. ఇష్యూ ముందు రోజు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి 252 కోట్ల రూపాయలుసమీకరించింది. ఇష్యూ ద్వారా కంపెనీ రెండున్నర నెలల తర్వాత తిరిగి ప్రైమరీ మార్కెట్‌కు జోష్‌ను తీసుకువచ్చినట్లు విశ్లేషకులుపేర్కొన్నారు. ఇంతకు ముందు అంటే మే 24 -26 మధ్య ఏథెర్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ చేపట్టిన విషయం విదితమే.




## ఐపిఒకు డ్రీమ్‌ఫోక్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** విమానాశ్రయ సర్వీసుల అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ నెల 24న ప్రారంభం కానున్న ఇష్యూ 26న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 23న షేర్లను విక్రయించనుంది. ఐపిఒలో భాగంగా 1.72 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు విక్రయానికి ఉంచనున్నారు. ఇవి ఇషూన్య తదుపరి చెల్లించిన మూలధనంలో 33శాతం వాటాకు సమానం. యూనిఫైడ్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రయాణికులకు విమానాశ్రయ సౌకర్యాలను పొందేందుకు డ్రీమ్‌ఫోక్స్ వీలు కల్పిస్తుంది. ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లు, ఆహారం, పానీయాలు, స్పా, ట్రాన్సిట్ హోటళ్లు తదితర పలు సర్వీసులను పొందేందుకు వినియోగదారులకు కంపెనీ వీలు కల్పిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.